ఆంధ్రజ్యోతి

గుంటూరు

ఆదివారం 27 ఆగస్టు 2017 | 20 | ★★★★★★★★

తెలుగు తేజానికి.. స్వాగత హారం

- గన్నవరం నుంచి సీతమ్మపాదాల వరకు ర్యాలీ
- 23 కిలోమీటర్ల మేర ఘన స్వాగతం
- సచివాలయం వద్ద ఘనంగా పౌర సన్మానం
- తెనాలిలో ఆలపాటి వెంకట్రామయ్య శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఉప రాష్ట్రపతి వెంకయ్య



మాటల చమత్కారి, నెల్లూరు గడ్డపై పుట్టి, ఢిల్లీ వరకూ ఎదిగిన తెలుగు బిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతి పదవిని అధిరోహించిన తర్వాత తొలిసారిగా తెలుగు నేలపై ఘనస్వాగతం లభించింది. రాష్ట్ర సంప్రదాయాలను ప్రతి బింబించే కళాప్రదర్శనల మధ్య వెంకయ్య కాన్వాయ్ ముందుకు సాగింది. వెలగపూడి సచివాలయ ప్రాంతానికి చేరుకోగానే మూడు నిమిషాలపాటు అంతా నిలుచుని కర తాళ ధ్వనులతో స్వాగతం పలికారు. సచివాలయం వద్ద వేదికపై ఆయనకు ఘనం గా పౌర సన్మానం నిర్వహించారు. అనంతరం తెనాలిలో స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయవేత్త, దివంగత ఆలపాటి వెంకట్రామయ్య శతజయంతి ఉత్సవాల్లో వెంకయ్య నాయుడు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు.

లోపలి పేజీల్లో...



తెనాలి సభలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు



మెయిన్‌లో..

నృసింహుడి సేవలో
గవర్నర్ నరసింహన్

బిల్లు కట్టలేదని.. కనెక్షన్ కట్

- నా ఇంటికే కట్ చేస్తావా అంటూ ఏడీఈ మండిపాటు
- లైన్‌మన్‌పై ఫోన్‌లో అసభ్య పదజాలంతో చివాట్లు
- విచారణకు ఆదేశించిన ఎస్ఈ

19

భయపెట్టిన గూడ్స్ 'బంపర్'

- గుంటూరు - విజయవాడ రైలు మార్గంలో ఘటన

8

- వాడవాడలా గణేశ్ మహోత్సవాలు
- శోభిల్లుతున్న మండపాలు
- మార్మోగుతున్న వినాయకుడి గీతాలు
- స్ఫూర్తి నింపుతున్న మట్టి విగ్రహాలు
- పండుగ సందడి చేస్తున్న చిన్నాపెద్దా..
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు



చిలకలూరిపేట: దేవిశెట్టి వారి వీధిలో కొలువు దీరిన క్రేజీగైన్ మట్టి గణపతి

జయ.. గణేశాయ



నరసరావుపేట : కాకుమానువారి వీధిలో ఏర్పాటు చేసిన శ్రీరాముడి విగ్రహం

10,11

జిల్లాలో వాడవాడలా గణపతిని భక్తులు తన్మయత్వంతో కొలిచారు. పెద్ద ఎత్తున మండపాలు ఏర్పాటు చేసి భారీ గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యుత్ కాంతులతో గణపతి మండపాలు శోభిల్లు తున్నాయి. వినాకుని భక్తి గీతాలు వీధివీధినా మార్మోగాయి. విగ్రహాల వద్ద మహిళలు, పిల్లలు పూజలు చేసి తీర్థ ప్రసాదాలను పంచారు. కొన్ని చోట్ల ఊరేగింపు నిర్వహించి నిమజ్జన కార్యక్రమం చేశారు.

తెలుగు తేజానికి ఘన స్వాగతం





ఉపరాష్ట్రపతిగా తొలిసారిగా విజయవాడ గడ్డపై అడుగుపెట్టిన వెంకయ్య బెజవాడలో అపూర్వ స్వాగతం లభించింది. గన్నవరం విమానాశ్రయం నుంచి పౌరసన్మానం నిర్వహించిన వెలగపూడి వరకూ 23 కిలోమీటర్ల మేర రోడ్లకిరువైపులా విద్యార్థులు, ప్రజలు బారులుతీరారు. వెంకయ్యనాయుడు ఉదయం 8.40గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు నాయుడు, గవర్నర్ ఈఎల్ నరసింహన్‌తో పాటు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్‌పై సీతమ్మ పాదాల వరకు ర్యాలీగా వెళ్లారు. దారి పొడవునా విద్యార్థులు స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనంలో వెంకయ్యనాయుడు, చంద్రబాబు, గవర్నర్ నరసింహన్‌లు సచివాలయానికి వెళ్లారు. ఘన స్వాగతంలో భాగంగా ప్రత్యేక కళాప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు మూడు గంటల సేపు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. నగరంలో ఎక్కడ చూసిన ట్రాఫిక్ స్తంభించింది.



వెంకయ్య నాయుడుని ఆశీర్వదిస్తున్న టీటీడీ వేదపండితులు



మెమెంటో అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ





ర్యాలీలో హైలెట్ వినాయక వేషధారణ



థింసా నృత్యాలతో స్వాగతం



భారీ జెండాలతో అట్టహాసంగా...

ఆస్పత్రికి వెళ్తుండగా కారు ఢీకొని...

యువకుడి దుర్మరణం



సురేశ్ మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

తెనాలి క్రైం: కారు ఢీకొని సైకిలిస్టు మృతిచెందిన ఘటన శుక్రవారం తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కఠెవరం గ్రామానికి చెందిన బండికళ్ల సురేష్ (30) వైద్యం నిమిత్తం తెనాలి బయలుదేరాడు. కఠెవరం - తెనాలి ప్రధాన రహదారిపై ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో సురేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. అతడికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. పిల్లలిద్దరూ నాలుగు సంవత్సరాలలోపు వారే. సురేష్ విగతజీవిగా పడి ఉండడాన్ని చూసి భార్య బిడ్డలు రోదిస్తున్న తీరు పలువురిని కంట తడి పెట్టించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించారు. అతి వేగమే ప్రమాదానికి కారణమని తెలిసింది. ప్రమాదానికి కారకుడైన వ్యక్తి పొరుగున గల సోమసుందరపాలెం గ్రామస్థుడిగా చెప్పారు. వాహనదారుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

బస్సు ప్రయాణంలో ఆగిన గుండె



నీలం జార్జి మృతదేహం వద్ద విలపిస్తున్న బంధువులు

ప్రత్తిపాడు: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ వృద్ధుడు గుండె పోటుతో మరణించిన సంఘటన ప్రత్తిపాడులో శనివారం జరిగింది. ప్రత్తిపాడు మండలం పాతమల్లాయపాలెం గ్రామానికి చెందిన నీలం జార్జి (65)కి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో భార్య, కుమార్తెలు గుంటూరులోని వైద్యశాలలో పరీక్షల కోసం బస్సులో తీసుకువెళ్తున్నారు. బస్సు కోయవారిపాలెం వెళ్లే సరికి ఒక్కసారిగా గుండె పోటు వచ్చి జార్జి అక్కడికక్కడే మరణించాడు.

కుమార్తె సహా తండ్రి ఆత్మహత్య

- కూల్ డ్రింకులో పురుగుమందు కలిపి తాగిన వైనం
- కుటుంబంలో పొరపొచ్చాలే కారణం
- మోర్జంపాడులో విషాదం

మాచవరం/దాచేపల్లి: కుటుంబ సమస్యలతో ఆవేదన చెందిన భర్త తన ముద్దుల కుమార్తెకు పురుగు తాగించడమే కాకుండా తను కూడా తాగి మృతి చెందిన సంఘటన దాచేపల్లి మండలం పొందుగుల కృష్ణానది బ్రిడ్జి సమీపంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి: మాచర్ల మండలం, కంభంపాడు గ్రామానికిచెందిన భవనం నాగిరెడ్డి (40), మాచవరం మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన పద్మావతిని వివాహం చేసుకున్నాడు. గోవిందాపురం గ్రామంలో కొంత కాలం ఉండి అటు తరువాత మోర్జంపాడులో స్థిరపడ్డాడు. ఇటీవల కొంత స్థలాన్ని కొనుగోలు చేసుకొని ఇల్లు కూడా నిర్మించుకున్నాడు. చిన్న సమస్యల కారణంగా భార్య,భర్త ఇటీవల గొడవపడ్డారు. దీంతో మనస్తాపానికి గురైన నాగిరెడ్డి మూడు రోజుల క్రితం అదే గ్రామంలోని వివేకానంద పాఠశాలలో చదువుకుంటున్న కుమార్తె దుర్గాశ్రావణిని తీసుకొని పొందుగుల కృష్ణానది సమీపంలోని బ్రిడ్జి వద్దకు వెళ్లాడు. అక్కడ శ్రావణి(6)కి ముందుగా కూల్ డ్రింకులో పురుగుమందు కలిపి తాగించిన అనంతరం నాగిరెడ్డి కూడా తాగాడు. దీంతో ఇద్దరూ మృతిచెందారు. ఈ విషయం తెలియడంతో మోర్జంపాడు విషాదంలో మునిగిపోయింది. నాగిరెడ్డికి భార్య పద్మావతితో పాటు ఓ కుమారుడు కూడా ఉన్నాడు. తన భర్త మతిస్థిమితం లేక పురుగుమందు తాగి మృతిచెందాడని పద్మావతి దాచేపల్లి పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఏ పరిస్థితుల్లో నాగిరెడ్డి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడోనని గురజాల రూరల్ సీఐ ఆళ్లహరి శ్రీనివాసరావు, దాచేపల్లి ఎస్‌హెచ్‌ఓ కట్టా ఆనంద్ విచారిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



భవనం నాగిరెడ్డి, శ్రావ్య మృతదేహాలు

మూడేళ్ల చిన్నారి అనుమానాస్పద మృతి

- చర్చిలో తీవ్రగాయాలతో పడి ఉన్న వైనం
- ఆస్పత్రికి తరలిస్తుండగా కన్నుమూత

తాడేపల్లి టౌన్: తాడేపల్లి పట్టణం డోలాస్‌నగర్‌లోని ఓ చర్చి రెండో అంతస్తులో మూడేళ్ల బాలిక తీవ్ర గాయాలపాలై పడి ఉండగా ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందింది. శుక్రవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి... డోలాస్‌నగర్‌కు చెందిన వెల్లటూరి మరియదాసు, జ్యోతి దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె (శ్రావ్య) ఉన్నారు. శ్రావ్య శుక్రవారం సాయంత్రం ఆడుకోవడానికని చర్చి వద్దకు వెళ్లింది. తర్వాత అక్కడ రెండో అంతస్తులో కాళ్ల పట్టీలు, గౌను ఓ పక్క పెట్టి ఉండగా, ఆమె తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో ఉండడాన్ని గమనించిన తోటి పిల్లలు ఆమె తల్లిదండ్రులకు విషయం తెలిపారు. వారు హుటాహుటిన అక్కడకు చేరుకుని ఆమెను ఎన్నారై వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఆమెను మణిపాల్ వైద్యశాలకు తరలిస్తుండగా దారిలోనే శ్రావ్య చనిపోయింది. చర్చి రెండో అంతస్తులో ఏం జరిగింది, చిన్నారి ఒంటిపై గౌను, పట్టీలు ఎవరు తొలగించారు, రక్తపు మడుగులో అపస్మారక స్థితిలో ఎందుకు పడి ఉందన్న అంశాలపై ఘటనా స్థలికి చేరుకున్న నార్త్‌జోన్ డీఎస్పీ రామాంజనేయులు, ఎస్ఐ ప్రతాప్ ఆరా తీస్తున్నారు. తల్లిదండ్రులు కూడా ఎందుకు ఇలా జరిగిందో చెప్పలేక పోతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం శనివారం పాప మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు. అల్లారు ముద్దుగా అందరితో కలిసి మెలిసి ఆడుకుంటున్న పాప ఒక్కసారిగా విగతజీవిగా మారడంతో స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు.



తీవ్రగాయాలతో మృతిచెందిన శ్రావ్య

గడ్డిమోపు తెస్తూ కాల్వలోపడి యువకుడి మృత్యువాత

మేడికొండూరు: పొలం నుంచి గడ్డిమోపు మోసుకువస్తున్న వ్యక్తి కాలువలో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని సిరిపురం గ్రామంలో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం సిరిపురం గ్రామానికి చెందిన తంబా రాంబాబు(32) కూలి పనులు చేసి జీవిస్తుంటాడు. పశువుల మేత కోసం పొలానికి వెళ్లి గడ్డిమోపు తలపై పెట్టుకొని ఇంటికి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో చిన్న కాలువ గట్టుపై కాలు జారి పడిపోయాడు. గడ్డి మోపు రాంబాబుపై పడింది. దీనిని గమనించిన స్థానికులు రాంబాబు బంధువులకు కబురు చేయగా వారు అతడిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నంలో 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది వచ్చి పరీక్షించి చూడగా అప్పటికే రాంబాబు మృతిచెందాడు. మృతుడి భార్య మేరి రాణి పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. చంద్రన్న బీమా పథకం క్రింద తక్షణ సాయంగా మంజూరైన రూ. 5 వేలను మేడికొండూరు జడ్పీటీసీ గుంటుపల్లి సాంబశివరావు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

చుండూరు: విద్యుత్ షాక్‌తో మహిళ మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం మోదుకూరు సుగాలి కాలనీలో జరిగింది. కాలనీకి చెందిన కుర్రా చిన్నమ్మాయి (59) పొలం పనులకు వెళ్లి వచ్చి ఇంటి వద్ద ఉన్న చేతి పంపు వద్ద కాళ్లు కడుక్కునేందు వెళ్లింది. అప్పటికే తెగి పడి ఉన్న విద్యుత్ లైన్ వైరుపై కాలు వేయడంతో విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతిచెందింది. ఆర్ఐ నాగరాజు, విఆర్వో శివయ్య సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. సీపీఎం డివిజన్ అధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి మృతురాలి కుటుంబానికి విద్యుత్ శాఖ రూ.5 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

తెనాలి క్రైం: చుండూరు రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. జీఆర్పీ ఎస్ఐ వెంకటయ్య సమాచారం ప్రకారం.. సుమారు 30 ఏళ్ల యువకుడు రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడు ఎర్రని చొక్కా ధరించి ఉన్నాడు. మృతదేహం గుర్తు పట్టలేనంతగా ఛిద్రమైంది. సంబంధీకులు స్థానిక జనరల్ రైల్వే పోలీసు కార్యాలయంలో సంప్రదించాలని ఎస్ఐ కోరారు. మృతదేహాన్ని తెనాలి జిల్లా వైద్యశాలలో ఉంచారు.

రూ.30 లక్షలతో శ్మశాన నిర్మాణం: ఏఈ శ్రీనివాసనాయక్

పశర్లపాడు (రెంటచింతల): మండల పరిధి పశర్లపాడు గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్మశాన వాటికల పనులను శనివారం పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసానాయక్ పరిశీలించారు. హిందూ, ఎస్సీ, ముస్లిం శ్మశానవాటికల మరమ్మతులు, ప్రహరీల నిర్మాణానికి ఒక్కోదానికి రూ.10 లక్షల చొప్పున మొత్తం రూ.30 లక్షలు కేటాయించారు. ఇప్పటి వరకు 50 శాతం పనులు పూర్తయ్యాయి. మరో 50 శాతం పనులు సెప్టెంబర్ 27లోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.





మాచర్ల: వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే పీఆర్కే, చలమారెడ్డి, మంగమ్మ

వైభవంగా వినాయక చవితి

మాచర్ల: వినాయక చవితి పండుగను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మండపాల వద్ద విఘ్నేశ్వరుని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. శాసనసభ్యుడు రామకృష్ణారెడ్డి పట్టణంలోని నెహ్రూనగర్, కళామందిర్, రింగురోడ్డు సెంటర్లలో ప్రతిష్ఠించిన గణనాథుడి విగ్రహాలను దర్శించుకొని పూజల్లో నిర్వహించారు. టీడీపీ నియోజకర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి 13, 10 వార్డుల్లో, మున్సిపల్ ఛైర్‌పర్సన్ నెల్లూరి మంగమ్మ పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మండపాల వద్ద గణేష్ విగ్రహాలకు పూజలు చేశారు.

● మట్టితో తయారు చేసిన వినాయకుని ప్రతిమలను లయన్స్ క్లబ్ ఆఫ్ పల్నాడు సభ్యులు, నవభారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో పలు స్టాల్స్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు అందించారు. ఆయా కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి చెన్నకేశవరావు, చుండూరి వెంకటేశ్వర్లు, ముళ్లా శ్రీనివాస్ యాదవ్, నాగేశ్వరరావు, తుమ్మేపల్లి సాంబశివరావు, ఫౌండేషన్ అధ్యక్షురాలు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

● **విజయపురిసౌత్:** మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో శుక్రవారం వినాయక చవితి వేడుకలు వైభవంగా జరిగాయి. స్థానిక మెయిన్ బజారు, శ్రీసీతారామాలయం, సాయిబాబా మందిరం, లాంచీస్టేషన్, డౌన్ మార్కెట్, సాగర్ క్యాంపు, పాత పోలీస్‌స్టేషన్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయక విగ్రహాలను ఉంచారు. భక్తులు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన గణేశ్ విగ్రహాలను కృష్ణాజలాశయంలో నిమజ్జనం చేశారు.

● **వెల్దుర్తి:** మండల పరిధిలో శుక్రవారం యువత కమిటీలుగా ఏర్పడి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయకుడికి ప్రత్యేక పూజలు జరిగాయి. ప్రధానంగా గొట్టిపాళ్ల బీసీ కాలనీ, గుండ్లపాడు సత్రం సెంటర్, పట్లవీడు గౌడ కాలనీ, ఉప్పలపాడు రామాలయం సెంటర్, వెల్దుర్తి బురుజు సెంటర్, శిరిగిరిపాడు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

● **రెంటచింతల**: వినాయకచవితి పర్వదినాన్ని శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పలు ప్రతిమలను పురవీధుల్లో ఊరిగించి సత్రశాలలోని నదిలో నిమజ్జనం చేశారు. మండల వ్యాప్తంగా 41 చోట్ల వినాయక మండపాల ఏర్పాటుకు దరఖాస్తులు రాగా, రెంటచింతలలో 21 చోట్ల విగ్రహాలను ఏర్పాటు చేశారు. వాసవి ఆలయం వద్ద ఉట్లు కొట్టే కార్యక్రమం, ఆనందపేట మహిళల కోలాట ప్రదర్శన జరిగింది. రెంటాల, మిట్టగుడిపాడు, గోలి, జెట్టిపాలెం, మల్లవరం, తుమృకోట, పాత, కొత్తపాలువాయి, గేట్, మంచికల్లు, పశర్లపాడు గ్రామాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు.


● **గురజాల:** పట్టణంలో శుక్రవారం వినాయక చవితి పురస్కరించుకొని మండపాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. పాతపాటేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద పత్రి, పూజా సామగ్రిని వర్షంలో కూడా ప్రజలు కొనుగోలు చేశారు. రెడ్డిబండ సెంటర్లో కాకతీయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 14 అడుగుల భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పాతపాటేశ్వరి అమ్మవారి ఆలయ వెనుక వైపున ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద ఎస్ఐ సురేష్‌కుమార్ ప్రత్యేక పూజలు జరిపారు. గాంధీ బొమ్మ, చేపల కాలనీ, కోతమిషన్, క్లబ్, రజకవీధి, పాలకేంద్రం, లక్ష్మీటాకీస్, వెంకట్రావు కాలనీల్లో ఉత్సవ కమిటి సభ్యులు విగ్రహాలను ఏర్పాటు చేశారు. మండలంలోని జంగమహేశ్వరపురంలో యెనుముల మురళీధరరెడ్డి ఆధ్వర్యాన 14 అడుగుల గణనాథుని విగ్రహం ఏర్పాటు చేశారు. చర్లగుడిపాడు, మాడుగుల, అంజనాపురం, దైద, తేలుకుట్ల, పులిపాడు, పల్లెగుంత తదితర గ్రామాల్లో మండపాల వద్ద గణనాథులు కొలువుతీరారు.



రెంటచింతల: వినాయకుడి ఊరేగింపు

● పిడుగురాళ్లలోని పల్నాడు ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్యుడు చింతలపూడి అశోక్ శుక్రవారం గురజాల పట్టణంలో మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాత పాటేశ్వరి అమ్మవారి ఆలయ చైర్మన్ నలబోతుల రామాంజనేయులు, గౌరవాధ్యక్షుడు నవులూరి పుల్లయ్య, సభ్యులు తవిటి రమేష్, దేవండ్ల వెంకటనారాయణ, మాదిరాజు శ్రీనివాసరావు, గంగిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

● **దుర్గి:** మండలంలో శుక్రవారం వైభవంగా వినాయక చవితి వేడుకలు జరిగాయి. గణపతి మండపాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవ్యాంధ్రప్రదేశ్ కుమ్మరి శాలివాహన యువసేన ఆధ్వర్యంలో దుర్గిలో సుమారు 1000 మందికి మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు యాదాలవరపు కోటేశ్వరరావు, దమ్మాలపాటి లక్ష్మినారాయణ, మోదుగూరి హుస్సేన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి: గొట్టిపాళ్ల బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం, గురజాల: రెడ్డిబండ సెంటర్లో ఏర్పాటు చేసిన విగ్రహం

నిమజ్జనం సందర్భంగా పటిష్ట ఏర్పాట్లు చేయాలి

రెంటచింతల: వినాయక నిమజ్జనం సందర్భంగా సత్రశాలలోని కృష్ణానదిలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. ఆదివారం పల్నాడులోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో విగ్రహాలు నిమజ్జనానికి తరలివచ్చే అవకాశం ఉంది. గతంలో జరిగిన అనుభవాలను రెవెన్యూ, పోలీసు, దేవాదాయ శాఖ అధికారులు పరిగణలోకి తీసుకుని సంయుక్తంగా వ్యవహరించాలని పలువురు సూచిస్తున్నారు. నాలుగేళ్ల క్రితం పాలువాయి గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి శివలింగం వినాయకుని విగ్రహంతో పాటే నీళ్లలో దిగి మృతి చెందాడు. కిందటేడాది వందలాది వినాయక విగ్రహాలు సత్రశాలకు చేరుకోవడం విద్యుత్, తాగునీరు అందుబాటులో లేకపోవడంతో గందరగోళం నెలకొంది. ఇటువంటి సంఘటనలను పరిగణనలోకి తీసుకుని ఈ సారి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. .

సాయంత్రం 5 తరువాత నిమజ్జనం నిలిపిత: చైర్మన్ త్రిపుర

ఉదయం 6 నుంచి సాయంత్రం 5 వరకే నిమజ్జనానికి అనుమతినిస్తామని సత్రశాల ట్రస్ట్‌బోర్డు చైర్మన్ త్రిపుర గోవర్ధనరావు, ఉపాధ్యక్షుడు నీలం మల్లయ్య, దేవాదాయ శాఖ అధికారి రామిరెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఘాట్లన్నీ బురదతో నిండిపోయాయన్నారు. కిందకు మెట్ల ద్వారా దిగవచ్చు గాని కాలిబాటన అవకాశం లేదని వివరించారు. విగ్రహాలను మోయడం కష్టంగా ఉంటుంది కాబట్టి సాయంత్రం 5 తరువాత విగ్రహాలను నిమజ్జనం నిలిపివేస్తున్నాం. ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలన్నారు. ఈ నెల 21న కాలు జారి పండి తాతిరెడ్డి పుల్లారెడ్డి మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. గజ ఈత గాళ్లను కూడా నియమిస్తున్నట్టు వివరించారు.

రైలుపేట లడ్డు రూ.24 వేలు

వినాయక చవితి సందర్భంగా రెంటచింతల రైలుపేట, సుబ్బన్నతోటలో వినాయక చవితి పందిరిని ఏర్పాటు చేశారు. బ్రహ్మయ్య బావి సెంటర్‌లో లడ్డూ వేలం పాట నిర్వహించారు. వినాయక హెయిర్ స్టైల్స్‌కు చెందిన వారు రూ.24 వేలకు దక్కించుకున్నారు. కిందటేడాది ఇదే లడ్డు వేలం పాటలో రూ.36 వేలు పలికింది. 15 కెజీల లడ్డూ, గ్రామున్నర బంగారం ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

శివగణేష్ యూత్ అన్నదానం

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రెంటచింతలలోని ఆంజనేయ స్వామి మాణ్యంలో శివగణేష్ యూత్ ఆధ్వర్యంలో శనివారం 1300 మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం నిమజ్జనం కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

రేషన్ డీలర్ల నియామకానికి రాత పరీక్ష

గురజాల: రెవెన్యూ డివిజన్ పరిధిలోని తొమ్మిది మండలాల్లో ఖాళీగా ఉన్న రేషన్ దుకాణాల డీలర్ల నియామకం కోసం శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డీఏవో మస్తాన్ ఆధ్వర్యంలో రాత పరీక్ష నిర్వహించారు. డివిజన్ పరిధిలో 14 రేషన్ డీలర్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. వీటికి గాను 31 మంది దరఖాస్తు చేసుకోగా, 28 మంది రాత పరీక్షకు హాజరయ్యారని అన్నారు. ఈ పరీక్షను తహసీల్దారు వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

రెంటచింతలలో రికార్డు స్థాయిలో వర్షం

రెంటచింతల: రెంటచింతలతో పాటు ఇతర గ్రామాల్లో రికార్డు స్థాయిలో వర్షం నమోదైనట్టు ఏఎస్‌వో మాబు శనివారం తెలిపారు. గురువారం ఉదయం 8 నుంచి శుక్రవారం ఉదయం 8 వరకు 636 మిల్లీమీటర్ల వర్షం కురిసిందన్నారు. శుక్రవారం ఉద యం 8 నుంచి శనివారం ఉదయం 8 వరకు 116 మిల్లీమీటర్ల వర్షం నమోదైనట్టు చెప్పారు. ఆగస్టు సాధారణ వర్షపాతం 100 మిల్లీ మీటర్లు(10సెంటీమీటర్లు) కాగా, ఇప్పటి వరకు 757 మిల్లీ మీటర్లు(7.57 సెంటీమీటర్లు) అధికంగా కురిసిందని తెలిపారు.

'పల్నాడు జిల్లా ఏర్పాటు చేయాలి'

రెంటచింతల: గురజాల కేంద్రంగా పల్నాడు జిల్లాను ఏర్పాటు చేయాలని కన్నెగంటి హనుమంతు సేవాసంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కనకం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యావేత్త నారాయణపురం శ్రీనివాసరావును కన్నెగంటి హనుమంతు సేవాసంఘం జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగాను, జాతీయ కోశాధికారిగా బంగారం వ్యాపారి తొవిటి సత్యనారాయణను నియమించినట్లు తెలిపారు.

మదర్‌థెరిసా సేవలు ప్రశంసనీయం


మదర్‌థెరిస్సా విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాగిరెడ్డి, హృదయకుమార్

విజయపురిసౌత్: విశ్వమాత, భారతరత్న, మాతృమూర్తి మదర్‌థెరిసా సేవలు ప్రశంసనీయమని సీనియర్ న్యాయవాది, మదర్‌థెరిస్సా సేవా సమితి మాజీ అధ్యక్షుడు చిలమకూరి నాగిరెడ్డి అన్నారు. శనివారం సాగర్‌మాత ఆలయంలో మదర్‌థెరిసా 107వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుష్టు రోగులు, అనాథ వృద్ధులకు ఆమె చేసిన సేవ ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాగర్‌మాత ఆలయ విచారణ గురువులు హృదయకుమార్, శౌర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగవరం గ్రామంలో..

గురజాల: మండలపరిధి గంగవరం గ్రామంలోని అక్షయ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో శనివారం మదర్‌థెరిసా యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యాన మదర్‌థెరిసా 107వ జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ,అన్నదానం నిర్వహించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు చలవాది సత్యనారాయణ, సభ్యులు ఉల్లి శివయ్య, బూసా శ్రీను, అనంత రవి, చలవాది మహేష్, అనిల్ తదితరులున్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

మాచర్లటౌన్: పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పల్నాడు, మదర్‌థెరిసా సేవా సమితి సభ్యులు స్థానిక ఆర్‌సీఎం పాఠశాల ఎదురుగా ఉన్న మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులు, అనాథలకు, కుష్టురోగులకు ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి చెన్నకేశవరావు, షేక్ జెబుల్లా, చుండూరు వెంకటేశ్వర్లు, అల్లం వెంకటేశ్వరరెడ్డి, మరియదాసు, వీర్రాజు, రంగా శ్రీను, ముల్లా శ్రీనివాస్ యాదవ్, కోటిరెడ్డి, సాయిమార్కొండారెడ్డి, మహేష్‌రెడ్డి, కంభంపాటి శివ, ప్రవీణ్, అమరలింగం, చంద్రశేఖరరెడ్డి, సేవా సమితి సభ్యులు కిరీటిరెడ్డి, అందుగుల చంద్రయ్య, జాన్‌బాబు, గంగామోహన్ తదితరులు పాల్గొన్నారు.

పండ్లు, రొట్టెల పంపిణీ

దుర్గి: మదర్‌థెరిస్సా 108వ జయంతి పురస్కరించుకొని దుర్గిలోని ఏపీ మోడల్ స్కూల్ పదో తరగతి విద్యార్థులు శనివారం స్థానిక జేఎంజే అనాథ వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. మదర్ థెరిస్సా అనాథలు, వితంతువులు, కుష్టు రోగులకు చేసిన సేవలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ విద్యా కమిటి సభ్యుడు గంథె మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

జెట్టిపాలెంలో రెవెన్యూ గ్రామసభ


జెట్టిపాలెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దారు

రెంటచింతల: రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా శనివారం అధికారులు జెట్టిపాలెం గ్రామంలో రైతుల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గర్నేపూడి లెవి మాట్లాడుతూ మొత్తం 19 దరఖాస్తులు రాగా, అందులో 6 చుక్కల భూమికి సంబంధించినవి, 5 అడంగల్లలో పేరు మార్పుకోసం, 8 మంది రైతులు పట్టాలు కావాలని అర్జీలిచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాసరావు, ఆర్ఐ రాజారావు, వీఆర్వోలు దేవేందర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పశువేముల గ్రామసభకు ఐదు అర్జీలు

విజయపురిసౌత్: మండలంలోని పశువేములలో శనివారం తహసీల్దారు వెంకటేశ్వరరావు అధ్యక్షతన రైతు సేవలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. తహసీల్దారు వెంకటేశ్వరరావు రైతుల నుంచి ఐదు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సభలో ఆర్ఐ ఏసీహెచ్ వెంకటేశ్వర్లు, సర్వేయర్ వెంకటేశ్వర్లు, వీఆర్వో శ్రీనివాసరావు, వీఆర్ఏ రంగానాయక్, సర్పంచ్ దోసపాటి అంజయ్య, పళ్ల సైదులు, దోసపాటి నాగేశ్వరరావు, ఉప్పలపాటి వెంకయ్య, నర్సింగ సత్యం తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక నిర్మాణానికి అడ్డంకులు తొలగించాలని వినతి

"ఇటీవల గ్రామంలో శ్మశాన వాటిక నిర్మాణానికి 52 సెంట్ల స్థలం రెవెన్యూ శాఖ కేటాయించింది. భూమిపూజ కూడా నిర్వహించాం. అయితే స్థలం సమీప రైతులు నిర్మాణానికి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించండి" అంటూ సర్పంచ్ దోసపాటి అంజయ్య గ్రామసభలో తహసీల్దారు వెంకటేశ్వరరావును కోరారు. స్పందించిన తహసీల్దారు మాట్లాడుతూ సదరు రైతులతో సమావేశమై సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.

రెండు ద్విచక్ర వాహనాల ఢీ

ఒకరి పరిస్థితి విషమం

మాచర్ల: రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన మాచర్ల పట్టణంలోని రాయవరం జంక్షన్ సమీపంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. కంభంపాడు గ్రామానికి చెందిన నరహరి పట్టణానికి వస్తుండగా, పోలేపల్లి గ్రామానికి చెందిన బుడేసాహెబ్ మాచర్ల నుంచి పోలేపల్లి వెళ్తుండగా, మార్గమధ్యలోని రాయవరం జంక్షన్ సమీపంలో ఇరువురు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో నరహరి తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను పట్టణలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. నరహరి పరిస్థితి విషమంగా ఉండడంతో గుంటూరుకు తీసుకెళ్లారు.

పనిచేయని బోరు: తాగునీటికి ఇక్కట్లు


నిరుపయోగంగా బోరు

రెంటచింతల: స్థానిక సుబ్బన్నతోటలోని తాగునీటి బోరు కొద్దిరోజులుగా పనిచేయడం లేదు. సుమారు 100 కుటుంబాలు నీటి కోసం కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఇతర బోర్ల వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకోవడం ఇబ్బందికరంగా ఉందని స్థానికుడు శ్రీనివాసరావు వాపోయాడు. సంబంధితాధికారులు స్పందించి బోరుకు మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

రామయ్య రాజీనామా ఉప సంహరణ

దుర్గి: టీడీపీ సభ్యత్వానికి రాజీనామా చేసి కలకలం సృష్టించిన టీడీపీ సీనియర్ నేత, దుర్గి సొసైటీ అధ్యక్షుడు దుగ్గెంపూడి జానకి రామయ్య నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. ఈ నెల 22న మాచర్లకు వచ్చిన నరసరావుపేట ఎంపీ రాయపాటి సాంబశివరావు తనయుడు రంగబాబు ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ కార్యాలయానికి రాజీనామా పత్రాన్ని పంపారు. గ్రామంలో కొందరు గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని జానకి రామయ్య కలత చెందారు. టీడీపీలో ఆదినుంచి చురుకైన పాత్ర పోషిస్తున్న ఆయన పార్టీని వీడితే జరిగే నష్టాన్ని అంచనా వేసిన స్థానిక పార్టీ పెద్దలు శనివారం రంగంలోకి దిగారు. పార్టీ మండల అధ్యక్షుడు యేచూరి రవి, జడ్పీటీసీ కొనకంచి హైమావతి తనయుడు బాబు, ధర్మవరం సర్పంచ్ చిరుమామిళ్ల మధుబాబు, కోలగుట్ల మాజీ సర్పంచ్ నలబోతుల వెంకటేశ్వర్లు కోలగుట్లలోని జానకిరామయ్య గృహంలో చర్చలు జరిపి, రాజీ చేశారు. అధిష్టానంతో మాట్లాడి గ్రామంలో విభేదాలను పరిష్కరించడానికి కృషి చేస్తామని వారు హామీనిచ్చారు. దాంతో జానకిరామయ్య రాజీనామా నిర్ణయాన్ని ఉప సంహరించుకున్నారు.

రికార్డులు సక్రమంగా ఉండాలి

డ్వామా పీడీ శ్రీనివాసులు

మాచర్ల రూరల్: ఉపాధిహామీ సిబ్బంది రికార్డులను సక్రమంగా నిర్వహించాలని డ్వామా పీడీ పులి శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని ఉపాధిహామీ కార్యాలయంలో శనివారం ఆయన సిబ్బందితో సమావేశమై ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రికార్డులు సక్రమంగా ఉంచుకోవడంపై అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబానికి మరుగుదొడ్డి మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరుగుదొడ్డి నిర్మాణం పూర్తికాగానే వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి కూలీలకు బకాయి నగదును త్వరలోనే చెల్లిస్తామని హామీనిచ్చారు. నియోజకవర్గ పరిధిలో 37 చెక్‌డ్యాంలు మంజూరయ్యాయని తెలిపారు. ఇందులో మూడింటికి మాత్రమే పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఏపీవోలు రేఖాజ్యోతి, పద్మజ, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి నారాయణ విద్యార్థిని ఎంపిక

మాచర్ల రూరల్: పట్టణంలోని నారాయణ స్కూల్‌లో పదో తరగతి విద్యనభ్యసించిన డిస్టెల్లా స్రవంతి పది జీపీఏ సాధించి నూజివీడు ట్రిపుల్ ఐటిలో సీటు సాధించింది. శనివారం స్కూల్లో ఎంఈవో వేముల నాగయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌సీ గౌషియా, తరుణ్, ఆంజనేయులు, సురేష్, కిరణ్, సుందర్, సాయిలీల తదితరులు పాల్గొన్నారు.

ఆఫీసర్స్ వాయిస్

అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ లక్ష్మీరాజ్యం



విజయపురిసౌత్: స్థానిక సోషల్ వెల్ఫేర్ కళాశాలలో అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నాం. బోటనీ, ఫిజిక్స్, పీఈటీ, తెలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. బోటనీ, ఫిజిక్స్ సబ్జెక్టులకు ఎంఎస్సీ, బీఈడీ, తెలుగుకు ఎంఏ, బీఈడీ అర్హత ఉండాలి. సోమవారం నుంచి దరఖాస్తులు స్వీకరిస్తాం. అర్హత కలిగిన అభ్యర్థులు ఒరిజనల్ సర్టిఫికెట్స్‌తో కళాశాలలో హాజరుకావాలి.

వెల్దుర్తి అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దారు	7032929348
ఇన్‌చార్జి ఎంపీడీవో	9849903353
ఎస్ఐ	9440796296
డిప్యూటి తహసీల్దారు	9866802068
ఎంఈవో	9885496522
ఏవో	8886614202
పీఆర్ఏఈ	9440885894
ఇన్‌చార్జి హౌసింగ్ ఏఈ	7093930836
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	9160060638
ఆర్ఐ	8985320596
విద్యుత్ ఏఈ	9550817532
ఏపీఎం	9676602888
ఏపీవో	7997718544
పీహెచ్‌సీ వైద్యాధికారి	9603454040

సినిమా గైడ్

వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
నాగార్జున	లై
శ్రీరామ	జయ జానకి నాయక

మాచర్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.60, పచ్చిమిర్చి: రూ.35, బెండ:రూ.15, దొండ:రూ.15, బంగాళదుంప: రూ.20, దోస:రూ.15, వంకాయలు: రూ.20, బీర:రూ.20, క్యారెట్:రూ.50, బీట్‌రూట్:రూ.40, ఉల్లిగడ్డలు:రూ.30 కీర: రూ.40, కాకర:రూ.40, క్యాబేజి రూ20, మునక్కాయ(1):రూ.4, సొరకాయ:రూ.10.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08642 224949

తేలుకుట్లలో స్కూల్ బస్సు దగ్ధం


దగ్ధమైన స్కూల్ బస్సు

గురజాల: పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సుకు గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. పాఠశాలకు సెలవు కావడంతో బస్టాండ్ సమీపంలో బస్సును నిలిపి డ్రైవర్ వెళ్లిపోయాడు. అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో బస్సు పూర్తిగా కాలిపోయింది. శుక్రవారం ఉదయం గ్రామస్థులు గురజాల పట్టణ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. ఎస్ఐ సురేష్ సంఘటనా ప్రాంతానికి చేరుకొని పరిశీలించారు. స్కూల్ యాజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వాగూ వంకా కళకళ


చీకటీగలపాలెం అడ్డరోడ్డు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గుండ్లకమ్మ వాగు


యడ్లపాడు వద్ద నిండుగా ప్రవహిస్తున్న ఉప్పువాగు


చిలకలూరిపేట వద్ద ఓగేరువాగులో నీటి ప్రవాహం

ఇటీవలి వర్షాలతో జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వాగులు ప్రవాహాలతో కళకళలాడుతున్నాయి. ప్రవాహం మరికొంత కాలం కొనసాగితే బాగుంటుందని రైతులు అంటున్నారు.

చిలకలూరిపేట టౌన్: మూడు రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలతో చిలకలూరిపేట పట్టణానికి ఇరువైపులా ఉన్న ఓగేరు వాగు, కుప్పగంజి వాగులలో ప్రవాహం పెరిగింది. కొన్నేళ్లుగా వర్షపాతం తక్కువగా ఉండటంతో వాగులలో ఆశించిన స్థాయిలో నీటి ప్రవాహం లేదు. ఇక గతేడాది సాగర్ కుడి కాల్వ నుంచి విడుదల చేసిన వృథా నీరు కూడా ఎక్కడికక్కడ అడ్డుకట్టలు వేయడంతో వాగులలో పారలేదు. దీనితో ఈ వాగులపై ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాలు నిరుపయోగంగా మారి రైతులకు ఆరుతడి పంటలు పండించుకునేందుకు కూడా వీలులేకుండా పోయింది.

తాజా వర్షాలతో వాగుల్లో ప్రవాహం పెరగడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరో ఐదారు నెలలపాటు ప్రవాహం కొనసాగితే బాగుంటుందని రైతులు అంటున్నారు.

నిండుగా ఉప్పువాగు ప్రవాహం..

యడ్లపాడు: ఎగువన ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు యడ్లపాడు, తిమ్మాపురం గ్రామాల మధ్యన ఉన్న ఉప్పువాగు నిండుగా ప్రవహిస్తోంది. గత ఏడాది సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలకు పొంగిన వాగు తిరిగి 11 నెలల తరువాత ఇపుడు నిండుగా ప్రవహిస్తోంది. మరో రెండు రోజులు ఇదే విధంగా వర్షం కురిస్తే వాగు పొంగి పంట పొలాలను ముంచెత్తే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. పొలాల్లోని వర్షపు నీటిని బయటకు పంపేందుకు రైతులు ప్రయత్నాలు ప్రారంభించారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న గుండ్లకమ్మ వాగు

వినుకొండ రూరల్: శుక్రవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి మండలంలోని అందుగులపాడు, అడ్డరోడ్, చీకటీగలపాలెం, మదమంచిపాడు గ్రామాల్లో గుండ్లకమ్మ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో గుండ్లకమ్మ నదీతీరం వెంబడి రైతులు పంట పొలాలు సాగు చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. గుండ్లకమ్మ వాగులో నీరు సమృద్ధిగా ఉండటంతో ప్రజలు వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఆసక్తి కనపరుస్తున్నారు.

మాయమాటలతో మహిళకు బురిడీ

● సగం ధరకే సిగరెట్లు ఇస్తానంటూ రూ.10 వేలతో ఉడాయించిన మోసగాడు

యడ్లపాడు: బడ్డీకొట్టు నిర్వహిస్తూ జీవించే మహిళను మోసపు మాటలతో బురిడీ కొట్టించి రూ.10 వేలతో ఉడాయించిన సంఘటన మండలంలో వెలుగు చూసింది. మండల కేంద్రమైన యడ్లపాడు రమణయ్యపేటకు చెందిన షేక్ గాలిబ్‌సాహెబ్ జాతీయ రహదారి అండర్ పాస్ వంతెన కింద తోపుడు బండిపై పండ్లు అమ్ముకుని జీవిస్తుంటాడు. ఆయన కుమార్తె వంతెన సమీపంలో సర్వీసు రోడ్డు పక్కన బడ్డీకొట్టు నిర్వహిస్తోంది.

దాదాపు పది రోజుల కిందట రాత్రి 7 గంటల సమయంలో ఓ వ్యక్తి బడ్డీకొట్టు వద్దకు వచ్చాడు. టీ తాగి, సిగరెట్ వెలిగించుకుని వారితో మాటలు కలిపాడు. తాను చిలకలూరిపేటలో ఓ పెద్ద హోల్‌సేల్ షాపును నిర్వహించే వాడినని, ఇటీవల వ్యాపారాన్ని తీసివేశాననీ చెప్పాడు. తన వద్ద రూ.20 వేల విలువగల సిగరెట్ ప్యాకెట్లు మిగిలిపోయాయని, వాటిని సగం ధరకే ఇస్తానని నమ్మబలికాడు. సరుకు కావాలంటే మరుసటి రోజు రావాలంటూ రెండు సెల్‌ఫోన్ నంబర్లు (8019803432, 8297821927) కూడా ఆ మహిళకు ఇచ్చాడు. మహిళ కుమారుడి ఫోన్ నంబరును కూడా తీసుకున్నాడు.

ఆ రాత్రి అతడు పలుమార్లు వారికి ఫోన్ చేసి నగదు త్వరగా తీసుకురావాలనీ, లేకుంటే మరొకరు పోటీపడుతున్నారనీ చెప్పాడు. పేదలైన మీకు సరుకు ఇవ్వాలనే ఉద్దేశంతో ఫోన్ చేస్తున్నానంటూ తొందరపెట్టాడు. దీనితో మరుసటి రోజున ఆ మహిళ తన కుమారుడు మోబిన్‌కు రూ.10 వేలు ఇచ్చి పేటకు వెళ్ళి సరుకు తీసుకు రావాలని చెప్పింది. నగదుతో చిలకలూరిపేటకు వెళ్ళిన మోబిన్ అతడికి ఫోన్‌చేయగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న టీ స్టాల్ వద్దకు రావాలన్నాడు.

మోబిన్ అక్కడికి వెళ్లగా కొద్దిసేపటికి చేరుకున్న ఆ వ్యక్తి మోబిన్ వద్ద ఉన్న నగదు తీసుకుని టీ తాగమన్నాడు. టీ గ్లాసు పెట్టేలోపు అక్కడి నుంచి అతడు మాయమయ్యాడు. ఆ వ్యక్తి ఇచ్చిన ఫోన్ నంబర్లకు మోబిన్ ఫోన్ చేసినప్పటికి అవి పనిచేయలేదు. దీంతో తాను మోసపోయానని గ్రహించి పేట పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వెళ్ళాడు. పోలీసులు రూ.50 వేలు ఖర్చులు అవుతాయనడంతో భయపడిపోయిన మోబిన్ ఇంటికి చేరుకున్నాడు. జరిగిన సంఘటనను బాధితురాలు విలేకర్లతో చెప్పుకుని వాపోయింది. ఇప్పటికైనా ఘరానా మోసగాడి ఆచూకీ తెలుసుకుని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసింది.

ఓగేరు వాగు ప్రవాహంలో చిక్కుకున్న ఇద్దరిని

కాపాడిన అధికారులు


అగ్నిమాపక, విపత్తుల స్పందన అధికారులు కాపాడిన కోటేశ్వరరావుకు చికిత్స చేస్తున్న 108 ఉద్యోగి

చిలకలూరిపేట టౌన్: ఓగేరువాగు ప్రవాహంలో చిక్కుకున్న ఇద్దరిని అగ్నిమాపక, విపత్తుల స్పందన అధికారులు క్షేమంగా బయటకు తీసుకువచ్చారు. ఈ సంఘటన పట్టణంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. అగ్నిమాపక అధికారులు, 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని రాగన్నపాలెంకు చెందిన బోయిడి కోటేశ్వరరావు శుక్రవారం సాయంత్రం 6:30 గంటల సమయంలో గేదెలను తోలుకుని వచ్చేందుకు వాగులోకి దిగాడు. వాగు ప్రవాహం తక్కువగానే ఉండటంతో ధైర్యం చేసి ముందుకు వెళ్లాడు. వాగు ఎగువ ప్రాంతంలో వర్షాలు పడుతుండటంతో ఒక్కసారిగా వాగులో ప్రవాహం పెరగసాగింది. గమనించిన కోటేశ్వరరావు బయటకు వచ్చే ప్రయత్నం చేసినప్పటికీ వీలు పడలేదు. దీనితో వాగులో నీటి ప్రవాహ ఉధృతి, లోతు తక్కువగా ఉన్న ప్రాంతంలో చెట్టును పట్టుకుని సహాయం కోసం పెద్దగా కేకలు వేశాడు. గమనించిన సర్దార్ అనే స్థానికుడు అతడిని బయటకు తీసుకువచ్చేందుకు వెళ్లాడు. కోటేశ్వరరావును బయటకు తెచ్చేందుకు వీలుపడకపోవడంతోపాటు అతను కూడా ప్రవాహంలో ఇరుక్కుపోయాడు. సమాచారం అందుకున్న అగ్నిమాపక, విపత్తుల స్పందన అధికారులు, 108 సిబ్బంది వాగువద్దకు చేరుకున్నారు. సుమారు రెండు గంటలపాటు శ్రమించి కోటేశ్వరరావు, సర్దార్‌లను అగ్నిమాపక క్షేమంగా బయటకు తీసుకువచ్చారు. స్వల్ప అస్వస్థతకు గురైన కోటేశ్వరరావుకు 108 సిబ్బంది ప్రాథమిక చికిత్స నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అగ్నిమాపక అధికారుల సేవలను పలువురు కొనియాడారు.






అభివాదం చేస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్య, గవర్నర్ నరసింహన్, సీఎం చంద్రబాబు

తెలుగు తేజానికి స్వాగత హారం

- గన్నవరం నుంచి సీతమ్మపాదాల వరకు ర్యాలీ
- 23 కిలోమీటర్ల మేర ఘన స్వాగతం
- 600 మంది కళాకారులతో ప్రదర్శనలు
- వెలగపూడిలో పండగ వాతావరణం
- భారీ సంఖ్యలో తరలివచ్చిన రాజధాని ప్రజలు
- మూడు నిమిషాలు మార్మోగిన కరతాళ ధ్వనులు



- ఆంధ్రజ్యోతి, విజయవాడ/ గన్నవరం/గుంటూరు/తుళ్లూరు

● ఉపరాష్ట్రపతి పదవిని అధిరోహించిన వెంకయ్యానాయుడికి విజయవాడ నగరంలో ఘనస్వాగతం లభించింది. ఉదయం 8.40 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గవర్నర్ నరసింహన్‌తోపాటు మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్‌పై వెంకయ్యతోపాటు చంద్రబాబు, నరసింహన్ ఎక్కి ర్యాలీగా బయలుదేరారు.

● విమానాశ్రయం నుంచి సీతమ్మపాదాల వరకు దారిపొడవున విద్యార్థులు, ఉపాధ్యాయులు, పౌరులు, ఉద్యోగులు స్వాగతహారం నిర్వహించారు. జాతీయ జెండాలు ఊపుతూ వెంకయ్యకు స్వాగతం పలికారు.

● విమానాశ్రయం నుంచి బయలుదేరిన ర్యాలీ కేసరపల్లి, ఎనికేపాడు, ప్రసాదంపాడు, రామవరప్పాడు జంక్షన్, హెల్త్‌వర్సిటీ, బెంజ్ సర్కిల్, మహాత్మాగాంధీ రోడ్డు గుండా సీతమ్మవారి పాదాల వద్దకు చేరుకుంది. మొత్తం 23 కిలోమీటర్ల మేర ఈ ర్యాలీ సాగింది.

● తొలిసారిగా విజయవాడ గడ్డపై అడుగుపెట్టిన వెంకయ్యకు ఘనస్వాగతంలో భాగంగా ప్రత్యేక కళాప్రదర్శనలు ఏర్పాటు చేశారు. భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మొత్తం పద్నాలుగు రకాల కళారూపాలను ప్రదర్శించారు.

● ఉదయం 11.40 గంటలకు వెలగపూడికి చేరుకొన్న ఆయన పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

● వెలగపూడి సచివాలయ ప్రాంతానికి చేరుకోగానే మూడు నిమిషాలపాటు అంతా నిలుచుని కరతాళ ధ్వనులతో స్టాండింగ్ వొవేషన్ ఇచ్చారు. అమరావతిలో ఇటీవలకాలంలో ఎన్నో సభలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరిగినా ఇలా స్టాండింగ్ వొవేషన్ ఎప్పుడూ జరగలేదు.

● వెంకయ్యానాయుడుకి తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. పౌర సన్మాన కార్యక్రమంలో డాలర్ శేషాద్రి నేతృత్వంలో వచ్చిన వేద పండితులు వేద మంత్రోచ్చరణలతో వెంకయ్యానాయుడుకు ఆశీస్సులు అందజేశారు. సన్మాన కార్యక్రమంలో తొలుత గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ పుష్పమాల వేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

● ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరుపున నిలువెత్తు చిత్రపటానికి బహూకరించారు. కలియుగ దైవం వెంకటేశ్వరుడి ప్రతిమను అందించారు. ఆ తర్వాత కేంద్ర మంత్రులు సుజనా చౌదరి, అశోక్ గజపతిరాజు, స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, మండలి ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యంలు పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలు అందజేశారు.

● రాజధాని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గ్యాలరీని కేటాయించింది. సభలో వెంకయ్యానాయుడు ప్రసంగిస్తోన్న సమయంలోనూ ప్రజలు చప్పట్లు కొడుతూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. రాజకీయాల నుంచి ఐయామ్ రిటైర్డు...బట్ నాట్ టైర్డ్, నేను ఉపరాష్ట్రపతిని అయినా ఉషాపతినే(భార్య పేరు ఉషమ్మ), ఇంట్లో మమ్మీ, డాడి, కేడీ, జాడీ, బీడీ వంటి పదాలను వాడటం మానేసి కమ్మనైన అమ్మ, నాన్న అని ఉచ్ఛరించాలంటూ చేసిన వ్యాఖ్యలకు ప్రజలు విశేషంగా ప్రతిస్పందించారు.



కొమ్ము నృత్యం చేస్తున్న కళాకారులు



హాస్య వేషధారణలో కళాకారులు



చెక్క భజన చేస్తున్న చిన్నారులు



కళారూపాల ప్రదర్శన



బారులు తీరిన ప్రజలకు అభివాదం చేస్తున్న వెంకయ్య



జాతీయ పతాకాలు చేతబూని సందడి చేస్తున్న విద్యార్థినులు



వెంకయ్యనాయుడికి స్వాగతం పలుకుతున్న విద్యార్థులు



తరలివస్తున్న విద్యార్థినులు

భయపెట్టిన గూడ్స్ 'బంపర్'

- షంటింగ్ సమయంలో స్వల్పంగా గాల్లోకి లేచిన రైలు బోగీ
- గుంటూరు - విజయవాడ మార్గంలో ఘటన
- మరమ్మతులు నిర్వహించి సరి చేసిన అధికారులు
- గంటన్నరపాటు రైళ్ల రాకపోకలకు అంతరాయం

ఆంధ్రజ్యోతి, గుంటూరు : గుంటూరు - విజయవాడ మార్గంలో గూడ్స్ రైలు బోగి ఒకటి పట్టాల పైనుంచి స్వల్పంగా గాలిలోకి లేచింది. న్యూ గుంటూరు రైల్వేస్టేషన్ వద్ద గూడ్స్ రైలుకు షంటింగ్(బోగీలు అమర్చుతుండగా) శనివారం ఉదయం ఈ సంఘటన చోటు చేసుకుంది. దీంతో ఇంజిన్, దాని వెనక ఉన్న బోగీ బంపర్ ఒకదాని పైకి ఒకటి ఎక్కడం, బోగీ చక్రాలు గాలిలోకి లేవడంతో రైల్వేవర్గాలు ఆందోళన చెందాయి. తృటిలో రైలు పట్టాల నుంచి తప్పడం నిలిచింది. లేకుంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేది. శనివారం రెడ్డిపాలెంలోని గూడ్స్ షెడ్డు వద్దకు కార్లను రవాణా చేసే గూడ్స్ రైలు వచ్చింది. అన్‌లోడింగ్ అనంతరం దానిని షంటింగ్ చేస్తున్నారు. గూడ్స్ రైలు పొడవుగా ఉంటుంది కాబటి దాని రేక్ భాగం గూడ్స్ షెడ్డు నుంచి గుంటూరు - విజయవాడ మార్గం వద్దకు వచ్చింది. ఈ క్రమంలో ప్రమాదం చోటు చేసుకుంది. దాంతో గుంటూరు - విజయవాడ మార్గంలో రైళ్లను మార్గంమధ్యలో నిలిపేశారు. నిత్యం విజయవాడ నుంచి బయలుదేరి ఉదయం 7.15 గంటలకు గుంటూరుకు వచ్చే ప్యాసింజర్ రైలుని నంబూరులో గంటన్నరకు పైగా నిలిపేశారు. అలానే దాని వెనక వస్తున్న విజయవాడ - హుబ్లీ ప్యాసింజర్ రైలుని మంగళగిరిలో నిలుపుదల చేశారు.

ఏ కారణం చేతన రైళ్ల నిలుపుదల చేశారో తెలియక ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ప్రమాద సమాచారం అందుకొన్న వెంటనే రైల్వే అధికారులు, సిబ్బంది హుటాహుటీన ఘటన జరిగిన ప్రదేశానికి చేరుకొన్నారు. యంత్రాలను రప్పించి గూడ్స్ రేక్‌ని సరి చేసి మెయిన్ లైన్ నుంచి తప్పించారు. దాంతో గుంటూరు - విజయవాడ రైలుమార్గం క్లియర్ అయింది. అనంతరం గుంటూరు ప్యాసింజర్‌ని నెమ్మదిగా నడిపారు. ఉదయం 9.05 గంటలకు ఆ రైలు గుంటూరు రైల్వేస్టేషన్‌కు చేరుకుంది.

ఈ రేక్‌నే గుంటూరు నుంచి రేపల్లెకు నడుపుతారు. విజయవాడ నుంచి వచ్చిన రేక్ గంటన్నర ఆలస్యం కావడం వలన రేపల్లె వెళ్లే ప్యాసింజర్ రైలు బయలుదేరే సమయంలో మార్పు జరిగింది. అలానే రేపల్లె - తెనాలి మధ్యన కూడా రైళ్ల రాకపోలకు ఆలస్యమయ్యాయి. హుబ్లీ నుంచి వచ్చిన ప్యాసింజర్ గంటకు పైగా ఆలస్యంగా గుంటూరుకు తీసుకొచ్చారు. మరోవైపు రెండు గూడ్స్ రైళ్లని గుంటూరు రైల్వేస్టేషన్‌లో నిలిపేయడం కారణంగా దూర ప్రాంతం నుంచి వచ్చిన రైళ్లకు ప్లాట్‌ఫాంల కేటాయింపులో ఇబ్బందులు ఏర్పడ్డాయి. గూడ్స్‌షెడ్డు వద్ద రైలు ఇంజిన్ భోగీ గాలిలోకి లేచిన విషయాన్ని రైల్వే అధికారులు కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. రైళ్ల రాకపోకల్లో ఎందుకు జాప్యం జరిగిందని పలువురు ప్రశ్నించగా తగిన సమాధానం ఇవ్వకుండా సాంకేతిక లోపం పేరుతో మసిబూశారు. విజయవాడ - గుంటూరు, గుంటూరు - రేపల్లె రైళ్లు ఆలస్యంగా నడవడం వలన ఉద్యోగులు, కార్మికులు సకాలంలో ఆఫీసులకు చేరుకోలేకపోయారు.







ఒకదానిపై ఒకటి ఎక్కిన బంపర్, పట్టాలపై నుంచి గాల్లోకి లేచిన చక్రాలు

పక్కా నిబంధనలతో ప్లాన్లు

- ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌లకు సీఆర్డీయే డైరెక్టర్ రాముడు సూచన

ఆంధ్రజ్యోతి, అమరావతి: సీఆర్డీయే పరిధిలో వివిధ నిర్మాణాల్లో ఎటువంటి అతిక్రమణలను సహించే ప్రసక్తే లేదన్న విషయాన్ని గమనించి లైసెన్స్‌డ్ టౌన్‌ప్లానర్లు, ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌లు వాటి ప్లాన్లలో నిబంధనలను తూచా తప్పకుండా రూపొందించాలని డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగపు డైరెక్టర్ వి.రాముడు కోరారు. విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శనివారం వారితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవో దృష్ట్యా నిర్మాణాలు చేపట్టే ప్రదేశాల్లోని రహదారుల వెడల్పు, ఓపెన్‌స్పేసెస్, పార్కింగ్ ప్రదేశాలు ఇత్యాది అన్ని విషయాల్లో నిబంధనలను పాటించడం తప్పనిసరన్నారు. ఈ నిబంధనలన్నీ సౌకర్యవంతమైన, నాణ్యమైన ప్రజా జీవనానికి ఉద్దేశించినవేనన్న వాస్తవాన్ని గుర్తించి, ప్లాన్ల తయారీ దశలోనే అవి పక్కాగా ఉండేలా చూడాలని సూచించారు. తద్వారా నిర్మాణదారులు, డెవలపర్లకు భవిష్యత్తులో న్యాయపరమైన వివాదాలు తలెత్తడాన్ని నివారించాలన్నారు. సీఆర్డీయే చట్టం ప్రకారం మాస్టర్ ప్లాన్ భూవినియోగం, నిబంధనలకు సంబంధించి ఉల్లంఘనలకు పాల్పడిన వారికి జరిమానాతోపాటు 3 సంవత్సరాల వరకు కారాగారశిక్ష విధించే అవకాశం ఉందని చెప్పారు. నియమ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు లైసెన్స్‌డ్ టౌన్‌ప్లానర్లతో తరచుగా ఇటువంటి సమావేశాలను నిర్వహిం చనున్నట్లు చెప్పిన రాముడు వారికి కలిగే అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు ప్రతి శనివారం తమ విభాగాధికారులను కలుసుకోవచ్చునని తెలిపారు. కాగా.. ప్రతి శుక్రవారం జరగాల్సిన ఓపెన్‌ఫోరాన్ని (వినాయకచవితి దృష్ట్యా) శనివారం నిర్వహించగా, 20 దరఖాస్తులందాయి. వాటిని పరిశీలించిన అధికారులు నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటిని పరిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సీఆర్డీయే డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగపు జేడీ, డీడీలు కూడా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాముడు



కార్యక్రమానికి హాజరైన టౌన్‌ప్లానర్లు, ఆర్కిటెక్ట్‌లు

నేడు ఆంధ్ర విశ్వవిద్యాలయం

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గుంటూరు (విద్య)/ ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జునవిశ్వవిద్యాలయంలో ఆదివారం ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సంఘం అమరావతి చాప్టర్ సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎల్.పాపారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా డీజీపీ ఎన్.సాంబశివరావు, వైస్‌చాన్సలర్లు ఆచార్య జి.నాగేశ్వరరావు (ఏయూ), ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్ (ఏఎన్‌యూ), ఆచార్య ఎస్.రామకృష్ణ (కృష్ణా వర్సిటీ), ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు తదితరులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. వర్సిటీలోని డైక్‌మెన్‌హాలులో కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇతర వివరాల కోసం ఆచార్య రాజేష్ సి జంపాల (98668 06069), డాక్టర్ ఎల్.పాపారావు (98663 99901), డాక్టర్ ఎం.రామిరెడ్డి (9866804948)లను సంప్రదించాలని సూచించారు.

శాఖమూరు పార్కులో 1.04 లక్షల మొక్కలు!

దేశ విదేశాలకు చెందిన 62 రకాల సేకరణ



ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధానిలోని శాఖమూరు వద్ద 241 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో అభివృద్ధి పరచనున్న భారీ ఉద్యానవనంలో దేశ, విదేశాలకు చెందిన సుమారు 1.04 లక్షల మొక్కలను నాటేందుకు అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) చర్యలు తీసుకుంటోంది. వీటిల్లో 62 రకాలకు చెందిన పుష్పజాతి మొక్కలతోపాటు నేలపై పాకేవీ (క్రీపర్లు) ఉన్నాయి. ఈ పార్కును అణువణువునా ప్రకృతి సౌందర్యంతో తొణికిసలాడేలా చేయడం ద్వారా దీనిని రాజధానిలోని ప్రధాన పర్యాటక ఆకర్షణల్లో ఒకటిగా చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించడం తెలిసిందే. తదనుగుణంగా ఈ ఉద్యానవనంలో అసంఖ్యాక మొక్కలను నాటడంతోపాటు యాంఫీ థియేటర్, క్రాఫ్ట్ బజార్ తదితర హంగులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్న ఏడీసీ పైన పేర్కొన్న మొక్కల సరఫరాకు ఆసక్తి ఉన్న సంస్థలు, నర్సరీల నుంచి ఎక్స్‌ప్రెషన్‌ఆఫ్ ఇంట్రెస్ట్ (ఆసక్తి వ్యక్తీకరణ- ఈవోఐ) కోరుతూ బిడ్లను ఆహ్వానించింది. వీటి స్వీకరణకు వచ్చే నెల 3ను గడువుగా నిర్ణయించింది.

కాగా.. 59 రకాల మొక్కలను రకానికొక 1,000 చొప్పున కావాలన్న ఏడీసీ దేశ విదేశాలకు చెందిన వేర్వేరు రంగులు, జాతుల గులాబీలు, క్రైశాంతిమం రకాలను మాత్రం తలకొక 20,000 లెక్కన కోరింది. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న, కొత్త హైబ్రిడ్ రకాల ప్లుమేరియా జాతి మొక్కలను 5,000 కావాలని పేర్కొంది. ఈ అన్ని రకాల మొక్కల ఎత్తు 4 అడుగుల నుంచి 7 అడుగుల వరకు ఉండాలని నిర్దేశించింది. వీటిని సరఫరా చేయాలనుకునే నర్సరీలు, సంస్థలు ఒక్కొక్క మొక్క ఖరీదును ఎంతో పేర్కొనాలని కోరింది.







సాదర స్వాగతం

- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసు ఉన్నతాధికారులు

ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడి పర్యటన సందర్భంగా రాజధానిలోని వెలగపూడిలో, తెనాలిలో శనివారం పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. రూరల్, అర్బన్ ఎస్పీలు సీహెచ్ వెంకట అప్పలనాయుడు, విజయరావులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఐజీ వేణుగోపాలరావు, అర్బన్, రూరల్ ఎస్పీలు విజయరావు, అప్పలనాయుడు తదితరులు ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. - గుంటూరు



ఆయుర్వేద వైద్యం

➾ **షుగరు, గాంగ్రీను, న్యూరోపతి,** వెన్నుపూప జబ్బులు, కిడ్నీ జబ్బులు, గుండె జబ్బులు, డస్ట్ ఎలర్జీ, చర్మ వ్యాధులు, మోకాళ్ళ నొప్పులు ఆపరేషన్ లేకుండా జర్మనీ టెక్నాలజి అతి పురాతన నాడి స్కానింగ్, హోమియో ఆయుర్వేదం ఆక్యుపంక్చర్‌తో చికిత్స : డా॥ రామచంద్ర, 9394116987
AJG-387025

➾ **అంగస్థంబన లేకపోవడం, సెక్సులో ఎక్కువ సేపు చేయలేక** పోవడం, అంగం లావుగా, ధృడంగా, బలంగా ఉండుటకు అద్భుతమైన వనమూలికా ఔషదం. వయస్సు పైబడిన వారు కూడా వాడవచ్చును. సెల్: 84650 56299
AJB-398713

జ్యోతిష్యం

➾ **ఆగస్తియ నాడీ జ్యోతిష్యాలయం** తమిళనాడు, వైదీశ్వరం, కొయి బ్రాంచి, మీ చేతి బ్రొటనవేలు ద్వారా మీ జీవిత చరిత్రను తాళ్ళపత్ర గంధ్రాల ద్వారా చెప్పబడును. గుంటూరు. ఫోన్ : 8978215913
AJG-387795

➾ **RK వాస్తు విద్వాన్,** వాస్తులో మంచి అనుభవం మీ గృహ, స్థల, వ్యాపార, ఆఫీసులు, ఫ్యాక్టరీ, వాణిజ్య సంస్థలు వాస్తు లోపం వల్లన కలిగే కష్ట నష్టాలు వాటి పరిష్కారం కొరకు సంప్ర : 89905 74488
AJB-392243

యాత్రా స్పెషల్

➾ **కార్తీక పౌర్ణమి యాత్ర :** ప్రయాణం ప్రయాణం తే:31-10-17ది. దర్శించు క్షేత్రములు: నైమిశారిణ్యం, అయోధ్య, అలహాబాద్, త్రివేణిసంగం, ఆనందభవన్, యాదదేశ్వరి, కాశి. కాశి నందు 9రాత్రులు నిద్ర చేయుటకు సౌకర్యం కలదు. సం.ప్ర.: S.T.ట్రావెల్స్ సెల్ : 9885853240.
AJR-399755

➾ **ద్వారకా యాత్ర :** ప్రయాణం తే:2-10-17ది. దర్శించు క్షేత్రములు: స్వామనాథ్(జ్యోతిర్లింగం), పోరుబందర్, మూల్ద్వారక, భేటిద్వారక, నాగేశ్వర్, ఉజ్జయని, ఓంకారేశ్వర్, మహంకాళి. 10రోజులు టూర్ అన్ని వసతులతో కలిపి టి.1కి. రూ.10,999/-. సం.ప్ర.: S.T.ట్రావెల్స్ సెల్ : 9885853240.
AJR-399756

కావేరి పుష్కర యాత్ర

➾ **కాణిపాకం, అరుణాచలం,** శ్రీరంగం, మధురై, తిరుచందూరు, రామేశ్వరం, తంజావూరు, కంచి మొ॥ 15 యాత్రలు. సంప్ర॥ కె. శ్రీనివాసరావు, నరసరావుపేట. ఫోన్ : 9885597182
AJG-387559

అమ్మకము

➾ **గుంటూరు అరండల్‌పేట** 9/2, విశ్వతేజ అపార్ట్‌మెంట్ నందు 14 1/2 x 15 1/2 కొలతలు గల కమర్షియల్ పర్పస్‌కు అనువైన షాపు అమ్మబడును. ఫోన్ : 7780648456, 7416151617
AJG-400718

➾ **గుంటూరు నాజ్‌సెంటర్,** సెంట్రల్ ప్లాజా నందు, షాపు నెంబరు 12x20 కొలతలు గల షాపు మరియు ఫర్నిచర్ అమ్మబడును. ఫోన్ : 9394088181
AJG-400711

SHOPS FOR SALE

➾ **నరసరావుపేటలోని మార్కెట్** దగ్గరలో శ్రీ కృష్ణ చిత్రాలయ థియేటర్ ప్రక్కన గల షాపింగ్ మాల్ నందు జ్యూయలర్స్, రెడిమెడ్, షూమార్ట్, సూపర్ బజార్, బేకరీలు మరియు ఇతర బిజినెస్ ఆఫీసులకు అనుకూలమైన షాపులు అమ్మకమునకు కలవు. మీ పెట్టుబడికి నిరంతర ఆదాయం. సంప్రదించండి. 9030363553
AJG-387558

వాహనాల అమ్మకం

➾ **మీ పాత కార్లు** అమ్మాలన్నా / కోనాలన్నా 2006 పైన మీరు ఊహించిన రేట్లు మీ ఇంటి వద్దే వ్యాల్యు కట్టబడును జన్యూన్ బై అండ్ సేల్ సంప్ర॥ 8143162989, 9491194589
AJG-400411

కొనబడును

పాత కలప కొనబడును

➾ **పాత బిల్డింగ్‌లు,** పెంకుటిల్లు, రేకుల షెడ్డులు నేలమట్టం చేయబడును. పాత దర్వాజాలు, కిటికీలు, ఇనుపగేట్లు కొనబడును. సంప్ర॥ 9885016500, 9949977531
AJG-387993

రియల్ ఎస్టేట్

➾ **అమరావతి రాజధానిలో** ప్లాట్లు. CRDA అనుమతి కలదు. VIT, SRM యూనివర్శిటీలకు అతి సమీపంలో మంగళగిరి, కాజా టోల్‌గేట్ల నుంచి సచివాలయం వరకు 164 అడుగుల రోడ్డు. లోను సౌకర్యం కలదు. ఫోన్ : 9908227609
AJG-400702

➾ **గుంటూరు సిటి, గోరంట్లలోని,** అంజలి, కల్పతరువు, భవానీ, మధురనగర్, లాం, చలపతి, GPR పెదకాకాని, కొత్తబైపాస్, ప్లాట్లు అ/కొ, సంప్ర॥ 9492770739, 9014826262.(జనచైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత).
AJG-400315

PLOT FOR SALE

➾ **గుంటూరు హౌసింగ్** బోర్డు మెయిన్‌రోడ్డు నుంచి 2వ లైను తూర్పు, దక్షిణం కార్నర్ 199 గజాల ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర॥ 9985933438, 8074654055
AJG-400724

➾ **చిలకలూరిపేటకు 8 కి.మీ.,** మార్టూరుకు 3 కి.మీ. NH 16(Old NH-5) దగ్గరగా DTCP వారి అప్రూవ్డ ప్లాట్లు తక్కువ ధరకు అమ్మబడును. లోను/వాయిదాల సౌకర్యం కలదు. ఫోన్ : 9949911691, 7382081040
AJG-400681

➾ **సత్తెనపల్లి వద్ద** ఇరుకుపాలెంలో రోడ్‌సైడ్ 4.50 సెంట్లు గృహ/ వ్యాపారాలకు ఖాళీస్థలం అమ్మబడును. ధర : 18 లక్షలు మాత్రమే. సంప్ర॥ 9866860911
AJG-380885

➾ **నూతన రాజధాని** అమరావతిలో తక్షణం ఇండ్లు నిర్మించుకొనుటకు తక్కువ ధరలో తాడి కొండ గ్రామంలో CRDA LP 09/2016/GNT అప్రూవ్డ్‌తో ఫ్లాట్స్ కలవు. Ph: 9652525050
AJH-11874

ఇల్లు అమ్మకము

➾ **గుంటూరు సిటిలోని** పండరీపురం 1వ లైను నందు 280 గజాలు గల డాబా ఇల్లు అమ్మకానికి కలదు. సంప్ర॥ ఫోన్ : 8897908909, 9885829805
AJG-400807

➾ **తెనాలి నాజరుపేట** రేలంగివారివీధి తూర్పు ఫేసింగ్ గల 90 గ॥ల 3 అంతస్తుల బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సెల్ : 9985032624, 8341183519
AJG-400435

FLATS FOR SALE

➾ **గుంటూరు** SVN కాలనీలో 12,500 చ॥అ॥ 3 Bed Room "Full Finished", "Full Furnished" గల అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. సంప్ర॥ ఫోన్ : 9491336001
AJG-400722

➾ **3BHK flat** No.102, 1st floor, Brindavan Towers, Opp : Police Qrts. vidhya nagar, 2nd line. Contact : 9440937536, 9848090108
AJG-400728

➾ **గుంటూరు బృందావన్‌గార్డెన్స్** NTR స్టేడియం ప్రక్కన 1వ ఫ్లోర్‌లోని 3 బెడ్‌రూమ్ ఫ్లాట్, వుడ్‌వర్క్, ఫుల్‌ఫినిష్డ్ (కార్ పార్కింగ్, జనరేటర్ సౌకర్యం) ఫ్లాట్ అమ్మకం. ఫోన్ : 9848024207, 9966242149
AJG-400415

➾ **3 బెడ్‌రూం ఫ్లాట్** 1415 చ॥అ॥; 2 బెడ్‌రూం ఫ్లాట్ 1058 చ॥అ॥ గుంటూరు హౌసింగ్ బోర్డ్ దగ్గరలో అమ్మకమునకు కలవు. సంప్ర॥ ఫోన్ : 9246730383
AJG-380883

➾ **2BHK flats ready** for sale & Occupation at Sai Nagar, Dwarakangar, Pedapalakaloor, Pedakakani by Satya Constructions. Contact : 9393363145, 9393363149
KC-862

➾ **లక్ష్మీపురం 3వ లైను,** అశోక్‌నగర్ 4/1వ లైనులలో గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్న అపార్ట్‌మెంట్స్‌లో ఒక ఫ్లోర్‌కి ఒక ఫ్లాట్ అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9440825066
KC-906

అద్దెకు

➾ **గుంటూరు సిటి** బ్రాడిపేట 6/9 మాజేటి గురవయ్య హైస్కూల్ వెనుక 2 బెడ్‌రూమ్స్ 6 గదులు పోర్షన్ అద్దెకు కలదు. సంప్ర॥ 9440839210, 0863-2234294
AJG-387034

➾ **10x15 Shop** at 10/1 Arundelpet. for Rent Contact Number : 9441212199
AJG- 400721

➾ **గుంటూరు, శ్యామలానగర్** మెయిన్‌రోడ్డు 2BHK థర్డ్‌ఫ్లోర్ 1150sft, పాప్ సీలింగ్, వుడ్ వర్క్, Newly painted, జనరేటర్, లిఫ్ట్, కార్ పార్కింగ్ సౌకర్యం కలదు. Preferably employees. సంప్ర॥ 9848132667, 7013774665
AJG-400725

➾ **గుజ్జనగుండ్ల మెయిన్‌రోడ్డు** నందు గ్రౌండ్ ఫ్లోర్ షాప్‌లకు 460 Sq. feet, First Floor lift సౌకర్యం కలదు. Office కి 700 Sq.Feet మరియు 2nd floor 700 Sq.feet Office కు lease or Rents కు కలదు. సంప్ర॥ 9440797654
AJG-400726

➾ **3 BHK Fully** Finished flat, 2nd floor, 107. Seshadri block, Sriharinivas, Amaravathi Road. Opp : I.D. Hospital. Cont : 9848090108
AJG-400729

➾ **గుంటూరు సిటీ నందు** చేబ్రోలు హనుమయ్య కంపెనీ వెనుక విజ్ఞాన్ స్కూల్ దగ్గర 2BHK అన్ని సౌకర్యాలు కల్గిన ఇండిపెండెంట్ House అద్దెకు కలదు. సంప్ర॥ 9704068863, 0863-2333666
AJG-400665

➾ **గుంటూరు బ్రాడీపేట** 4వ లైను రఘుమెన్షన్‌లో 1వ ఫ్లోర్-350 అడుగులు, 2వ ఫ్లోర్ 350 అడుగులు గల ఆఫీసులు అద్దెకు కలదు. సంప్ర॥ 9440577349
AJG-400334

➾ **గుంటూరు బృందావన్ గార్డెన్స్** 2వ లైనులో లెమన్ హాట్ వెనుక బిల్డింగ్ 1,2 ఫ్లోర్స్ మరియు NH 5 ప్రక్కన తుమ్మలపాలెంలో 15000చ॥అ॥ గల 3 అంతస్థుల బిల్డింగు, ఫ్యామిలీలకు, ఆఫీసులకు, కాలేజీలకు అద్దెకు ఇవ్వబడును. ఫోన్ : 9866486780
AJG-400674

కమర్షియల్

➾ **నరసరావుపేట, సత్తెనపల్లిరోడ్,** సాయినగర్ 65x65= 4000 చ॥అ॥ విస్తీర్ణం కల్గిన కమర్షియల్ బిల్డింగు స్కూలు/ హాస్టల్/ గోడౌన్/ వ్యాపార సంస్థలకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 9700646171/8686684411
AJG-387618

➾ **గుంటూరులో అత్యంత** రద్దీ అయిన అమరావతిరోడ్డు నందు కమర్షియల్ కాంప్లెక్స్, రామబిల్డింగ్ పక్క సందులో 40x60 కొలతలతో బ్యాంకులు, రియల్‌ఎస్టేట్ ఆఫీసులకు, సాఫ్ట్‌వేర్, ఫైనాన్స్, రెస్టారెంట్లకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 9848357471, 9948918952
AJG-400701

ప్యాకర్స్ & మూవర్స్

➾ **Sri Surya Packers & Movers :** Office-Items, House-Hold articles Packing, Loading, front porta-tion all over India water proof packing specialist. Arundelpet 10/3. Ph : 9951392013, 9951391812
AJG-387026

➾ **MOON-LIGHT PACKERS** & MOVERS : మీ యొక్క ఇంటి సామాన్లు మరియు ఆఫీస్ సామాన్లు జాగ్రత్తగా చేరవేయుటలో నమ్మకమైన సంస్థ Water Proof : Packing in specialist. Address : Old Guntur, Balaji Nagar, Ph : 7036348411, 7036358211
AJG-387027

➾ **శ్రీ శ్రీనివాస ప్యాకర్స్ & మూవర్స్** డోర్ టు డోర్ సర్వీసెస్ ఆల్‌ఓవర్ ఇండియా. మీ ఇంటి సామాన్లు లోడింగ్, అన్‌లోడింగ్, ప్యాకింగ్ చేయబడును. పొట్టి శ్రీరాములు నగర్ 4వలైన్. ఫోన్ : 9393308290, 9396444370.
AJG-400480

చెదలు నివారణ

➾ **చెదపురుగుల నివారణ !** 12 సం॥లు గ్యారంటీ. సంప్ర॥ సదరన్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. అనువభజ్ఞులచే ఆఫీసులకు, బిల్డింగులకు, అపార్ట్‌మెంట్స్‌కు సర్వీసు. ఫోన్ : 9848131213, 9182967422
AJG-387961

➾ **చెదపురుగుల నివారణ** 10సం॥ల గ్యారెంటీ. సంప్రదించండి. యూనివర్శల్ పెస్ట్ కంట్రోల్, జిటి రోడ్, గుంటూరు. ఫోన్ : 9030509880, 9705981969, 7702127789
SAAA-229

బోర్‌వెల్స్

➾ **విజయ బోర్‌వెల్స్ : 4 1/2,** 6 1/2, బోర్లు సరసమైన ధరలకు వేయబడును. కొరిటిపాడు ఆంధ్రాబ్యాంకు పక్క సందు, గుంటూరు. ఫోన్ : 98662 22717, 96422 93293.
AJG-400481



బిజినెస్ ఆఫర్

➾ **గణేష్ నాగ కుటీర పరిశ్రమ:** 23వేల పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్‌లు కలవు. ముడి సరుకు మేమే ఇస్తాము తయారు అయినవి మేము కొంటాం. గుంటూరు. అగ్రిమెంట్ కలదు. 9505688898
AJG-400316

➾ **Wanted Town** Wise Distributors in Andhra for FONICS LED LIGHTS with investment 25,000/- with good returns. Ph : 91334 93344
AJB-398659

లీకేజీ సమస్యలా?

➾ **బాత్‌రూమ్ లీకేజి గోడలపై చెమ్మ,** శ్లాబ్ లీక్, శ్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజిపైనైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్ర॥ 9642458892
AJG-387753

సర్వీసెస్

బిల్డింగ్ డిమాలిషన్

➾ **పాత బిల్డింగ్స్, పాత పెంకుటిళ్ళు,** రేకుల షెడ్లు, గోడౌన్స్ డిమాలిష్ చేయబడును. పాత దరవాజలు, కిటికీలు, పాత ఐరాన్ రేకులు, సిమెంట్ రేకులు, పాత కలప కొనబడును. సెల్లర్స్ తీయబడును. SK. వలి. 98494 81424, 8074677449
SAAA-245

రిపేర్స్

➾ **LED, LCD, ఫ్రిజ్జులు, AC లు అన్ని కంపెనీలు** సీనియర్ టెక్నీషియన్లతో మీ ఇంటి వద్దనే సర్వీస్ చేయబడును. స్పెషలిస్ట్ : LED, LCD లు. సోని ఎలక్ట్రానిక్స్. సెల్ : 74163 46036
AJB-398706

మీ సర్టిఫికెట్స్ పోయినవా

➾ **మీరు పోగొట్టుకున్నా/ కాలిన/** చిరిగిన 10, ఇంటర్, డిగ్రీ మొ॥ సర్టిఫికేట్స్ తెప్పించబడును. సర్టిఫికెట్స్ కరెక్షన్ & పేరు మార్పిడికి గైడెన్స్. స్టూడెంట్స్ సర్వీస్ సెంటర్, గుంటూరు. సెల్ : 9849185616,
AJG-400685

మ్యారేజ్ సర్వీసెస్

➾ **శ్రీ విరాట్ మ్యారేజి లింక్స్ :** విశ్వబ్రాహ్మణ మరియు అన్ని కులముల వారికి మ్యారేజి మీడియేటర్స్ అసోసియేషన్ ద్వారా అర్జంటుగా పెండ్లి సంబంధములు చూడబడును. సెల్ : 9440260178, 9515165868, గుంటూరు. జి.నాగార్జునరావు.
AJG-400482

➾ **కళ్యాణ వైభోగమే.. అమరావతి** మ్యారేజి బ్యూరో అనుభవజ్ఞులచే నడుపబడుచున్నది. కమ్మ, కాపు, రెడ్డి కులములకు దేశ, విదేశీ సంబంధములు కలవు. గుజ్జనగుండ్ల సెంటర్, గుంటూరు. సంప్ర॥ 8185999190
AJG-400498

ఎడ్యుకేషన్

➾ **సెప్టెంబరు 3న** జరిగే ఒకే సం॥ 2 1/2 సం॥లలో B.Sc, BA, B.Com, B.Tech, MBA, D.Ed, (16-18) ఇంటర్, 10th లను పాస్ గ్యారంటీతో పొందుటకు 28-8-17లోగా సంప్ర॥ 9346446079
AJG-400345

➾ **టైలరింగ్ నేర్పబడును :** 1 నెలలో బ్లౌజులు, డ్రస్‌లు మీరే కుట్టుకోవచ్చు. తేలికగా అర్థం అయ్యేలా నేర్పబడును. ఫీజు : 1000/-. సంప్ర॥ SVN Colony, 4వ లైన్, గుంటూరు. ఫోన్ : 9347846328
AJG-387978

➾ **Diet-2016-18 Batch :** Qua: ఇంటర్ 35% Any Category, Fee: 15000/- Per year, Kadapa, A.P. Cont. : 7673998888, 8008458245
AJC-397285

సెల్‌ఫోన్ శిక్షణ

➾ **సొంతంగా షాపు పెట్టుకునే విధంగా** సెల్‌ఫోన్ రిపేరు 2, 3 నెలల్లో తెలుగులో నేర్పబడును. సచిన్ సెల్ టెక్నాలజీ, 3/1, బ్రాడీపేట, గుంటూరు. 9849807659.
AJG-400436

డ్రైవింగ్ స్కూల్

➾ **కీర్తి డ్రైవింగ్ స్కూల్, అనుభవజ్ఞులైన** ఇన్‌స్ట్రక్టర్స్‌చే పర్‌ఫెక్ట్ డ్రైవింగ్, అతి తక్కువ సమయంలో Wagonarతో నేర్పించబడును. సూర్యదేవర కళ్యాణ మండపం ఎదురు, రింగురోడ్డు, గుంటూరు. Cell : 97041 18108
AJG-400269

సినిమా ఛాన్స్

➾ **6 చిత్రాలు నిర్మించిన మా సంస్థ** 7వ చిత్రం కొరకు నూతన నటీనటులు, క్యారక్టర్, ఆర్టిస్టులు, హీరో, హీరోయిన్, ఫ్రెండ్స్ కావలెను. ఇంట్రస్ట్ ఉన్నవారే కాల్ చేయండి ఫోన్: 7337099599.
AJH-11869

ఉద్యోగావకాశాలు

➾ **గుంటూరు సిటిలోని** ప్రముఖ బ్యాంక్ నందు, అన్‌రోల్‌లో పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ అర్హత కలిగిన 30సం॥ పైబడిన వారు కావలెను. సంప్ర॥ 7799010111
AJG-400348

➾ **గుంటూరు జిల్లాలో** మండలాలవారీగా కంప్యూటర్ ట్రైనింగ్ ఇవ్వడానికి కో-ఆర్డినేటర్స్ కావలెను. Qul : Degree, Age : 18 to 35. Salary : 8,500/-. Cell : 7981128138
AJG-400290

➾ **గుంటూరు, పొన్నూర్** రోడ్డులోని ఆంధ్ర ముస్లిం కాలేజి ఎదురుగా గల మా రాక్‌స్టార్ నాటుకోళ్ళ ఫారం నందు పనిచేయుటకు లేడీ క్యాషియర్ మరియు చికెన్ కట్టింగ్ చేయుటకు వర్కర్స్ కావలెను. ముస్లిం వారికి ప్రాధాన్యత. సంప్ర॥ 9849298152
AJG-400689

➾ **Wanted** Helpers/Masters/Chefs for Shawarma and other food stalls. Contact : 9642767776. (Training will be given for interested persons)
AJG-387032

➾ **గుంటూరు పట్టణంలో** ప్రముఖ స్వీట్‌షాపు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్‌మెన్ (మగవారు) కావలెను. సంప్ర॥ 0863-6647826, 9441121025
AJG-400727

➾ **వాచ్‌మెన్ కావలెను.** గుంటూరులో కమర్షియల్ కాంప్లెక్స్ నందు వాచ్‌మెన్‌గా పనిచేయుటకు 30 సం॥ల వయస్సు గల భార్యభర్తలు కావలెను. రజకులకు, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర॥ 98499 83695
KC-985

➾ **గణపవరం మరియు** లింగంగుంట్ల, కావూరు నందు పనిచేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్సు కావలెను. ఉచిత వసతి, సబ్సిడీ భోజనం, Qul: 10th- డిగ్రీ, డ్యూటీ : 8 గం॥లు, Salary : 6500/-. Ph: 9642151531.
AJG-400687

➾ **ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్** చేయుటకు గ్రామీణ ప్రాంత స్త్రీ / పురుష అభ్యర్థులు కావలెను. జీతం : 10,000/- ఆపైన ఆసక్తి గల వారు సంప్ర॥ 7799730286, 9110583382.
AJG-400686

➾ **గుంటూరు, ఆటోనగర్‌లోని** పెట్రోలు బంకు నందు పని చేయుటకు అకౌంటెంట్ (M/F), పంప్ బాయ్స్ / గర్ల్స్ మరియు క్లీనింగ్ కొరకు (M/F) కావలెను. ఫోన్ : 8074546302, 8686308734
AJG-400682


➾ **Slogy (m) Pvt.Ltd** నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qul : Inter and above, Salary+Free Accommodation, Freshers కి అవకాశం. లింగాయపాలెం. Bus stop, Guntur. Ph : 8247202523
AJG-400683

మిగతా 19వ పేజీలో...


చిలకలూరిపేట షరాఫ్ బజారులో ఆకట్టుకున్న డ్రైఫ్రూట్స్ గణపతి


పొన్నూరు మండలం పచ్చలతాడిపర్రు గ్రామంలో గణనాధునికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్


సత్తెనపల్లి సుందరయ్య కాలనీలో వినాయకునికి పూజలు చేస్తున్న భక్తులు


వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంటలో వినాయకునికి పూజలు చేస్తున్న జడ్పీటీసీ సీతామహాలక్ష్మి దంపతులు


రొంపిచర్ల మండలం సంతగుడిపాడు బీసీ కాలనీలో వినాయకుని విగ్రహం వద్ద పూజల్లో పాల్గొన్న కమిటీ సభ్యులు


నరసరావుపేట కాకుమానువారివీధిలో ఏర్పాటు చేసిన భారీ వినాయకుడు

జయ.. గణేశాయ

- వాడవాడలా గణేశ్ మహోత్సవాలు
- శోభిల్లుతున్న మండపాలు
- స్ఫూర్తి నింపుతున్న మట్టి విగ్రహాలు
- పండుగ సందడి చేస్తున్న చిన్నాపెద్దా..
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు

వక్రతుండ మహాకాయ.. కోటి సూర్య సమప్రభ..
నిర్విఘ్నం కురుమే దేవ.. సర్వ కార్యేషు సర్వదా..

అంటూ జిల్లాలో వాడవాడలా గణపతిని భక్తులు తన్మయత్వంతో కొలిచారు. పెద్ద ఎత్తున మండపాలు ఏర్పాటు చేసి భారీ గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యుత్ కాంతులతో గణపతి మండపాలు శోభిల్లుతున్నాయి. వినాకుని భక్తి గీతాలు వీధివీధినా మార్మోగాయి. విగ్రహాల వద్ద మహిళలు, పిల్లలు పూజలు చేసి తీర్థ ప్రసాదాలను పంచారు. కొన్ని చోట్ల ఊరేగింపు నిర్వహించి నిమజ్జన కార్యక్రమం చేశారు.

- ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్


శ్రీనగర్ 7/2 శ్రీనగర్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో..


గుంటూరు రాజాగారితోట 6వ లైనులో శ్రీ జై గణేష్ హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో..


పిడుగురాళ్లలో శివలింగాకారంలో తయారు చేసిన లడ్డు


పొన్నూరు మండలం చింతలపూడిలో ప్రత్యేక అలంకరణలో పూజలందుకున్న వినాయకుడు


విజయపురిసౌత్ మెయిన్ బజారులో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం


మంగళగిరి మెయిన్ బజారులో ఏర్పాటుచేసిన షేర్ గణపతి


గుంటూరులోని వసంతరాయపురం మెయిన్ రోడ్డులో వినాయక స్వామి గుడి వద్ద


గుంటూరులోని నాయుడుపేట 5వ లైనులో స్నేహ యూత్ ఆధ్వర్యంలో..


గుంటూరులోని పొట్టిశ్రీరాములునగర్ సిద్ధుఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో..



తెనాలిలోని విజయవాడ రోడ్డులో 60 అడుగుల మహాగణపతి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



బాపట్ల సోమేశ్వరస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన అతిపెద్ద గణపతి విగ్రహం


కర్లపాలెం శ్రీ వాసవి ఆర్యవైశ్యకళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కొబ్బరికాయల వినాయక విగ్రహం


పాతమంగళగిరిలో కొలువుదీరిన గణనాధుడు


తెనాలి మార్కెట్ ఏరియాలో ఏర్పాటు చేసిన వినాయకుడు


గుంటూరులోని ఏలూరు బజార్ వరసిద్ధి వినాయక సంఘం ఆధ్వర్యంలో..


వినుకొండ పెదబోరింగ్ సెంటర్‌లో తల్లిదండ్రులతో కొలువుదీరిన గణనాధుడు



టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wrist-watch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో
గెలవలేని దాన్ని,
చిరునవ్వుతో
గెలవగలం.
- ఎమర్సన్


జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▶ ....
2. BSTE ▶ ....
3. TYCI ▶ ....
4. KTEI ▶ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▶ ....
2. నంపీడ ▶ ....
3. విర్ణంస్తీ ▶ ....
4. ర్లనిక్ష్యం ▶ ....

బొమ్మ గీయండి





పదకొండేళ్లకే నవలా రచన

చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ట్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in



నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!



● జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
● ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి

i	z	p	p	x	c	k	y	b	h	i	r	o	x	k
w	c	o	l	x	m	l	g	o	k	k	c	m	o	p
w	y	r	g	n	u	h	o	k	u	r	j	o	c	s
g	o	a	e	t	s	d	r	a	j	f	r	o	w	d
r	t	o	m	e	r	x	r	t	k	b	t	y	o	o
a	t	e	d	j	o	x	n	l	e	t	r	m	l	o
n	z	t	k	s	s	n	q	r	a	t	h	f	f	w
d	p	z	v	s	m	n	i	g	h	t	g	o	w	n
m	y	l	s	f	a	a	e	j	v	b	v	w	t	d
a	c	n	l	j	u	b	n	l	u	n	c	h	w	o

basket
brook
cloak
cottage
grandma
hood
hungry
lunch
nightgown
wolf
woods
woodsman



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు


జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE
జంతర్‌మంతర్ : 1. స్వభావం 2. పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం
చెప్పగలరా? : పాలన

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these

2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these

3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18:7 (3) 14 : 15 (4) 17:8
(5) None of these

4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these

5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these

6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these

7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above

8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these

9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5

10. Bipin invested ₹ 1,50,000 in a business . After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11 - 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) x = y or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$

13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$

14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$

15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$

2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$

3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$

4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department

5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$

6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000 \left(1 - \frac{10}{100}\right)^3 - 1000 \left(1 + \frac{10}{100}\right)^2 - 1000 \left(1 + \frac{10}{100}\right)^1$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x =$ ₹ 1683

7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= 10_{P_4} = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$

8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, P (E) = $\frac{n(E)}{n(S)}$
P (getting a prize) = $\frac{10}{10 + 25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$

9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten s place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
There are: 23875, 32875, 28375, 82375.

10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
Total investment made by Bipin
= 150000 × 5 + 450000 × 7 = ₹ 39,00,000
Total investment made by Lucky
= 625000 × 7 = ₹ 43,75,000
Let the number of months for which Jawed made the investment be ₹ a
Ratio of profits
= 3900000 : 4375000 : 500000 a
= 156 : 175 : 20a
Let the total profits be ₹ b
Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.
$\frac{156}{156 + 175 + 20a} \times b - 37440$
and $\frac{175}{156 + 175 + 20a} \times b - 42000$
Solving these two equations we get,
$a = 6$
and $b =$ ₹ 1,08,240
Profit made by Jawed
= 108240 – 37440 – 42000
= ₹ 28,800

(11-15) :

11. (5) I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
$\Rightarrow 35x = -70$
$\Rightarrow x = -2$
II. $(81)^{\frac{1}{4}} y + (343)^{\frac{1}{3}} = 0$
$\Rightarrow 3y = -7$
$\Rightarrow y = \frac{-7}{3}$
Clearly, $x > y$

12. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow \frac{18 + 6x - 12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow 6x + 6 = 8$
$\Rightarrow 6x = 2 \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
$\Rightarrow y^3 = 16.95 - 15.32$
$\Rightarrow y^3 = 1.63 \Rightarrow y = \sqrt[3]{1.63}$
Clearly, $x < y$

13. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
$\Rightarrow \frac{32 + 1331}{6} = x^3 \Rightarrow \frac{1363}{6} = x^3$
$\Rightarrow x^3 = 227.16$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
$\Rightarrow y^3 = \frac{589}{4} \Rightarrow y^3 = 147.25$
Clearly, $x > y$

14. (2) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
$\Rightarrow 2x^2 - 11x + 12 = 0$
$\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$
$\Rightarrow 2x(x - 4) - 3(x - 4) = 0$
$\Rightarrow (2x - 3)(x - 4) = 0$
$\Rightarrow x = \frac{3}{2}, 4$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
$\Rightarrow 4y^2 - 8y + 3 = 0$
$\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$
$\Rightarrow 2y(2y - 1) - 3(2y - 1) = 0$
$\Rightarrow (2y - 3)(2y - 1) = 0$
$\Rightarrow y = \frac{3}{2}, 1$
Clearly, $x \geq y$

15. (5) I. $\left(x^{\frac{7}{5}} \div 9\right) = 169 \div x^{\frac{3}{5}}$
$\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$
$\Rightarrow x^{\frac{7}{5}+\frac{3}{5}} = 169 \times 9$
$\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$
$\Rightarrow x^2 = 169 \times 9 \Rightarrow x = 39 - 39$
II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 \div y^{\frac{1}{2}}$
$\Rightarrow y^{\frac{1}{2}+\frac{1}{2}} = \frac{273}{7} \Rightarrow y = 39$
Clearly, $x \geq y$

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- **ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 151
ఎస్ 5 గ్రేడ్ పోస్టులు
ఫోర్‌మన్
విభాగం: ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40
అర్హత: 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి
విభాగం: ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35
అర్హత: ఫస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెం టేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి
జూనియర్ కెమిస్ట్ **ఖాళీలు:** 12
అర్హత: 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి
జూనియర్ సూపరింటెండెంట్
విభాగం: అఫీషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరేచర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లీష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
ఎస్ 3 గ్రేడ్ పోస్టులు
అసిస్టెంట్
విభాగం: స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్
అకౌంట్స్ అసిస్టెంట్ **ఖాళీలు:** 24
అర్హత: 55 శాతం మార్కులతో బికాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
మార్కెటింగ్ అసిస్టెంట్ **ఖాళీలు:** 20
అర్హత: 55 శాతం మార్కులతో బిబిఎ/ బిబిఎస్/ బిబిఎం/ బిఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటొమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
అర్హత: బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1
వెబ్‌సైట్: www.manage.gov.in

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'


కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహార్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహార్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెస్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జిఎస్ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, కౌష్‌బీర్ కౌర్ - అథ్లెటిక్స్, అరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్రాం దేబేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజరా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హాకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్సలెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి

ఫైబర్ సిమెంట్ బోర్డులు



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్జ్ పొడి, ఇసుక, కొన్ని



రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● ధృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లైఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్టులాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసక ● సిలికా పొడి ● రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లును టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 244 సెం.మీ)

పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

విద్యార్థుల ప్రగతికి 'నవోదయ' దోహదం

● మద్దిరాలలో నవోదయ ప్రాంతీయ స్థాయి కబడ్డీ పోటీలు

● ప్రారంభించిన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ అప్పలనాయుడు



చిలకలూరిపేట టౌన్: విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి జవహర్ నవోదయ విద్యాలయాలు దోహదపడుతున్నాయని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్. అప్పలనాయుడు అన్నారు. చిలకలూరిపేట మండలం మద్దిరాలలోని జవహర్ నవోదయ విద్యాలయలో దక్షిణ భారతదేశ నవోదయ విద్యాలయాల సమితి హైదరాబాద్ ప్రాంతీయస్థాయి కబడ్డీ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత విద్యావిధానంలో మార్కులకే ప్రాధాన్యం ఇవ్వకుండా అన్నిరంగాల్లో రాణించాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో సమైక్యతాభావం, పోటీతత్వం, నాయకత్వ లక్షణాలు, శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదపడతాయన్నారు. ప్రాంతీయస్థాయి కబడ్డీ పోటీల పరిశీలకులు తూర్పుగోదావరి జవహర్ నవోదయ విద్యాలయ-2 ప్రిన్సిపల్ గుణశేఖర్ మాట్లాడుతూ తమిళనాడులో గ్రామీణక్రీడగా ప్రారంభమైన కబడ్డీ నేడు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. విద్యాలయ ప్రిన్సిపల్ ఎన్‌వీడీ విజయకుమారి మాట్లాడుతూ ప్రతిభ గల గ్రామీణ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా కేంద్రప్రభుత్వం నవోదయ విద్యాలయాలను స్థాపించిందన్నారు. ఇక్కడ చదివిన పూర్వ విద్యార్థులు వీరరాఘవరావు, లయ, విజయజోత్స్నలు ఐఏఎస్ సాధించిన ఘనత మద్దిరాల నవోదయ విద్యాలయకు దక్కుతుందన్నారు. వైస్ ప్రిన్సిపల్ ఎన్.వీరరాఘవయ్య, అధ్యాపకులు ఎం.లక్ష్మణరావు, కె.సైనా తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా కబడ్డీ పోటీలు..

ఈ నెల 28 వరకు జరగనున్న కబడ్డీ, విద్యా ప్రదర్శన పోటీలకు హైదరాబాద్ రీజియన్ పరిధిలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, కేరళ రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరి, అండమాన్ నికోబార్, లక్షదీప్, యానాం కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 900 మంది విద్యార్థులు ఇక్కడకు వచ్చారు. మొదటి రోజు కబడ్డీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. అండర్- 19 బాలుర విభాగంలో బీజ్‌పూర్ జట్టుపై మాండ్యా జట్టు, షిమోగా జట్టుపై కర్నూలు జట్టు విజయం సాధించాయి. అండర్ 17 బాలుర విభాగంలో షిమోగా జట్టుపై బీజపూర్ జట్టు విజయం సాధించింది. అండర్ 14 బాలుర విభాగంలో శ్రీకాకుళం జట్టుపై మాండ్య జట్టు, బీజపూర్ జట్టుపై కర్నూల్ జట్టు గెలుపొందాయి. ఆదివారం రీజనల్ విద్యాప్రదర్శన పోటీలను విశ్రాంత ప్రిన్సిపల్ సి.ప్రభాకరరెడ్డి ప్రారంభించనున్నారు.



కబడ్డీలో హోరాహోరీగా తలపడుతున్న జట్లు, మాట్లాడుతున్న వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ అప్పలనాయుడు

అట్టహాసంగా ప్రారంభమైన ఎద్దుల బండలాగుడు పోటీలు

● పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు ● రెండు పళ్ల విభాగం విజేతగా ప్రత్తిపాడు ఎడ్ల జత

ప్రత్తిపాడు : నందమూరి తారక రామారావు మెమోరియల్ రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బండలాగుడు పోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఏటా ప్రత్తిపాడులో వినాయక చవితి రోజున ఈ పోటీలను ప్రారంభిస్తారు. వారం రోజుల పాటు జరగనున్న పోటీలను స్థానిక ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు ప్రారంభించారు. తొలిరోజు రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన 15 ఎద్దుల జతలు పోటీల్లో నిలిచాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రావెల మాట్లాడుతూ రాష్ట్రంలో ఎద్దుల బండలాగుడు పోటీలకు మొదలుపెట్టిన ఘనత ప్రత్తిపాడుకే దక్కుతుందన్నారు. జాతి పశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో జీడీసీసీబీ వైస్ చైర్మన్ కుర్రి సుబ్బారెడ్డి, జడ్పీటీసీ దక్కుమళ్ల భాగ్యారావు, టీడీపీ మండల అధ్యక్షుడు గింజుపల్లి శివరామప్రసాద్, వెంటేశ్వరవరావు, కాసు పెంటారెడ్డి, కారసాల విజయబాబు, నిర్వాహకులు కాకాని సురేష్ బాబు, పమిడి అంజియ్య రైతులు పాల్గొన్నారు.





ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రావెల, బండలాగుతున్న ఎద్దుల జత

రెండు పళ్ల విభాగం విజేత ప్రత్తిపాడు..

రెండు పళ్ల విభాగం పోటీలలో ప్రత్తిపాడుకు చెందిన పమిడి అంజయ్య చౌదరి ఎద్దులు 3612.1 అడుగులు లాగి విజేతగా నిలిచాయి. ప్రకాశం జిల్లా కురిచేడు మండలం పొట్లపాడు గ్రామానికి చెందిన నుసుం గోవిందరెడ్డి ఎద్దులు 3,600 అడుగులతో ద్వితీయ, పొట్లపాడుకే చెందిన నుసుం భైపురెడ్డి ఎద్దులు తృతీయ, మేడికొండూరు మండలం పాలపాడుకి కనగాల అచ్చియ్య ఎడ్ల జత నాలుగు, ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం గంగన్నపాలేనికి చెందిన చెందిన ఉమ్మారెడ్డి వెంకటేశ్వరమ్మ ఎడ్ల జత ఐదో స్థానంలో నిలిచాయి. విజేతలు గా నిలిచిన ఎడ్ల జతల యజమానులకు శనివారం బహుమతులు అందజేశారు.

పింఛన్ల పంపిణీలో గోల్‌మాల్

● సంబంధం లేని వ్యక్తి ద్వారా పింఛన్లు పంపిణీ చేయిస్తున్న వెలుగు సీసీ చిన్నమ్మాయి

● జూన్, జూలై నెలలకు ఎగ్గొట్టిన వైనం ● ఇచ్చినట్లు పింఛను పుస్తకాల్లో నమోదు

అచ్చంపేట: పింఛన్ల పంపిణీలో చేతివాటం చూపిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పింఛన్లు పంపిణీ చేయాల్సిన ఉద్యోగిని నిర్వాకంతో వృద్ధుల పింఛన్లు పక్కదారి పట్టాయి. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని కొత్తపల్లిలో 170 మంది పింఛనుదారులు ఉన్నారు. ప్రతి నెలా లక్షా 19 వేల 500 రూపాయలు పింఛన్లుగా పొందుతున్నారు. గ్రామంలో పింఛన్లు పంపిణీ చేయాల్సిన వెలుగు సీసీ చిన్నమ్మాయి సంబంధం లేని ఒక వ్యక్తి ద్వారా పింఛన్లు పంపిణీ చేయిస్తోందని, జూన్, జూలై నెలల్లో కొందరు వృద్ధులకు పింఛన్లు ఇవ్వకుండా ఇచ్చినట్లు రికార్డుల్లో నమోదు చేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామానికి చెందిన లక్కిరెడ్డి అక్కమ్మ అనే వృద్ధురాలికి జూన్, జూలై నెలల్లో పింఛన్ ఇవ్వకుండా రికార్డుల్లో మాత్రం ఇచ్చినట్లు నమోదు చేశారు. వేలిముద్రలు పడటంలేదంటూ పింఛన్ పుస్తకాలు ఇంటికి తీసుకెళుతుంటారని, ఇచ్చినట్లు నమోదు చేసుకొని వచ్చి 3 నెలలు ఇవ్వాల్సిన వారికి ఒక నెల మాత్రమే ఇవ్వటం, మిగిలినవి తర్వాత వస్తాయంటూ దాటవేస్తున్నట్లు సమాచారం. గ్రామంలో సుమారు 10 మందికిపైగా జూన్, జూలై నెలల్లో పింఛన్లు అందనివారు ఉన్నారు. అంతకుముందు నుంచి అదే వ్యక్తి పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపడితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.



పింఛన్ అందలేదని పుస్తకం చూపుతున్న లక్కిరెడ్డి అక్కమ్మ

శ్రమిస్తే విజయం తథ్యం

● లయోలా విద్యాసంస్థల సుపీరియర్ ఫాదర్ ఆరోగ్యస్వామి

● ఆంధ్ర, తెలంగాణ వాలీబాల్ పోటీలు ఘనంగా ప్రారంభం





క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఫాదర్ ఆరోగ్యస్వామి, తలపడుతున్న జట్లు

గుంటూరు (క్రీడలు): నిరంతర శ్రమతో విజయం తథ్యమని కరీంనగర్ లయోలా విద్యాసంస్థల సుపీరియర్ రెవరెండ్ ఫాదర్ ఆరోగ్యస్వామి అన్నారు. నల్లపాడులోని లయోలా పబ్లిక్ స్కూల్ ఆవరణలో శనివారం 26వ ఆంధ్ర, తెలంగాణ సమైఖ్య ఐసీఎస్ఈ, ఐఎస్సీ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆరోగ్యస్వామి మాట్లాడుతూ క్రీడాకారులు ఒలంపిక్స్‌లో పాల్గొని సత్తా చాటిన జెస్సీ ఒవెన్స్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ప్రత్యేక అతిథి అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఏ.రమణారావు మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణ, నిబద్ధత, త్యాగపూరిత మనస్థత్వం కలిగి ఉండాలన్నారు. లయోలా పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ యు.ఆంటోని మాట్లాడుతూ పోటీలకు ఇరు రాష్ట్రాల నుంచి 30 జట్లు పాల్గొన్నాయని, పోటీలు తమ పాఠశాలలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీత రమణారావు, అర్జున అవార్డు గ్రహీత భారత వాలీబాల్ మాజీ కెప్టెన్ జాగర్లమూడి సింగారావులను స్కూలు యాజమాన్యం ఘనంగా సత్కరించింది. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఫాదర్ ఆండ్రూస్, వివిధ జిలాల్ల నుంచి వచ్చిన కోచ్ మేనేజర్స్, లయోలా స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

తొలి రోజు ఆటల పోటీల ఫలితాలు..

జూనియర్స్ విభాగంలో లిటిల్ ఫ్లవర్ కడపపై సెంట్ మేరీస్ కావలి, సెంట్ జోసెఫ్స్ గుంటూరుపై హెచ్‌పీఎస్ హబ్సీగూడ గెలుపొందాయి. ఫ్యూచర్ కిడ్స్ హైదరాబాద్‌పై ఫ్యూచర్ కిడ్స్ రాజమండ్రి గెలుపొందింది. లయోలా పబ్లిక్ స్కూల్ గుంటూరు, హెచ్‌పీఎస్ కడపపై విజయం సాధించింది.

సీనియర్ విభాగంలో..

సీనియర్ వాలీబాల్ పోటీల్లో షేర్ ఉడ్ పబ్లిక్ స్కూల్‌పై హెచ్‌పీఎస్ బేగంపేట, ఫ్యూచర్ కిడ్స్ రాజమండ్రిపై ఎస్‌డీఏ నూజివీడు జట్లు గెలుపొందాయి.సెంట్ జోసఫ్ కింగ్ కోఠిపై హెరిటేజ్‌వ్యాలీ జట్టు, జాన్సన్ గ్రామర్ స్కూల్‌పై సుజాత పబ్లిక్ స్కూల్ జట్లు గెలుపొందాయి. ఈ పోటీలు ఫ్లడ్ లైట్స్‌లో నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ కార్యదర్శి ఫాదర్ ఆంటోని తెలిపారు.

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

● వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ రావూరి వీరరాఘవయ్య



మాట్లాడుతున్నడాక్టర్ రావూరి వీరరాఘవయ్య

బాపట్ల : విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ స్టడీస్ డాక్టర్ రావూరి వీరరాఘవయ్య అన్నారు. బాపట్ల వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎ.మణి అధ్యక్షత వహించగా వీరరాఘవయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో రాబోయే తరానికి స్ఫూర్తిగా ఉండాలన్నారు. యూనివర్సిటీ అగ్రికల్చర్ డీన్ డాక్టర్ తాతినేని రమేష్‌బాబు మాట్లాడుతూ చదవుతోపాటు క్రీడలలో కూడా రాణించాలన్నారు. డీన్ ఆఫ్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ డాక్టర్ డి.భాస్కరరావు మాట్లాడుతూ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆచార్యులు టి.శ్రీనివాస్, డాక్టర్ జి.రవిబాబు, డాక్టర్ ఎం.మాధవ, బి.హరిబాబు, కేవీఎస్.రామిరెడ్డి, జి.గణేష్‌బాబు, కె.ఎన్.రాజ్‌కుమార్, ఎల్.ఏడుకొండలు, వినోద్, లావణ్య, అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన..

వ్యవసాయ కళాశాలలో రూ.66 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను యూనివర్సిటీ ప్రతినిధుల బృందం ఇంజినీరింగ్ అధికారులతో కలసి శనివారం పరిశీలించింది. రూ.7 కోట్లతో వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో, రూ.7 కోట్లతో ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాలలో చేపట్టిన పనులను కూడా పరిశీలించి సూచనలు చేశారు. యూనివర్సిటీ వ్యవసాయ డీన్ డాక్టర్ తాతినేని రమేష్‌బాబు, డాక్టర్ టి.శ్రీనివాసరావు, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పీఆర్కే ప్రసాద్, డాక్టర్ జె.దయాల్‌బాబు, డాక్టర్ వెంకట్రావు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపును అడ్డుకున్న లెనిన్‌నగర్ వాసులు

పిడుగురాళ్ల టౌన్: ఆక్రమణలు తొలగించొద్దు.. మా స్థలాలను మాకే ఇవ్వండి.. మీరేమీ ఇళ్లు కట్టించొద్దంటూ కొందరు మహిళలు శనివారం లెనిన్‌నగర్‌లో ఆక్రమణల తొలగింపును అడ్డుకున్నారు. స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఖాళీస్థలాల్లో కొందరు తాత్కాలిక నివాసాలు, మరికొందరు రాళ్లగోడ కట్టి ఆక్రమించుకున్నారు. మరికొద్ది రోజుల్లో ప్రభుత్వం చేపట్టే ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు భూమి పూజ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాలిచ్చిన నేపథ్యంలో అధికారులు ఆ స్థలాల్లో ఉన్న ఆక్రమణలు తొలగించేందుకు శనివారం ఎక్స్‌కవేటర్‌తో వెళ్లగా స్థానిక మహిళలు అడ్డుకున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి అధికారులు తీసుకెళ్లగా, వారికి ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద ఇళ్లు కట్టించి ఇస్తున్నట్టు తెలపమని అధికారులు సూచించారు.

సేవా కార్యక్రమాల్లో పాల్గొనండి

- స్థానిక నేతలకు మాజీ గవర్నర్ రోశయ్య సూచన

కారంపూడి: వినాయక చవితి నిమజ్జన కార్యక్రమాలకు ఆహ్వానించేందుకు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు భవిరిశెట్టి రామారావు ఆధ్వర్యంలో సభ్యులు హైదరాబాద్ వెళ్లి శనివారం మాజీ గవర్నర్ రోశయ్యను కలిశారు. దుశ్శాలువతో సన్మానించి, ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన పేదలకు సేవ చేయడానికే ఎక్కువ సమయాన్ని కేటాయించాలని తమకి సూచించారని రామారావు తెలిపారు. రోశయ్యను కలిసిన వారిలో వాసవీ క్లబ్ డిప్యూటీ గవర్నర్ ముచ్చర్ల రాంబాబు, వెలుగూరి శ్రీనివాసరావు, ఆర్యవైశ్యసంఘ ఉపాధ్యక్షులు కొలిశెట్టి మల్లికార్జునరావు, ఆర్యవైశ్య సంఘ అధికార ప్రతినిధి కొత్త వెంకట్రామయ్య, ఆహ్వాన కమిటీ సంఘ అధ్యక్షుడు గుండా రామాంజనేయులు, తదితరులున్నారు.


రోశయ్యను హైదరాబాద్‌లో కలిసిన కారంపూడి ఆర్యవైశ్య సంఘ నేతలు

ఆర్టీసీ డిపోలో కార్గో సర్వీసులు


డీఎం అబ్దుల్ సలాం

పిడుగురాళ్ల టౌన్: ఆర్టీసీ డిపోలో ఇప్పటి వరకు కొనసాగుతున్న ఏఎన్ఎల్ పార్శిల్ సర్వీసుల ఒప్పందాలు ముగిశాయని మేనేజర్ ఎస్కే అబ్దుల్ సలాం తెలిపారు. శనివారం డిపోలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇకపై డిపోలో ఆర్టీసీ కార్గోపార్శిల్, కొరియర్ సర్వీసులు మాత్రమే కొనసాగుతాయని రీజనల్ మేనేజర్ జ్ఞానంగారి శ్రీహరి ఆదేశాలిచ్చినట్టు తెలిపారు. ప్రతి ఆర్టీసీ డిపోలో ఈ సేవలు కొనసాగుతాయని, చార్జీల వివరాలు వెల్లడించారు. కొరియర్ సర్వీసులు వంద గ్రాములకు రాష్ట్రం లోపల రూ.20, బయట రాష్ట్రాలకు రూ.25, వంద నుంచి 500 గ్రాముల వరకు రాష్ట్రంలో రూ.30, బయట రాష్ట్రాలకు రూ.35, 500 నుంచి 1000 గ్రాముల లోపు రాష్ట్రంలో రూ.60లు, బయట రాష్ట్రాలకు రూ.70లు పార్శిల్ సర్వీసులు 50 కిలోమీటర్లలోపు రూ.30లు, 51నుండి 100కిలోమీటర్లకు రూ.35లు, 101 నుండి 150 లోపు రూ.40లు, 151నుండి 200 కిలోమీటర్ల వరకు రూ.55లు, 250నుండి 300ల కిలోమీటర్ల వరకు రూ.80లు ఉంటుందని సలాం వివరించారు.

ఆకతాయిల ఆటకట్టించండి..

● పోలీస్ స్టేషన్‌కు తరలివచ్చిన నడికూడి దుర్గాభవాని కాలనీవాసులు


దాచేపల్లి పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్న దుర్గాభవానీ కాలనీవాసులు

దాచేపల్లి: బాలికలను తాకేందుకు ప్రయత్నిస్తూ, అల్లరి చేస్తున్న ఆకతాయిల ఆటలు కట్టించాలని కోరుతూ నడికూడి శివారు ప్రాంతమైన దుర్గాభవాని కాలనీ వాసులు శనివారం పోలీస్‌స్టేషన్‌కు తరలివచ్చారు. దుర్గాభవానీ కాలనీలో సుమారు 50 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. వీరంతా బడుగు, బలహీన వర్గాలకు చెందినవారు, రోజు కూలీలే ఎక్కువ. పగలంతా పనులకు వెళ్లి సాయంత్రానికి ఇళ్లకు చేరుకుంటారు. ఇంట్లో ఉన్న పసిపిల్లలకు తోడుగా బాలికలను ఉంచి పనులకు వెళ్తుంటారు. పసిపిల్లలకు తినుబండారాలు తెచ్చేందుకు చిల్లరకొట్టుకు వెళ్లే మార్గంలో కాలనీకి చెందిన కొందరు యువకులు ఆ బాలికలపై దౌర్జన్యం చేయడం, తాకడం చేస్తున్నారని బాధిత తల్లిదండ్రులు విలేకరుల వద్ద వాపోయారు. రెండు, మూడు నెలల క్రితం ఇలాగే జరిగితే వారి కుటుంబ పెద్దలకు చెప్పి వివాదం లేకుండా సర్దుబాటు జరిగిందని, కానీ వారి ప్రవర్తనలో మార్పు రాలేదని తెలిపారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వచ్చినట్టు చెప్పారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలి : ఏడీఏ

బెల్లంకొండ: ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించినట్లు క్రోసూరు ఏడీఏ అమలకుమారి పేర్కొన్నారు. శనివారం బెల్లంకొండ మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన క్రోసూరు ఏడీఏ మాట్లాడుతూ, రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల ప్రకారం పంటలు వేసుకుంటే తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చన్నారు. అనంతరం పత్తిపొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ ఏవో పాపకుమారి, ఏఈవో రామ్మోహన్, వెన్నా సీతారామిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.


పత్తి రైతులకు సూచనలు ఇస్తున్న క్రోసూరు ఏడీఏ అమలకుమారి

రానున్న ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి : జంగా, కాసు

దాచేపల్లి: వైసీపీ కార్యకర్తలు రానున్న ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని కాసు మహేశ్‌రెడ్డి, జంగా కృష్ణమూర్తి అన్నారు.


దాచేపల్లి సభలో పాల్గొన్న కాసు, జంగా, ఇతర వైసీపీ నాయకులు

వారు దాచేపల్లిలో జరిగిన నవరత్నాలు సభకు హాజరయ్యారు. శనివారం విజయభాస్కర్ కల్యాణ మండపంలో నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మహేష్‌రెడ్డి మాట్లాడుతూ, వైసీపీ కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. గ్రామల్లోని బూత్ కమిటీల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్ర నాయకుడు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు షేక్ జాకీర్‌హుస్సేన్, జడ్పీటీసీలు ప్రకాష్‌రెడ్డి, వీరభద్రుని రామిరెడ్డి, రేపాల శ్రీనివాస్, కెవి, అంబటి శేషగిరిరావు, వేముల శ్రీహరి, నడికూడి సర్పంచ్ బుర్రి విజయకుమార్‌రెడ్డి, మందపాటి రమేష్‌రెడ్డి, నెల్లూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'పులిచింతల బాధితులకు న్యాయం చేసింది టీడీపీనే'

మాచవరం: జిల్లాలో ఎక్కడా లేని విధంగా గురజాల నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను చూసి వైసీపీ నాయకులకు మతిభ్రమించి మాట్లాడుతున్నారని టీడీపీ మండల నాయకులు ఆరోపించారు. శనివారం మండలంలోని గోవిందాపురంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఇటీవల గురజాల నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కాసు మహేష్‌రెడ్డి గోవిందాపురాన్ని సందర్శించి, పులిచింతల బాధితులకు న్యాయం చేయలేదంటూ మాట్లాడడమే కాకుండా గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుపై లేనిపోని ఆరోపణలు చేశారంటూ వారు ఆరోపించారు. ఆయనకు అలా మాట్లాడే అర్హత ఉందో లేదో ఒక్కసారి ప్రశ్నించుకోవాలని సూచించారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుతో మాట్లాడి ఒన్‌టైం సెటిల్‌మెంట్ పథకం కింద ఒక్కొక్క కుటుంబానికి రూ.10లక్షలు అందజేసిన విషయాన్ని వారు గుర్తుంచుకోవాలన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి సహకరించాల్సిందిపోయి లేనిపోని ఆరోపణలు చేస్తూ, ఆటంకం కలిగిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లోకి ప్రవేశించి లేనిపోని స్టేట్‌మెంట్లు ఇస్తూ ప్రజలను పక్కదారి పట్టించవద్దని సూచించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకే ప్రజల మద్దతు ఉంటుందని వారు పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ ఘన విజయం సాధించబోతోందన్నారు. సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ జీవీఆర్ చౌదరి, అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డు మాజీ వైస్‌చైర్మన్ వెంకట్రావు, ఎం.మల్లయ్య, డి.వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డు డైరెక్టర్ యలమందానాయక్, గంగిరెడ్డిపాలెం ఎంపీటీసీ బుల్లిబాబు తదితరులున్నారు.


గోవిందాపురంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ మండల నాయకులు

భూ సమస్యలపై అర్జీలివ్వండి : తహసీల్దార్

బెల్లంకొండ: బెల్లంకొండలో శనివారం ఉదయం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తహసీల్దారు పూర్ణచంద్రరావు హాజరై మాట్లాడుతూ రైతులు సమస్యలు ఏమైనా ఉంటే అర్జీల రూపంలో రెవెన్యూ అధికారులకు అందించాలని సూచించారు. అర్జీలను పరిశీలించి, విచారణ జరిపి, పరిష్కరిస్తామని తెలిపారు. చుక్కల భూముల రైతులు అర్జీలు పెట్టుకోవచ్చునని సూచించారు. ఈకార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పీఎస్ఎస్‌కె మస్తాన్‌షరీఫ్, ఇన్‌చార్జి సర్పంచ్ సయ్యద్ జానీ, రెవెన్యూ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9908622915

ఓం హేరంబరాయ నమః

◆ వివిధ ప్రాంతాల్లో ఘనంగా చవితి వేడుకలు ◆ లడ్డూల వేలం ◆ గణపతి నిమజ్జనాలు

పిడుగురాళ్ల టౌన్: వినాయక చవితి వేడుకలు పట్టణంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కన్యకాపరమేశ్వరి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడికి కమిషనర్ శివరామిరెడ్డి, చైర్‌పర్సన్ హైమావతి, కట్టమూరి శంకరరావు, జూలకంటి సుబ్రహ్మణ్యం, పాండురంగ శ్రీను తదితరులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గుంటూరు బస్టాండ్, ఆంధ్రాబ్యాంక్ సెంటర్లలోని విగ్రహాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. బ్రహ్మంగారి గుడివద్ద తారకరామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 8 అడుగుల వినాయక విగ్రహం వద్ద జరిగిన పూజా కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్‌చైర్మన్ అద్దంకి రత్నాకరరావు, దియ్యా రామకృష్ణ, కొమ్మినేని రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. సినిమాహాలు సెంటర్‌లో రెడ్డి యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఉన్నం హాస్పటల్, పల్నాడు హాస్పటల్ వద్ద వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. చింతలపూడి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల, జూలకల్లు, మోర్జంపాడు, దాచేపల్లి ప్రాంతాల్లో శుక్రవారం కాలుష్యరహిత మట్టి వినాయక విగ్రహాలను డాక్టర్ అశోక్ ఉచితంగా అందజేశారు. వికాస్ హైస్కూల్, బ్రహ్మంగారి గుడివద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల వద్ద శనివారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గుత్తికొండ, జూలకల్లు, జానపాడు గ్రామాలల్లో వీధి వీధిన వినాయక విగ్రహాలు ఏర్పాటయ్యాయి.



పిడుగురాళ్ల కన్యకాపరమేశ్వరి దేవాలయంలో వినాయకుడి పూజలో పాల్గొన్న కమిషనర్ శివరామిరెడ్డి, భవనాశి యల్లారావు తదితరులు

మాచవరం: మండలంలోని అన్ని గ్రామాల్లో చవితి వేడుకలు జరుపుకున్నారు. మాచవరం వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయం వద్ద హిందూముస్లింలు కలసి ఈ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పలు గ్రామాల్లో శనివారం గణేష్ నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి. పిన్నెల్లి, మాచవరం, గంగిరెడ్డిపాలెం, మోర్జంపాడు, తదితర గ్రామాల విగ్రహాలను గోవిందాపురం కృష్ణానది సమీపంలో నిమజ్జనం చేశారు. మాచవరం ఎస్‌ఐ జగదీష్ తమ సిబ్బందితో ముందస్తుగా శనివారం ఉదయం నుంచే కృష్ణానది బల్లకట్టు వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.



పట్టణంలోని మూడో వార్డులో బాలగణేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో వినాయకచవితి వేడుకలు ఘనంగా జరిగాయి. రెండో రోజు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వార్డు కౌన్సిలర్ కొక్కెర కొండలు హాజరై, మొదట విఘ్నేశ్వరుడిని పూజించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 2వేల మంది భక్తులు పాల్గొన్నారు. ఈ వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు సహకరించిన కొండలుకు బాలగణేష్ మిత్రమండలి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. **(పిడుగురాళ్లరూరల్)**



దాచేపల్లిలో విద్యార్థులకు మట్టి వినాయకులను అందజేస్తున్న తంగెళ్ల శ్రీను తదితరులు

రూ.45వేలు పలికిన వినాయకుడి లడ్డు:

మాచవరంలోని శ్రీవాసవీ కల్యాణ మండపంలో నిర్వహించిన లడ్డూని వేలం వేయగా, రూ.45వేలు పలికింది. గ్రామానికి చెందిన చిట్టిప్రోలు రమేష్ దానిని కైవసం చేసుకున్నాడు. దళితవాడ లడ్డూని మద్దు హనుమంతరావు రూ.7,400లకు, ఆటోయూనియన్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించిన లడ్డూని పొప్పవరపు గోపి, వెంకట్రావు రూ.6,500లకు పాడుకున్నారు.

కారంపూడి: మండలంలోని గణపతి నవరాత్రులు ప్రారంభమయ్యాయి. అన్ని ప్రధాన వీధుల్లో చవితి పందిళ్లు వేసి, విగ్రహాలను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా గాంధీ బొమ్మ సెంటర్‌లోని ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో పంచలోహ ప్రతిమను పెట్టారు. వాసవి ఆలయ ప్రధాన అర్చకుడు సాగి మణికంఠశాస్త్రి చవితి పూజలను నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ మండల, పట్టణ, యువజన సంఘ కమిటీల సభ్యులు పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు. అంకాళమ్మ గుడి సెంటర్‌లో శ్రీకృష్ణదేవరాయ కాపుసంఘం ఆధ్వర్యంలో చవితి ఉత్సవాలను నిర్వహించారు. సొసైటీ డైరెక్టర్ బొమ్మిన అల్లయ్య, ఎంపీటీసీ బొమ్మిన సావిత్రి, తదితర కాపుసంఘ నేతలు పాల్గొన్నారు. ఆటోనగర్ సెంటర్, బాలచంద్రానగర్ వద్ద ఏర్పాటు చేసిన పందిళ్లలో బొట్లగుంట రామారావు, కోక విక్రం, వంటేరు ఏడుకొండలు, ముత్యాల శ్రీరాంమూర్తి, షేక్ జమాల్ సాహెబ్, పంగులూరి వెంకటేశ్వర్లు, మన్నెం కొండ, కోనేటి నర్సయ్యనాయుడు పూజల్లో పాల్గొన్నారు. చింతపల్లి, వేపకంపల్లి, పెదకొదమగుండ్ల, ఒప్పిచర్ల తదితర గ్రామాల్లో వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



కారంపూడి అంకాళమ్మ గుడివద్ద, గాంధీబొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు, మధ్యలో పంచలోహ విగ్రహం

రాజుపాలెం: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయకచవితి పండుగను నిర్వాహకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. రాజుపాలెం కోదండరామస్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరస్వామి వద్ద జడ్పీటీసీ మర్రి వెంకట్రామిరెడ్డి పూజలు చేశారు. శ్రీవైష్ణవ సంఘం యువత ఏర్పాటు చేసిన విగ్రహానికి గజమాలను, వివిధ ఆలయాల్లో ఏర్పాటు చేసిన ఐదు విగ్రహాలకు ఆయన పూలమాలలను తయారు చేయించి, స్వామికి సమర్పించారు. గణపవరం, బలిజేపల్లి, ఇనిమెట్ల, నెమలిపురి, కోటనెమలిపురి, అనుపాలెం, తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద విద్యుత్ కాంతులు విరజిమ్మాయి. కొన్ని గ్రామాల్లో అన్నదానం, తీర్థప్రసాదాల పంపిణీ జరిగింది.




రాజుపాలెంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరస్వామి విగ్రహానికిప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న జడ్పీటీసీ మర్రి వెంకట్రామిరెడ్డి, తదితరులు

దాచేపల్లి: పర్యావరణ కాలుష్యం లేని బొమ్మలతోనే పూజలు చేద్దాం.. ప్రకృతి సంపదను కాపాడుకుందామని పల్నాడు హాస్పిటల్ వైద్య సిబ్బంది ప్రజలను కోరారు. శుక్రవారం నారాయణపురంలో పల్నాడు హాస్పటల్, చింతలపూడి చార్టిబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు శ్రీనివాసరావు, వైద్యుడు ఆశోక్‌కుమార్ భక్తులకు 1,500 బొమ్మలను పంపిణీ చేశారు. అభ్యుదయవాది కురాకుల దిలీప్ కుమార్ సహకరించారు.

పదేళ్లుగా మట్టి బొమ్మల పంపిణిలో

తంగెళ్ల: ఫ్రెండ్స్ ట్రూ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తంగెళ్ల శ్రీనివాసరావు పదేళ్లుగా మట్టి వినాయకులను ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. వీటివల్ల విగ్రహాల తయారీదారులకు జీవనం లభిస్తుందని ఆయన అన్నారు. స్వచ్ఛంద సేవాసంస్థలు, ప్రజా సంఘాలు, దేవాలయాల అభివృద్ధి కమిటీ సభ్యులు మట్టి బొమ్మలను ప్రోత్సహించాలని కోరారు. దాచేపల్లి పవన్ కల్యాణ్ యూత్, జనసేన యూత్ ఆధ్వర్యంలో గాంధీబొమ్మ సెంటర్‌లో యర్రమోతు ప్రసాదరావు పర్యవేక్షణలో వెయ్యి మట్టి బొమ్మలను పంపణీ చేశారు. తంగెడలో బీరవల్లి బ్రదర్స్, బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో 300 బొమ్మలను విద్యార్థులకు అందించారు. కేసానుపల్లిలో దుగ్గరాజు బ్రదర్స్ ఆధ్వర్యంలో 200 బొమ్మలను పంపిణీ చేశారు.

బెల్లంకొండ: మండలంలోని పలుగ్రామాల్లో వినాయక చవితి వేడుకలను వైభవంగా నిర్వహించారు. శనివారం ఉదయం వి గ్రహాల వద్ద ప్రత్యేక పూజలు ںనిర్వహించారు. బెల్లంకొండలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పీఎస్‌కె మస్తాన్‌షరీఫ్, బెల్లంకొండ ఇన్‌చార్జి సర్పంచ్ సయ్యద్ జాని, యాదవ బజారులో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. చవితి సందర్భంగా విగ్రహాల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించారు. సాయంత్రం మండల కేంద్రమైన బెల్లంకొండ, వన్నాయపాలెం, వెంకటాయపాలెం తదితర గ్రామాల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. డప్పు వాయిద్యాలతో, బాణసంచాతో ఘనంగా వీడ్కోలు పలికారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్‌ఐ శ్రీనివాసరావు బందోబస్తు ఏర్పాటుచేశారు. నిమజ్జనానికి వెళ్లే ఒక్కొక్క విగ్రహానికి ఒక కానిస్టేబుల్‌ను నియమించినట్లు ఆయన తెలిపారు.



బెల్లంకొండలో నిమజ్జనానికి తరలివెళ్తున్న వినాయకుడి విగ్రహం

విద్యార్థులకు స్కాలర్ షిప్, నోట్‌పుస్తకాల పంపిణీ

● కర్పూరపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్‌ఐకి సన్మానం

మాచవరం: పిడుగురాళ్లకు చెందిన కర్పూరపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు స్కాలర్‌షిప్, నోట్ పుస్తకాలు పంపిణీ చాశారు. మాచవరం ఎస్‌ఐ జగదీష్ ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవంనాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి అయ్యన్నపాత్రుడు నుంచి ఉత్తమసేవా ప్రశంసాపత్రం అందుకున్న నేపథ్యంలో ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్లు ఆయన్ని పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఇద్దరికి స్కాలర్‌షిప్‌లు, 15మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జయశంకరప్రసాద్, టి.కాశీవిశ్వనాథగౌడ్, బాబురావు, వై.కొండలు, రమణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



కర్పూరపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీచేస్తున్న ఎస్‌ఐ, సభ్యులు

హెచ్‌ఎం కోటేశ్వరి దంపతులకు సత్కారం

మండలంలోని కాకానివారి పాలెం గ్రామ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఎన్.కోటేశ్వరి అచ్చంపేటకు బదిలీ అయిన సందర్భంగా శనివారం ఆ దంపతులను పాఠశాల ఆవరణలో దుశ్శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాస్తి గంగారావు, సర్పంచ్ అంజలి, టీడీపీ సీనియర్ నాయకులు కె. సీతయ్య, ఆంజనేయులు, సీనియర్ ఉపాధ్యాయురాలు సుహాసిని, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **(కారంపూడి)**



దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పెంచన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

జిల్లాలో 35 శాతం అధిక వర్షపాతం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లాలో శనివారం ఉదయం 8 గంటల వరకు 47 మండలాల్లో 15.2 మిల్లీమీటర్లు సగటు వర్షపాతం నమోదైంది. అధికంగా వినుకొండలో 56.4 మిల్లీమీటర్లు, తక్కువగా గురజాలలో 1.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. నెలాఖరు వరకు జిల్లాలో 152 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాలి. ఈ నెల 26 తేదీ ఉదయం 8 గంటల వరకు 131.5 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సివుండగా 176.8 మిల్లీ మీటర్లు కురిసి 35శాతం ఎక్కువగా ఉంది. కాకుమాను, గుంటూరు, తాడేపల్లి, దుగ్గిరాల, మాచవరం, తాడికొండ, తుళ్లూరు మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో అధికంగా శావల్యాపురంలో 137 శాతం, బొల్లాపల్లిలో 110, రొంపిచర్లలో 102 శాతం వర్షపాతం నమోదైంది. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 35 శాతం వర్షపాతం ఎక్కువగా నమోదైనట్లు అధికారులు తెలిపారు.

పారా మెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్

గుంటూరు (మెడికల్): జిల్లాలోని ప్రైవేటు పారామెడికల్ విద్యా సంస్థల్లో 2017-18 విద్యాసంవత్సరంలో వివిధ పారామెడికల్ కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యి దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆయన వివరించారు. పూర్తిచేసిన దరఖాస్తులను సెప్టెంబర్ ఐదో తేదీ సాయంత్రం ఐదు గంటల్లోపు డీఎంహెచ్‌వో కార్యాలయంలో అందజేయాలని డాక్టర్ రమేష్ తెలిపారు.

రేపు గుంటూరులో సర్పంచ్‌ల సమావేశం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: గుంటూరులో సర్పంచ్‌ల సంఘం సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్లు అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ కార్యదర్శి జాస్తి వీరాంజనేయులు తెలిపారు. గుంటూరు సీతారామ్‌నగర్ 2వ లైనులోని సర్పంచ్‌ల సంఘం జిల్లా కార్యాలయంలో జరిగే సమావేశానికి సంఘ జిల్లా అధ్యక్షుడు కాటూరి శ్రీనివాసరావు అధ్యక్షత వహిస్తారు. సర్పంచ్‌ల గౌరవ వేతనం విడుదల, 14వ ఆర్థిక సంఘం నిధుల ఖర్చుపై సమీక్ష, సీఆర్‌డీఏ పరిధిలోని గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడం, యూజీడీ చేస్తున్న పంచాయతీల్లో అభివృద్ధిపై సమీక్ష, ఇతర అంశాలను సమావేశంలో చర్చిస్తారని తెలిపారు.

దూరవిద్య ఎల్ఎల్ఎం పరీక్ష ఫలితాలు

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూరవిద్యా కేంద్రం పరిధిలో ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన ఎల్ఎల్ఎం పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు డిప్యూటీ రిజిస్ట్రార్ భవనం ఆంజనేయరెడ్డి తెలిపారు. రీవాల్యూయేషన్‌కు దరఖాస్తులను ప్రతి పేపరుకు రూ.960 వంతున సెప్టెంబరు 7 లోగా ఫీజు చెల్లించాలన్నారు. ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్ నుంచి పొందాలన్నారు.

మోహనరావుకు డాక్టరేట్ ప్రదానం

ఏఎన్‌యూ: వర్సిటీ సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగంలో పరిశోధన గ్రంథం సమర్పించిన కె.మోహనరావుకు వర్సిటీ పీహెచ్‌డీ ప్రదానం చేసినట్లు పరిశోధన విభాగపు కో ఆర్డినేటర్ ఆచార్య రత్నషీలా మణి తెలిపారు. పరిశోధనా పర్యవేక్షకుడిగా ఆ విభాగ సహాయ ఆచార్యుడు డాక్టర్ వంకాయలపాటి వెంకటేశ్వర్లు వ్యవహరించారన్నారు. ఇంప్లిమెంటేషన్ ఆఫ్ రైట్ టూ ఇన్‌ఫర్మేషన్ డెవలప్‌మెంట్ (అపార్డ్) శిక్షణ సంస్థ ఫ్యాకల్టీగా 15 సంవత్సరాలు పనిచేశారు. ప్రస్తుతం శ్రీశైలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో విద్యా, వైద్యరంగాల్లో జూనియర్ కన్సల్టెంట్‌గా నొబ్‌కాన్స్ కన్సల్టెన్సీ తరపున విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా విభాగ అధ్యాపకులు, పరిశోధకులు మోహనరావును అభినందించారు.

బెత్లహామ్ యాత్ర కోసం దరఖాస్తులు ఆహ్వానం

గుంటూరు(విద్య): క్రైస్తవ మతస్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పవిత్ర బెత్లహామ్ యాత్రకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి అషిరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎనిమిది రోజుల పాటు జరిగే ఈ యాత్ర విజయవాడ నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. యాత్రకు వెళ్లేవారికి రూ. 87,309 ఖర్చు అవుతుందని, ఈమొత్తం ప్రభుత్వం చెల్లిస్తుందని వెల్లడించారు. ఆసక్తి గల వారు క్రిస్టియన్ మైనార్టీ వెబ్‌సైట్‌లో పేర్లు నమోదుచేసుకోవాలని సూచించారు. వివరాల కోసం 0864-5274069లో సంప్రదించాలన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి

బ్రాయిలర్ బర్డ్	91.00,99.00,110.00
చికెన్ విత్ స్కిన్	176.00
చికెన్ స్కిన్‌లెస్	186.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	84.00
రిటైల్ లైవ్	99.00
విత్‌స్కిన్	139.00
స్కిన్‌లెస్	163.00

జిల్లాలో నేటి వాతావరణం

గుంటూరు : జిల్లాలో ఆదివారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 32 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 26 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 33-26, తెనాలి 32-26, మాచర్ల 31-24, బాపట్ల 32-27, నరసరావుపేట 32-26 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు : స్థానిక ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి ఆదివారం రాత్రి బయలుదేరు దూరప్రాంత సర్వీసుల సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం సెల్ నం: 9959061597కు సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00 - గుంటూరు - కేపీహెచ్‌బీ -గరుడ (ఏసీ)- 0, రాత్రి 10.50- గుంటూరు- కేపీహెచ్‌బీ- అమరావతి (ఏసీ)- 0, రాత్రి 10.15- గుంటూరు- కేపీహెచ్‌బీ -ఇంద్ర (ఏసీ)-0, రాత్రి 9.45- గుంటూరు- కేపీహెచ్‌బీ- ఇంద్ర(ఏసీ)-0, రాత్రి 8.30-గుంటూరు- చెన్నై- సూపర్ లగ్జరీ- 0 అని ఆర్ఎం తెలిపారు.

సాగర్‌లో 500.10 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ నీటిమట్టం శనివారం నాటికి 500.10 అడుగులు ఉంది. ఇది 115.46 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 619 క్యూసెక్కులు, మొత్తం ఔట్ ఫ్లో వాటర్‌గా 766 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 766 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటి మట్టం 782.58 అడుగులు ఉంది. ఇది 21.45 టీఎంసీలకు సమానం.

సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 4.76 టీఎంసీల నీరు నిల్వ వున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శేషారెడ్డి తెలిపారు. దిగువకు నీటి విడుదలను నిలిపివేశామన్నారు.

పులిచింతలలో 4.56 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో శనివారం 4.56 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ జీవీవీ ప్రసాద్ తెలిపారు. ఎగువనుంచి 7,912 క్యూసెక్కుల నీరు పులిచింతల ప్రాజెక్టుకు చేరుతోంది. పులిచింతలవద్ద స్లూయిజ్‌లను మూసివేసి దిగువకృష్ణకు నీటిని నిలిపివేశామన్నారు.

పశ్చిమ డెల్టాకు 3,007 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల: కృష్ణా పశ్చిమడెల్టాకు విజయవాడ ప్రకాశంబ్యారేజ్ నుంచి 3007 క్యూసెక్కుల నీటిని శనివారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 11.0 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ చానల్‌కు 180 క్యూసెక్కుల నీరు, తూర్పుకాల్వకు 111, పశ్చిమ కాల్వకు 87, నిజాంపట్నం కాల్వకు 141 , రేపల్లె కాల్వకు 816, కొమ్మమూరు కాల్వకు 930 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

నేడు కావూరులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చెరుకుపల్లి: కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1969-70 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరగనున్నట్లు పాఠశాల పూర్వ విద్యార్థి, డాక్టస్ అధినేత తుమ్మల రామకృష్ణ శనివారం తెలిపారు. ఆ విద్యాసంవత్సరంలో చదువుకున్న 60మంది పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరుకానున్నట్లు తెలిపారు. అప్పటి తమ ఉపాధ్యాయులను సత్కరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని రామకృష్ణ తెలిపారు.

నేడు జిల్లా టేబుల్ టెన్నిస్ జట్టు ఎంపిక

గుంటూరు (క్రీడలు): జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జట్టు ఎంపిక ఆదివారం జరుగుతుందని అసోసియేషన్ కార్యదర్శి ప్రవీణ్ కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ఎన్‌టీఆర్ స్టేడియంలో జిల్లా టేబుల్ టెన్నిస్ ఎంపిక పోటీలు పురుషులు, మహిళలు, బాలుర విభాగాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఉదయం 7 గంటలకు వయసు ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలన్నారు. ఎంపికైన జట్లు సెప్టెంబర్ 21 నుంచి 24 వరకు అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి చాంపియన్ షిప్‌లో పాలొంటాయని పేర్కొన్నారు.

ఈ నెల 28, 29 తేదీల్లో జాతీయ క్రీడాదినోత్సవ పోటీలు

గుంటూరు (క్రీడలు): జాతీయ క్రీడా దినోత్సవాన్ని (ఆగస్టు 29) పురస్కరించుకుని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో బీఆర్ స్టేడియంలో ఈనెల 28, 29 తేదీల్లో అండర్-16 బాల బాలికల విభాగంలో కబడ్డీ, వాలీబాల్, హాకీ పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీవో మహేష్‌బాబు తెలిపారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ పుట్టినరోజును కేంద్ర ప్రభుత్వం జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుతున్న విషయం విదితమే. ఈ నెల 29వ తేదీ ఉదయం 8 గంటలకు బీఆర్ స్టేడియం నుంచి క్రీడాకారులతో ర్యాలీ కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే రోజు సాయంత్రం ప్రముఖ క్రీడాకారులకు సన్మానం ఉంటుందని డీఎస్‌డీవో పేర్కొన్నారు. ఆసక్తి క్రీడాకారులు ఈ నెల 28వ తేదీ ఉదయం 8 గంటలలోపు బీఆర్ స్టేడియంలో రిపోర్టు చేయాలని, ఇతర వివరాలకు ఫోన్ నం: 0863 - 2221951లో సంప్రదించాలని సూచించారు.

ఘనంగా మురళీకృష్ణ జన్మదిన వేడుకలు

గుంటూరు: బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఈడే మురళీకృష్ణ జన్మదిన వేడుకలు శుక్రవారం బ్రాడీపేటలోని ఆయన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నిర్మల్ హృదయ్, చెవిటి, మూగ, అంధులకు పండ్లు, ఫలహారాలు పంపిణీ చేశారు. వారికి మినరల్ వాటర్ పంపిణీ చేసేందుకు విరాళాలు అందజేశారు. ఈ వేడుకలకు ప్రముఖ సినీ హీరో సుమన్, బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, టీడీపీ నేత చందు సాంబశివరావు, ప్రముఖ పారిశ్రామిక వేత్త కెకె, టీడీపీ నాయకుడు దామచర్ల శ్రీనివాసరావు, బిల్డర్ బండి శివరామ్‌ప్రసాద్ (బాబు), ఎస్‌కే బిస్మిల్లా, తాళ్ళూరి వెంకటేశ్వర్లు, మద్దుల రాజా, తోట శ్రీనివాసరావు, యర్రంశెట్టి రవి, బీఎల్‌వీ రమణ, కొప్పరాజు కోటేశ్వరరావు, అన్నదాసు వెంకటసుబ్బారావు, చెన్నంశెట్టి శివ, ఇక్కుర్తి మల్లిఖార్జునరావు, బీసీబత్తుని దుర్గామల్లేశ్వరరావు, మేకల మాధవ్ తదితరులున్నారు.



మురళీకృష్ణకు కేక్ తినిపిస్తోన్న సినీ హీరో సుమన్, హాజరైన పలువురు నాయకులు

అజెండాలో అంశాల తిరస్కరణ

- షాడోపై ఆగ్రహం వ్యక్తం చేసిన డైరెక్టర్లు
- డీసీఎంఎస్ పాలకవర్గ సమావేశం తీరు..

ఆంధ్రజ్యోతి, గుంటూరు: సుమారు నెల రోజుల క్రితం కోరం లేక వాయిదా పడిన డీసీఎంఎస్ పాలకవర్గ సమావేశం శనివారం ప్రశాంతంగా ముగిసింది. గుంటూరులోని డీసీఎంఎస్ ప్రధాన కార్యాలయం జాగర్లమూడి చంద్రమౌళి సహకార భవన్‌లో ఛైర్మన్ ఇక్కుర్తి సాంబశివరావు అధ్యక్షతన శనివారం పాలకవర్గ సమావేశం నిర్వహించారు. వైస్ ఛైర్మన్ నాగయ్య ఆధ్వర్యంలోని ఆరు గురు సభ్యులు ఛైర్మన్ ప్రతిపాదించిన అజెండాలోని మూడు అంశాలను తిరస్కరించారు. తాము ప్రతిపాదించిన అంశాన్ని అజెండాలో చేరిస్తేనే సమావేశం జరుగుతుందన్నారు. అజెండాలో చేర్చడానికి ఛైర్మన్ తిరస్కరించారు. దీంతో ఆరుగురు సభ్యులు మినిట్స్‌లో సంతకాలు చేసి అజెండాను తిరస్కరిస్తున్నట్లు నమోదు చేయించారు. ఇప్పటివరకు జరిగిన పాలకవర్గ సమావేశాల్లో మినిట్స్‌లో ఖాళీగా ఉన్న ప్రాంతాన్ని పెన్‌తో కొట్టివేసినట్లు చెబుతున్నారు.

ఉదయం నుంచి హైడ్రామా

నెల రోజుల క్రితం వాయిదాపడిన సమావేశం శనివారం జరుగుతుందని వారం క్రితం పాలకవర్గ సభ్యులకు లిఖితపూర్వకంగా తెలిపారు. సభ్యులు సమావేశానికి హాజరుకాకపోతే సహకార చట్టాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఛైర్మన్ వర్గం వ్యూహరచన చేసినట్లు తెలిసింది. దీనిని పసిగట్టిన సభ్యులు సమావేశానికి హాజరు కావాలని నిర్ణయించుకున్నారు. ఉదయం 11 గంటలకు సభ్యుడు వెలువోలు లక్ష్మీనారాయణ మినహా ఐదుగురు సభ్యులు వైస్ ఛైర్మన్ నాగయ్య ఆధ్వర్యంలో జీఎం హరగోపాలంతో భేటీ అయ్యారు. లక్ష్మీనారాయణ వచ్చేవరకు సభ్యులు జీఎం వద్దే ఉన్నారు. ఛైర్మన్ సాంబశివరావు ఉదయం 10 గంటలకే కార్యాలయానికి చేరుకుని తన చాంబర్‌లో షాడోలతో సుదీర్ఘంగా చర్చించారు. పాలకవర్గ సభ్యులను సమావేశానికి హాజ రుకావాలని ఛైర్మన్ సిబ్బందితో కబురు చేశారు. షాడో సమావేశంలో ఎలా పాల్గొంటారని... షాడో ఛాంబర్‌లో ఎందుకు ఉన్నార ని పాలకవర్గ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీంతో ఛైర్మన్ సాంబశివరావు షాడోలను పంపించివేశారు.

సుమారు గంటసేపు పాలకవర్గ సమావేశం జరిగింది. సమావేశంలోని మూడు అంశాలను తిరస్కరిస్తున్నట్లు వైస్ ఛైర్మన్ నాగయ్య ఆధ్వర్యంలోని ఆరుగురు సభ్యులు స్పష్టం చేశారు. తాము ఐదుగురు సభ్యుల సంతకాలతో ఇచ్చిన అంశాన్ని అజెండాలో ఎందుకు చేర్చలేదని నాగయ్య... జీఎం హరగోపాలం, బిజినెస్ మేనేజర్ శ్రీనివాసరావు, ఛైర్మన్ సాంబశివరావులను నిలదీశారు. 2013నుంచి జరిగిన లావాదేవీలను లిఖితపూర్వకంగా ఇవ్వాలని, ఈ అంశాన్ని అజెం డాలో చేర్చి సమావేశంలో చర్చించాలని ఐ దుగురు సభ్యులు రిక్విజేషన్ నోటీసు ఇచ్చా రు. దీని ప్రకారం ఈ అంశాన్ని అజెండాలో ఎందుకు చేర్చలేదని సభ్యులు జీఎంను నిలదీశారు. ఉన్నతాధికారులతో చర్చించి, పరిశీలిస్తామని ఛైర్మన్ ఇచ్చిన వివరణకు సభ్యులు సంతృప్తి చెందలేదు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ సభ్యులు అంగీకరించలేదు కాబట్టి అజెండాను తిరస్కరించినట్లు నమోదు చేయాలన్నారు.

కత్తిసాములో చింతాయపాలెం విద్యార్థినుల ప్రతిభ

- రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కర్లపాలెం: మండలంలోని చింతాయపాలెం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి కత్తిసాము పోటీలకు ఎంపికయ్యారని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు పిట్టు మల్లికార్జునరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.గోపి శనివారం తెలిపారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన కత్తిసాము (ఫెన్సింగ్) పోటీల్లో అండర్-14 బాలికల విభాగంలో జి.ఈశ్వరి, టి.లక్ష్మీత్రివేణి, యు.మేర్సిరాణి, అండర్- 16 బాలికల విభాగంలో టి.సురేఖ, జి.స్వాతి, ఆర్.త్రివేణి ఎంపికైనట్లు మల్లికార్జునరెడ్డి వివరించారు. శిక్షణ ఇచ్చిన పీఈటీ గోపిని, రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినులను బాపట్ల ఏఎంసీ ఛైర్మన్ పెనుమెత్స అంజనేయరాజు, టీడీపీ మండల అధ్యక్షుడు నక్కల వెంకటస్వామి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గుండ్రెడ్డి శివ, ఎంపీపీ మాడా వెంకటరత్నం, చింతాయపాలెం సర్పంచ్ దొప్పలపూడి హైమావతి, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు నల్లూరి రాజగోపాలరావు, చింతాయపాలెం సొసైటీ మాజీ అధ్యక్షుడు పెదమల్లు రంగారావు, గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్ దొప్పలపూడి రాజశేఖర్, ఎంపీడీవో ప్రశాంతి, తహసీల్దార్ నూనె వెంకటప్రసాద్, ఎంఈవో మనోరంజని తదితరులు అభినందించారు.



ఎంపికైన విద్యార్థినులతో హెచ్‌ఎం మల్లికార్జునరెడ్డి, పీఈటీ ఎం.గోపి

బిల్లు కట్టలేదని..

కనెక్షన్ కట్

- నా ఇంటికే కట్ చేస్తావా అంటూ ఏడీఈ మండిపాటు
- లైన్‌మన్‌పై ఫోన్‌లో అసభ్య పదజాలంతో చివాట్లు
- విచారణకు ఆదేశించిన ఎస్ఈ

ఆంధ్రజ్యోతి, గుంటూరు: విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించకపోతే సరఫరా నిలిపివేయటం సహజం... ఆఖరికి అది ప్రభుత్వ కార్యాలయం అయినా అదే పనిచేస్తారు.. ఏదో ఒకనెల బిల్లు అయితే చూసీచూడనట్టుగా వ్యవహరిస్తారు. రెండవ నెలలో వినియోగదారుడితో కట్టించే ప్రయత్నం చేస్తారు. అప్పటికీ కట్టకపోతే ఎంతటి వారి ఇంటికైనా సరఫరా నిలిపివేస్తారు. గుంటూరు శారదా కాలనీలో ఓ ఇంటి యజమాని నాలుగు నెలలుగా కట్టకపోవటం బిల్లు బకాయి మొత్తం కూడా రూ.10 వేలపైగా ఉండటంతో సరఫరాను ఆ ప్రాంత లైన్‌మన్ నిలిపి వేశాడు. అటివంటి పరిస్థితుల్లో ఇంటి యజమాని బిల్లు చెల్లించి విద్యుత్ సరఫరా పునరుద్ధరించుకుంటారు. అయితే ఇక్కడ అందుకు భిన్నంగా జరిగింది. ఆ ఇంటి యజమాని ఎవరో తెలుసుకోకుండా తన పని తాను నిజాయితీగా చేసిన ఆ ఉద్యోగి భయంకరమైన తిట్లు తిని షాక్‌కు గురయ్యాడు. ఇంతకీ ఆ ఇంటి యజమాని ఎవరో కాదు విద్యుత్ శాఖలోనే పల్నాడు ప్రాంతంలో ఏడీఈగా పనిచేస్తుండటం గమనార్హం! నిజాయితీగా పనిచేసే ఉద్యోగులను మెచ్చుకోవాల్సిందిపోయి, తన ఇంటి ఫీజె పీకుతావా అంటూ అయ్యగారు ఆగ్రహంతో ఊగిపోయాడు. వినాయక చవితి ముందురోజు జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.

పల్నాడు ప్రాంతంలో పనిచేస్తున్న ఓ ఏడీఈకి గుంటూరు శారదాకాలనీలో ఓ ఇల్లు ఉంది. అది అతని కుమార్తె పేరిట ఉంది. ఆ ఇంటికి నాలుగు నెలలుగా కరెంట్ బిల్లు చెల్లించటం లేదు. ఇంతకు మునుపు రెండుమూడు పర్యాయాలు ఆ ప్రాంతంలో పనిచేసే లైన్‌మన్ వెళ్లి విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రయత్నం చేయగా ఆ అధికారి ఇల్లు తనదని హుకుం జారీచేయటంతో చేసేదేమీలేక వెనుదిరిగాడు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఆ ప్రాంతానికి కొత్తగా వచ్చిన లైన్‌మన్ ఆ ఇల్లు తమ శాఖలోని అధికారిదని తెలియక విద్యుత్ సరఫరా నిలిపివేశాడు. ఆ సమయంలో ఆ అధికారి పల్నాడులో విధుల్లో ఉన్నాడు. విద్యుత్ సరఫరా నిలిపివేసిన విషయం పక్కింటివారి ద్వారా తెలుసుకున్న ఆ అధికారి నేరుగా లైన్‌మన్‌కు ఫోన్‌చేసి అసభ్య పదజాలంతో షాక్ ఇచ్చాడు.

మర్డర్ కేసు పెడతా..

తన ఇంటి ఫీజె పీకేశాడనే అక్కసుతో లైన్‌మెన్‌కు ఫోన్‌చేసిన అధికారి తిట్టిన తిట్లు చెప్పటానికి కూడా మాటరాని విధంగా ఉన్నాయి. సర్ అది మీ ఇల్లు అని తెలియక అలా జరిగిందని లైన్‌మన్ బతిమాలాడుకున్నా వినిపించుకోకుండా వర్షంలా అసభ్య పదజాలం కురిపించాడు. ఇంట్లో కుక్క పిల్ల ఉంది, తలుపేసి తాళంవేసి వచ్చా ఊపిరాడక అది చనిపోతే నీ మీద మర్డర్ కేసు పెడతా.. నీ అమ్మ నీపై సీఎండీకి ఫిర్యాదు చేస్తా. అంతే కాదు లం..కొ అనే పదం రెండు, మూడుసార్లు ప్రయోగించాడు. అంతటితో ఆగకుండా అతనేదో పెద్దనేరం చేశాడన్నట్టుగా సోది నా కొ....లంతా డిపార్టుమెంట్‌లోకి వచ్చారని దుర్భాషలాడాడు. అయితే ఆ లైన్‌మన్ తెలివిగా అధికారి తిట్ల దండకం మొదలుపెట్టగానే రికార్డు చేశాడు. ఆ తిట్ల రికార్డింగ్ మెసేజ్‌ని అన్ని గ్రూపుల్లో పెట్టటమే కాకుండా తన పై అధికారులకు ఫిర్యాదుచేశాడు. దీంతో ఆ అధికారి విద్యుత్ బకాయిలు ఆన్‌లైన్‌లో చెల్లించడం గమనార్హం! కొసమెరుపు ఏమిటంటే పల్నాడులో పనిచేసే అధికారి గుంటూరులో నివాసం ఉండటం!


దర్యాప్తు నిర్వహించి చర్యలు తీసుకుంటాం: ఎస్ఈ

ఆ ఏడీఈ వ్యవహరించిన తీరుపై తనకు కూడా ఫిర్యాదు అందిందని ఒక డీఇ స్థాయి అధికారిని విచారణాధికారిగా నియమించి నివేదిక అందిన తర్వాత చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ ఎస్ఈ బి.జయభారతరావు తెలిపారు.

అవిశ్రాంత ప్రజాసేవకుడు ఆలపాటి


సభలో పాల్గొన్న ప్రముఖులు


సభలో ప్రసంగిస్తున్న ఉపరాష్ట్రపతి


ఆలపాటి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



- ఆయన జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శమే
- ఆలపాటి వెంకట్రామయ్య శతజయంతి ఉత్సవాల్లో ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు


ఉప రాష్ట్రపతికి జ్ఞాపికను బహూకరిస్తున్న ఆలపాటి కుటుంబ సభ్యులు


ప్రసంగిస్తున్న గోగినేని ఉమ


ఉప రాష్ట్రపతితో యడ్లపాటి కరచాలనం..

తెనాలి: 'ఆలపాటి వెంకట్రామయ్య... ఆయన ఒక సాధారణ వ్యక్తికాదు. ప్రజా సేవకోసం పుట్టిన శక్తి. తెల్లదొరల పాలనా కాలం నుంచి నేటికీ వినిపించే ఓ గొప్ప పేరు ఆయనది. అంతటి పుణ్యం దక్కాలంటే ఎంతో పెట్టిపుట్టాలంటారు. కానీ ఆయన సేవ చేసి ప్రజల మన్ననలు గెలుచుకున్నారు..' అని భారత ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు కొనియాడారు. శనివారం స్థానిక చావాస్ గ్రాండ్‌లో జరిగిన ఆలపాటి వెంకట్రామయ్య శతజయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. తెనాలి శిల్పులు అక్కల శ్రీరామ్, అక్కల రామకృష్ణలు చెక్కిన వెంకట్రామయ్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం అధ్యాపకుడు డాక్టర్ సీహెచ్ బాబావలిరావు రాసిన ఆలపాటి వెంకట్రామయ్య జీవిత చరిత్ర పుస్తకాన్ని వెంకయ్యనాయుడు శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు, మంత్రులు కామినేని శ్రీనివాస్, నక్కా ఆనందబాబు, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, ఎంపీ జయదేవ్, ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఆలపాటి కుటుంబ సభ్యులతో కలసి ఆవిష్కరించారు. ఆ పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని, ఆయన రాజకీయ జీవితాన్ని తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. నేటి యువతే కాకుండా, రాజకీయవేత్తలు కూడా ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. తాను పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న సమయంలో గుంటూరు, విజయవాడకు భూగర్భ డ్రైనేజి మంజూరు చేస్తే, ఆయన తెనాలి వంటి పట్టణానికి 52 ఏళ్లనాడే భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ తీసుకొచ్చారన్నారు. స్వాతంత్ర్య సమరంలో సహాయ నిరాకరణ, ఇతర ఉద్యమాల్లో ప్రధాన పాత్ర పోషించారన్నారు. రైలులో మద్రాసు వెళుతున్న గాంధీజీని తెనాలి రైల్వేస్టేషన్‌లో ఆపి మరీ సభ పెట్టించిన ఘనత ఆయనకుందన్నారు. మంత్రిగా ఉన్న రోజుల్లో తెనాలికే కాకుండా, ప్రస్తుతం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ రోడ్డు వెడల్పు, ఇరువైపులా పచ్చని అందాలతో తీర్చిదిద్దిన ఘనత ఆయనదేనన్నారు. విశాఖపట్టణం అభివృద్ధిలోనూ తన వంతు కృషి చేశారన్నారు. దేవాదాయ శాఖలో ఉన్న సమయంలో తిరుమల, శ్రీశైలం, భద్రాచలం ఆలయాల అభివృద్ధి కోసం పాటుపడ్డారని గుర్తుచేశారు. అంతటి గొప్ప వ్యక్తి ఆలపాటి వెంకట్రామయ్య శతజయంతి ఉత్సవాలకు రావటం గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ పదవులకే ఆలపాటి వన్నె తెచ్చారన్నారు. పాత తరం గొప్పనేత ఆయన అయితే, కుగ్రామం నుంచి భారత ఉపరాష్ట్రపతి పీఠానికి ఎదిగిన నేటి గొప్ప మనీషి మన వెంకయ్యనాయుడు అని కొనియాడారు. అశాస్త్రీయ విభజన సమయంలో వెంకయ్యనాయుడు రాష్ట్రంకోసం పోరాడారని, ఆయన కృషివల్లే విభజన చట్టంలో అనేక మార్పులు జరిగాయన్నారు. అప్పటి హామీల అమలలోనూ ఆయన పాత్ర కీలకమేనన్నారు. మాజీ మంత్రి, తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విలువలనే వలువలుగా, ప్రజాసేవే లక్ష్యంగా అంచలంచలుగా ఎదిగి ఉపరాష్ట్రపతి పదవిని దక్కించుకున్న వెంకయ్యనాయుడు మన వాడేనని, మోదీ ప్రభుత్వ పనితనాన్ని దేశవ్యాప్తం చేసి, మంచి గుర్తింపు తెచ్చిన గొప్ప వ్యక్తి కూడా ఆయనేనని అన్నారు. ప్రజాస్వామ్మ దేశలో రాజకీయ రుగ్మతలున్నాయని, వాటిని తొలగించటానికి వెంకయ్యనాయుడు పాటుపడతారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సభకు అధ్యక్షత వహించిన వెంకట్రామయ్య మనుమరాలు, మాజీ ఎమ్మెల్యే గోగినేని ఉమ మాట్లాడుతూ యడ్లపాడులో జన్మించి, రాజకీయ నాయకుడిగా నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా వరుస విజయాలు దక్కించుకున్న గొప్ప వ్యక్తి ఆలపాటి వెంకట్రామయ్య అని, ఆయన బాటలోనే తన తల్లి, వెంకట్రామయ్య కుమార్తె దొడ్డపనేని ఇందిర నడిచారని, తమకు బాటలు వేశారన్నారు. కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో వెంకయ్యనాయుడును ఆహ్వానించామని, కానీ భారత ఉపరాష్ట్రపతి హోదాలో వత్తిడిగా ఉన్న సమయంలో కూడా ఆయన ఉత్సవాలకు రావటం వెంకట్రామయ్యపై ఉన్న అభిమానమే కారణమన్నారు. తెనాలిలోని రణరంగం చౌక్ నిర్మాణం ఆయన కాలంలోనే జరగటం గర్వంగా ఉందన్నారు. సభ అనంతరం వెంకయ్యనాయుడును ఆలపాటి కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు. రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి 'తల్లి ఆడిస్తున్న పసిపాప' దారు ప్రతిమను వెంకయ్యకు బహూకరించారు.

వెంకయ్యనాయుడు కార్యక్రమాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కోన శశిధర్, రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు దగ్గరుండి పర్యవేక్షించారు. సభలో మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు, పొన్నూరు, తాడికొండ ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్రకుమార్, తెనాలి శ్రావణ్‌కుమార్, సీనియర్ నేత యలమంచిలి శివాజీ, ఉమ తండ్రి, ప్రముఖ వైద్యుడు డి.ఎల్.ఎన్.ప్రసాద్, వెంకట్రామయ్య కుమార్తె తులసి, సీనియర్ రాజకీయవేత్త యడ్లపాటి వెంకట్రావు, వైసీపీ నాయకుడు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, అన్నాబత్తుని శివకుమార్, గోగినేని బుల్లిప్రసాద్, విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త ఆలపాటి సత్యనారాయణ, స్థానిక భాజపా, తెదేపా, వైకాపా నాయకులు, ఆలపాటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకి స్వాగతం పలుకుతున్న మంత్రి ఆనందబాబు, ఎంపీ జయదేవ్, కలెక్టర్ శశిధర్, ఎమ్మెల్యే ఆలపాటి

ఆంధ్రజ్యోతి
చిలకలూరిపేట
16
గుంటూరు । ఆదివారం 27 ఆగస్టు 2017
చిలకలూరిపేట । యడ్లపాడు । నాదెండ్ల

వృద్ధాశ్రమంలో అన్నదానం

చిలకలూరిపేట టౌన్ : పట్టణంలోని బాపూజి వృద్ధాశ్రమంలో ఆర్‌ఆర్‌హెచ్‌ఈడీఎస్ సంస్థ ఆధ్వర్యంలో చుక్కా విన్సెంట్‌పాల్ జన్మదినం సందర్భంగా వృద్ధులకు అన్నదానం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆర్‌ఆర్‌హెచ్‌ఈడీఎస్ అధ్యక్షుడు పులిపాటి కెనడి, కార్యదర్శి జీపీడీ కుమార్, డాక్టర్ సీహెచ్ కాటయ్య, లయన్స్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బండారు జయకుమార్, భాగ్యారావు, పోలిశెట్టి రాము, నాగేశ్వరరావు, చంద్రశేఖర్, జీపీడీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

● వాడవాడలా వెలసిన పందిర్లు ● ప్రత్యేక పూజలతో సందడి వాతావరణం


జనతా పెట్రోలు బంకు వద్ద ఏర్పాటు చేసిన గణపతి


చిలకలూరిపేట : పట్టణంలో వినాయక చవితి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వర్తకసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, యూత్ క్లబ్ సభ్యులు పెద్దఎత్తున పందిళ్లను ఏర్పాటు చేశారు. వారి వారి అభిరుచికి అనుగుణంగా వినాయకులను అలంకరించడంతో వివిధ రూపాలలో ఉన్న విగ్రహాలు ఆకట్టుకున్నాయి. షరాఫ్ బజారులో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 22వ వార్షిక వేడుకలు నిర్వహించారు. మట్టితో చేసిన పర్యావరణ గణపతికి సుమారు రూ.3 లక్షల విలువైన డ్రైఫ్రూట్స్‌తో సర్వాంగ సుందరంగా అలంకరించారు. దేవిశెట్టివారి వీధిలో క్రేజీ గైస్ రూ.1.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహం భక్తులను ఆకట్టుకుంది. మున్సిపల్ కార్యాలయం, పండరీపురం, పొట్టి శ్రీరాములు వీధి, పద్మసాలిపేట, సుబ్బయ్యతోట, గాంధీపేట, ఎన్‌ఆర్‌టి సెంటర్, చలివేంద్రం బజారు, మద్ది మల్లయ్యవీధి, పాటిమీద, గుండయ్యతోట, రాగన్నపాలెం, కృష్ణమహల్ సెంటర్, సిఆర్ కాలనీ, రజకకాలనీ, పురుషోత్తమపట్నం, సాంబశివనగర్, సూదావారిపాలెం, పోలిరెడ్డిపాలెం, ఎన్‌టిఆర్ కాలనీ, మద్దినగర్, బొందిలిపాలెం, రాగన్నపాలెం, బావనారుషి నగర్, మార్కండేయ నగర్, సుగాలి కాలనీ తదితర ప్రాంతాలలో పందిర్లలో పెద్దసైజు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. పందిళ్లలో నెలకొల్పిన వినాయక విగ్రహాలకు, పందిళ్లకు పోటాపోటీగా అలంకరణలు చేశారు. పందిళ్ల వద్ద ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసాద పంపిణీ నిర్వహిస్తున్నారు. పలు చిన్న వీధులలో, అపార్ట్‌మెంట్లలోనూ వినాయక చవితిని భారీ ఎత్తున నిర్వహించారు. మహిళలు, చిన్నారులు భక్తి శ్రద్ధలతో ఆయా విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.

మండలంలోని పసుమర్రు, మురికిపూడి, తాతపూడి, రామచంద్రాపురం, వేలూరు, కుక్కపల్లివారిపాలెం, దండమూడి, గొట్టిపాడు, మిట్టపాలెం, యడవల్లి, మద్దిరాల, పోతవరం, రాజాపేట, కమ్మవారిపాలెం, కట్టుబడివారిపాలెం, గోవిందపురం, గంగన్నపాలెం, కోమటినేనివారిపాలెం, కావూరు, లింగంగుంట్ల తదితర గ్రామాలలో వినాయక చవితి ఉత్సవాలను కోలాహలంగా నిర్వహించారు. పందిళ్లలో భారీ గణనాధులను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ప్రత్యేక భజనలు నిర్వహించారు. గణపతి నామస్మరణలతో గ్రామాలు మారుమ్రోగాయి.

యడ్లపాడు మండలంలో...

యడ్లపాడు : మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయకచవితి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగియి. సుమారు 4 అడుగుల నుంచి 15 అడుగుల వరకు ఎత్తున్న విగ్రహాలను ప్రత్యేక వేదికలపై వాడవాడలా ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పఠనం, భజనలతో పందిళ్ళవద్ద సందడి నెలకొంది. జగ్గాపురం లైబ్రరీ సెంటర్, మిట్ట మీద వద్ద గల స్టేజి వద్ద ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద భగవద్గీత పారాయణం చేశారు. తెలుగుయువత ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యడ్లపాడు ఎన్టీఆర్ స్టేజి వద్ద, మహేంద్ర సంఘ భవనం, రాజులబజారు, ఎస్టీ, బీసీ కాలనీలలో ప్రత్యేక వేదికలపై విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి తీర్ద ప్రసాదాలను పంపిణీ చేశారు. బోయపాలెం, లింగారావుపాలెం, కొత్తపాలెం, కొండవీడు, మైదవోలు, జాలాది, కారుచోల, ఉన్నవ గ్రామాల్లో పలు విగ్రహాలను ఏర్పాటు చేశారు.


పండ్ల మార్కెట్ వద్ద పందిరిలో...


బోయపాలెంలో ఏర్పాటు చేసిన విగ్రహం

నాదెండ్ల మండలంలో...

నాదెండ్ల : మండలంలోని పలు గ్రామాలలో వినాయక చవితి వేడుకలను ఆయా గ్రామ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రధానంగా నాదెండ్ల, గణపవరం, సాతులూరు, చందవరం, ఎండుగుంపాలెం, గొరజవోలు, సంకురాత్రిపాడు, కనపర్రు, తూబాడు తదితర గ్రామాలలోని ప్రధాన వీధులను విద్యుద్దీపాలతో అలంకరించారు. ప్రత్యేక పూజలు చేసి ఉండ్రాళ్లు పోయడంతోపాటు పట్టు వస్త్రాలను అందజేశారు. నాదెండ్ల గ్రామ సమీపంలోని నందికొండ విఘ్నేశ్వరుని ఆలయం వద్ద కూడా సందడి నెలకొంది. నాదెండ్ల మండలంతోపాటు చిలకలూరిపేట ప్రాంతం నుంచి పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయంలోని విఘ్నేశ్వరునికి ప్రత్యేక అలంకరణలు చేశారు. గణపవరం గ్రామంలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శిరీష, ఎస్ఐ చంద్రశేఖర్, సర్పంచి జాన్‌బాబు, గంగా శ్రీను, టరీష్ తదితరులు పాల్గొన్నారు.


మహేంద్రసంఘ భవనంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం


జగ్గాపురం లైబ్రరీ సెంటర్‌లో...


గణపవరంలో ఏర్పాటు చేసిన భారీ విగ్రహం


నాదెండ్ల వినాయకుని గుడి వద్ద విగ్రహాన్ని ఊరేగిస్తున్న చిత్రం

ఆర్ఎంపీ, పీఎంపీ సమస్యల పరిష్కారానికి కృషి

చిలకలూరిపేట అర్బన్ : ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ పట్టణ, గ్రామీణ వైద్యుల ఐక్యవేదిక కృషి చేస్తున్నదని వేదిక చిలకలూరిపేట డివిజన్ అధ్యక్షుడు జి.కోటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం ఆర్ఎంపీ, పీఎంపీల సమావేశం జరిగింది. కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల ఈనెల 21న ఎమ్మెల్సీ టిపి జనార్ధన్‌తో కలసి యూనియన్ నాయకులందరూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్‌ను కలసి ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యలను వివరించి వారికి న్యాయం చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరటం జరిగిందన్నారు. స్పందించిన ముఖ్యమంత్రి, ఆరోగ్య మంత్రిలు త్వరలోనే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ మేరకు గతంలో నిర్వహించిన మాదిరిగానే పారా మెడికల్ ట్రైనింగ్ సెంటర్‌లను నిర్వహిస్తామని, ట్రైనింగ్ పొందిన వారందరికీ ధ్రువీకరణ పత్రాలు అందించి ఒక ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి, ఆరోగ్య మంత్రికి, ఎమ్మెల్సీ జనార్ధన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు పేలూరి రామారావు, ఐక్యవేదిక చిలకలూరిపేట కార్యదర్శి ఆర్ శివప్రసాదరావు, సభ్యులు షేక్ నన్నే సాహెబ్, పి.రామ్మోహనరావు, షేక్ బాజి, అల్లడి మాదవ్, జెవి రాజు, నాగేశ్వరరావు, రమేష్, జె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జి.కోటేశ్వరరావు

రూ.58వేల నగదు చోరీ

చిలకలూరిపేట టౌన్ : పట్టణంలోని 4వ వార్డులో శివస్వాతి దాల్ మిల్లు ఎదురుగా నివాసం ఉంటున్న ఉలావు సుబ్బమ్మ అనే మహిళ ఇంట్లో రూ.58వేలు చోరీ జరిగిన విషయం శనివారం వెలుగు చూసింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం రెండు రోజుల క్రితం ఊరికి వెళ్లి శనివారం తిరిగి ఇంటికి వచ్చిన సుబ్బమ్మ తన ఇంట్లో దాచి ఉంచిన రూ.58వేల నగదు దొంగతనం జరిగినట్టు గుర్తించింది. ఈ మేరకు అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

సినిమా గైడ్

కృష్ణమహల్	నిన్నుకోరి
విజయభాస్కర్	నేనేరాజు నేనే మంత్రి
కేఆర్ మినీ	గౌతమ్‌నంద
భాస్కర్	వివేకం
మంగాడీలక్స్	అర్జున్‌రెడ్డి
శ్రీనివాసా	కాటమరాయుడు
విజయలక్ష్మి	రెడ్‌లైట్
విశ్వనాథ్	ఇదేం దెయ్యం
రామకృష్ణ	జయ జానకీ నాయక
కళామందిర్	బాహుబలి 2
వెంకటేశ్వర	దువ్వాడజగన్నాథం
సిటి సెంటర్‌స్క్రీన్-1	ఫిదా
సిటి సెంటర్‌స్క్రీన్-2	ఆనందోబ్రహ్మ
యడ్లపాడులో..	
జయలక్ష్మి మూవీల్యాండ్	వివేకం

ఆంధ్రజ్యోతి
చిలకలూరిపేట
17
గుంటూరు । ఆదివారం 27 ఆగస్టు 2017
చిలకలూరిపేట । యడ్లపాడు । నాదెండ్ల

నేడు ఉచిత షుగర్, బీపీ వైద్య శిబిరం

యడ్లపాడు : యడ్లపాడు గ్రామాభ్యుదయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత షుగర్, బీపీ వైద్య పరీక్షల శిబిరం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు ముత్తవరపు రవీంద్ర, పోపూరి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం జగ్గాపురంలోని పోపూరివారి కల్యాణమండపంలో 60 మంది రోగుల నుంచి రక్త నమూనాలను సేకరించారు. వారు మాట్లాడుతూ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి యడ్లపాడులో వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఇకపై మండలంలోని ఇతర గ్రామాలలో కూడా శిబిరాలను నిర్వహించనున్నామన్నారు. ఆదివారం యడ్లపాడు నారాయణ ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో శిబిరం నిర్వహించి మందులు అందజేయనున్నట్లు చెప్పారు.

అధిక వర్షాలకు దెబ్బతింటున్న పత్తి

- ఆగష్టులో 157 మిల్లీమీటర్ల వర్షపాతం
- తిమ్మాపురం వద్ద మునిగిన పత్తి చేలు

యడ్లపాడు : వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని పత్తి పొలాలు దెబ్బతింటున్నాయి. తిమ్మాపురం పరిధిలోని జమ్మివాగు ఉధృతంగా ప్రవహించడంతో ఆ ప్రాంతమంతా జలమయం అయ్యింది. ఉప్పవాగుపై నిర్మించిన ఎత్తిపోతల పథకానికి వెళ్ళు మార్గంలోని చప్టాపైగా వరదనీరు ప్రవహిస్తోంది. కాగా జగ్గాపురం, యడ్లపాడు గ్రామాల పరిధిలోని పల్లపు ప్రాంతాలలోని పత్తి చేలలో వర్షపు నీరు నిల్వ ఉండడంతో మొక్కలు ఉరకెత్తుతున్నాయి. మెరక ప్రాంతాలలోని పత్తి చేలు సైతం అధిక వర్షానికి దెబ్బతింటున్నాయి. పూత, పిందె రాలిపోతున్నాయని, కలుపు కూడా అధికమవుతోందని రైతులు వాపోతున్నారు. కనీసం 10 రోజులపాటు వర్షం కురవకుండా ఉంటేనే పంట చేతికొచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.

ఆగష్టు నెలలో 157 మి.మీల వర్షం..

ఆగష్టు నెల సగటు వర్షపాతం 108.5 మి.మీలు కాగా ఈ నెల 25వ తేదీ వరకు 157.0మి.మీలు వర్షపాతం నమోదైంది. ఇది సగటు వర్షపాతం కన్నా 48.5మి.మీలు అధికం. ఈ నెల 20వ తేదీ వరకు 120.6 మి.మీల వర్షపాతం నమోదుకాగా, గత 5 రోజులలో 37 మి.మీల వర్షం కురిసింది. గత ఏడాది ఇదే నెలలో 70.6 మి.మీల వర్షపాతం మాత్రమే నమోదైంది. ఈ నెలలో ఇంకా 5 రోజులు మిగిలి ఉండగానే సగటుకన్నా మించి వర్షపాతం నమోదుకావడం, ఇంకనూ వర్షాలు పడే అవకాశం ఉండటంతో రైతులు భయపడుతున్నారు.

నిండుగా ఉప్పువాగు ప్రవాహం..

ఐదు రోజులుగా ఎగువన కురుస్తున్న వర్షాలకు యడ్లపాడు, తిమ్మాపురం గ్రామాల మధ్య ఉన్న ఉప్పువాగు నిండుగా ప్రవహిస్తోంది. గత ఏడాది సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలకు పొంగిన వాగు తిరిగి 11 నెలల తరవాత నిండుగా ప్రవహిస్తోంది. మరో రెండు రోజులు ఇదే విధంగా వర్షం కురిస్తే వాగు పొంగి పంట పొలాలను ముంచెత్తే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. పొలాల్లోని వర్షపు నీటిని బయటకు పంపేందుకు రైతులు ప్రయత్నాలు ప్రారంభించారు.


పత్తి పొలంలో నీటిని బయటకు పంపేందుకు ప్రయత్నిస్తున్న రైతు


తిమ్మాపురం వద్ద నీట మునిగిన పత్తిపొలాలు

నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి



పత్తి చేలల్లో వీలైనంతమేర వర్షపు నీరు నిల్వ ఉండకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి. పొలంలో నీటివాలు ఆధారంగా జాలుచేసి నీటిని బయటకు పంపుకోవాలి. పల్లపు ప్రదేశాలలోని మొక్కలు ఉరకెత్తకుండా ఉండేందుకు యూరియాను చల్లుకోవాలి. ఇప్పటికే దెబ్బతిన్నట్లుగా ఉన్న మొక్కల వద్ద కూడా యూరియాను చల్లుకోవాలి. **- ఏవో శాంతి.**

ఘనంగా మదర్‌థెరిసా జయంతి

చిలకలూరిపేట : పట్టణంలో పలు స్వచ్ఛంద సేవాసంస్థల ఆధ్వర్యంలో మదర్‌థెరెసా జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం సమీపంలోని మదర్‌థెరెసా సర్వీసింగ్ సొసైటీ కార్యాలయం వద్ద తోట శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన వేడుకలలో పలువురు పట్టణ ప్రముఖులు థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మదర్‌థెరిసా సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం.రాధాకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి గోవింద శంకర శ్రీనివాసన్, టీడీపీ నాయకులు జమాల్ బాషా, తోట బ్రహ్మాస్వాములు, అచ్చుకోల విజయభాస్కరరావు, బీజేపీ నాయకులు తాటిపర్తి జయరామిరెడ్డి, మల్లెల శివనాగేశ్వరరావు, వైసీపీ నాయకులు షేక్ అల్లీమియా, భైరా వెంకటకోటి, కొణిదన కోటేశ్వరరావు, జనసేన నాయకులు విడదల శ్రీనివాసరావు, న్యాయవాది తోట శివరామకృష్ణ, సాపా ఆదినారాయణ, కోటగిరి రమేష్‌బాబు పాల్గొన్నారు.

శ్రీ సాయి వెంకటేశ్వర కాంపౌండర్స్, నర్సుల అసోసియేషన్ 7వ వార్షికోత్సవం సందర్భంగా మదర్‌థెరిసా జయంతి ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ముదిరాజ్ కల్యాణమండపంలో జరిగిన కార్యక్రమంలో పట్టణంలోని పలు ఆసుపత్రులలో సీనియర్ కాంపౌండర్లు, నర్సులకు సన్మానం నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ కల్యాణమండపంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కొల్లా అమర్, ఏవీఎస్ సురేష్‌కుమార్, కోస్టల్ కేర్ ఆసుపత్రి వైద్యులు జాన్‌బాబు, మురళి, శ్రీకాంత్, అసోసియేషన్ అధ్యక్షుడు కొండ్రముట్ల నాగేశ్వరరావు, కార్యదర్శి గుంటుపల్లి నరసింహారావు, కోశాధికారి అనపర్తి వెంకట్రావు, రాజేంద్ర పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సభ్యులు మదర్‌థెరిసా జయంతిని పురస్కరించుకుని చిలకలూరిపేట మండలంలోని పోతవరంలో ఎంపీయూపీ స్కూలు విద్యార్థులకు డిక్షనరీలు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బండారు జయకుమార్, కార్యదర్శి బొంతా బాగ్యారావు, కోశాధికారి సంకా వెంకటరామారావు, హెచ్‌ఎం కత్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు విడదల ప్రవీణ, సోమ సూర్య ప్రకాశరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్వీఎస్‌సీవీఎస్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉప్పలపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మదర్ థెరెసా జీవిత చరిత్రను హెచ్‌ఎం విద్యార్థులకు వివరించారు.

చిలకలూరిపేట పట్టణంలోని తూర్పు దళితవాడ శివారు ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో రూరల్ ఎస్ఐ ఉదయ్‌బాబు మదర్‌థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మదర్‌థెరిసా గొప్పదనాన్ని వివరించారు. అనంతరం మొక్కలు నాటారు. సంక్షేమాధికారి కె.రాజబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మదర్‌థెరెసా జయంతి కేకు కట్ చేస్తున్న మదర్ థెరిసా సర్వీస్ సొసైటీ సభ్యులు


సాంఘిక సంక్షేమ వసతిగృహంలో మొక్క నాటుతున్న రూరల్ ఎస్ఐ ఉదయ్‌బాబు

గణపవరంలో...

గణపవరం(నాదెండ్ల) : గణపవరం గ్రామంలోని రాజీవ్‌గాంధీ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలలో మదర్ థెరెసా జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి బాలాజీ సీడ్స్ అధినేత పెంట్యాల బాలాజీ, ప్రధానోపాధ్యాయులు గురులింగం, రావూరి భరద్వాజ బాలల విజ్ఞానపీఠం అధ్యక్షుడు బుజ్జిబాబు, కాకుమాను వెంకట్, ఎం.ఏసుదాసు తదితరులు నివాళి అర్పించారు. థెరిసా సమాజానికి చేసిన సేవ గురించి విద్యార్థులకు వివరించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

వాగులలో పెరిగిన నీటి ప్రవాహం

చిలకలూరిపేట టౌన్ : మూడు రోజులుగా అడపా దడపా కురుస్తున్న వర్షాలతో పట్టణానికి ఇరువైపులా ఉన్న ఓగేరువాగు, కుప్పగంజి వాగులలో నీటి ప్రవాహం పెరిగింది. వర్షపాతం తక్కువగా ఉండటంతో గత కొన్ని సంవత్సరాలుగా వాగులలో ఆశించిన స్థాయిలో నీటి ప్రవాహం లేదు. ఇక గడచిన ఏడాది సాగర్ కుడి కాల్వ నుంచి విడుదల చేసిన వృథా నీరు కూడా ఎక్కడికక్కడ అడ్డుకట్టలు వేయడంతో వాగులలో పారలేదు. దీనితో ఈ వాగులపై ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాలు నిరుపయోగంగా మారి రైతులకు ఆరుతడి పంటలు పండించుకునేందుకు కూడా వీలులేకుండా పోయింది. ఈ ఏడాది ఇదే రీతిన మరో ఐదారు నెలలపాటు ప్రవాహం కొనసాగితే బాగుంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


కుప్పగంజ వాగులో నీటి ప్రవాహం

29న ఆటో డ్రైవర్ల బ్యాడ్జీ మేళా

చిలకలూరిపేట టౌన్ : ఆటో డ్రైవర్లు లైసెన్సుతోపాటు తప్పనిసరిగా బ్యాడ్జి కలిగి ఉండాలని బ్యాడ్జి లేకుండా ఆటోలు నడిపితే చట్టపరం గా కఠిన చర్యలు తీసుకుంటామని మోటారు వాహనాల తనిఖీ అధికారి బి.అమర్‌నాయక్ హెచ్చరించారు. శనివారం తన కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా కమిషనర్ ఉత్తర్వుల మేరకు నాన్ ట్రాన్స్‌పోర్ట్ ఆటో రిక్షా లైసెన్సు కలిగి ఒక సంవత్సరం అనుభవం ఉన్న వారికి ట్రాన్స్‌పోర్ట్ ఆటోలు నడుపుటకు బ్యాడ్జీలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 29న పట్టణంలోని మోటారు వాహనాల తనిఖీ కార్యాలయంలో ఆటో డ్రైవర్లకు బ్యాడ్జి కొరకు ఎల్ఎల్ఆర్ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చిలకలూరిపేట పట్టణం, మండలం, యడ్లపాడు, నాదెండ్ల, ప్రత్తిపాడు, పెదనందిపాడు మండలాల పరిధిలోని ఆటో డ్రైవర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ డ్రైవింగ్ లైసెన్సు ఒరిజినల్, నకలు కాపీతోపాటు స్వీయ ధ్రువీకరణ పత్రం, దరఖాస్తు ఫారం 1, ఫారం 1ఎ(వైద్యుని ధ్రువీకరణ పత్రం), ఫారం 2, ఆధార్ కార్డు ఒరిజినల్, నకలు, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, రూ.260ఫీజుతో ఆటో రిక్షా బ్యాడ్జి ఎల్ఎల్ఆర్ పొందాలన్నారు.


విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందజేస్తున్న ఎంఈవో డేవిడ్‌రత్నం, దాత బాలాజీలు

దాతల చేయూత అభినందనీయం : ఎంఈవో

వంకాయలపాడు(యడ్లపాడు) : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎంఈవో పిల్లి డేవిడ్‌రత్నం అన్నారు. శనివారం మండలంలోని వంకాయలపాడు ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులకు చిలకలూరిపేటకు చెందిన బాలాజీ సీడ్స్ యజమాని పెంట్యాల బాలాజీ సహకారంతో 200 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అధిక భాగం పేద కుటుంబాలకు చెందిన పిల్లలేనని, వారి విద్యాభివృద్ధికి దాతలు మరింత సహకారాన్ని అందించాలని కోరారు. దాతలు అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకుని విద్యార్థులు చక్కగా రాణించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వీరాస్వామి, సర్పంచ్ విప్పర్ల సుమ, ఎస్ఎంసీ ఛైర్మన్ మస్తాన్‌వలి, పెద్దలు కె.వెంకటేశ్వర్లు, భైరా కృష్ణ, కె.శివశంకర్, కృష్ణంరాజు, అల్లాభక్షు, రాఘవరాజు పాల్గొన్నారు.

చిలకలూరిపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా - రూ.45, వంకాయ- రూ.30, బెండకాయలు- రూ.26, పచ్చిమిర్చి- రూ.28, కాకరకాయలు - రూ.38, బీరకాయలు - రూ.20, దొండకాయలు - రూ.26, గోరుచిక్కుళ్ళ -రూ.26, పెద్దచిక్కుళ్ళ -రూ.48, దోసకాయలు -రూ.22, పొట్లకాయ- 1రూ.22, సొరకాయ -1రూ. 10, మునగకాయ- 1రూ. 5, అరటి- 1రూ.10, బంగాళదుంప- రూ.18, క్యారెట్- రూ.56, క్యాబేజీ- రూ.24, క్యాలీఫ్లవర్- రూ.34, బీట్‌రూట్- రూ.40, చేమదుంప -రూ.40, ఉల్లిపాయలు - రూ.30

నేడు మోకాలు మార్పిడి ఉచిత క్యాంపు

అచ్చంపేట: మండల కేంద్రమైన అచ్చంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం 9 గంటలకు ఆర్థోకేర్ ఆధ్వర్యంలో మోకాళ్ళ మార్పిడి గ్రీనింగ్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు క్యాంపు కో ఆర్డినేటర్ నాగరాజు తెలిపారు. ఎన్‌టిఆర్ వైద్యసేవ ద్వారా ఉచితంగా పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు ఆర్థోకేర్ హాస్పిటల్ వైద్యులు తెలిపారు. డాక్టర్ రాంప్రసాద్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు జరుగుతాయని చెప్పారు. గ్రామసర్పంచ్ సందెపోగు వెంకయ్య వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారని అన్నారు. మండలంలోని మోకాళ్ళకు సంబంధించిన వ్యాధులు ఉన్న వారు అంతా ఉచిత వైద్యసేవలు వినియోగించుకోవాలని వారు కోరారు.

భక్తిశ్రద్ధలతో చవితి ఉత్సవాలు


పెదకూరపాడులో గణనాధుడికి పూజలు నిర్వహిస్తున్న జీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ వరప్రసాద్

పెదకూరపాడు: వినాయకుని దీవెనలు ప్రతి కుటుంబానికి మెండుగా ఉండాలని జీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ వరప్రసాద్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో వినాయకచవితి ఉత్సవాలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పెదకూరపాడు రైల్వే స్టేషన్ రోడ్డులోని డాబా సెంటర్‌లోని వినాయకుని విగ్రహం వద్ద, మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాల వద్ద జీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ఎన్‌వీవీఎస్ వరప్రసాద్ ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో తెలుగు యువత నాయకులు కృష్ణనేని చిన్న, ఆయా పెద్దలు పాల్గొన్నారు. వినాయకుని విగ్రహాలను పెదకూరపాడులోని పురవీధులలో బాణా సంచా కాల్పుల మధ్య, తీన్‌మార్ వాయిద్యాలతో జైగణేష్ మహారాజుకి జై అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. పెదకూరపాడులోని మహాలక్ష్మీ చెట్టు వద్ద రంగురంగుల విద్యుత్ దీపాలతో వినాయకుని ప్రతిమను ఏర్పాటు చేశారు. నాగమల్లేశ్వర స్వామి దేవాలయం, రామాలయం, మిట్ట సెంటర్, గల్లా వారిబజార్, పలుచోట్ల ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాల వద్ద ఉదయం నుంచే ప్రత్యేక పూజలను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో...

అచ్చంపేట: మండల కేంద్రమైన అచ్చంపేటలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వినాయకచవితి సందర్భంగా శుక్రవారం అనేక గ్రామాల్లో వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శనివారం రెండో రోజు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గడ్డం ప్రసన్నలక్ష్మి, గ్రామ సర్పంచ్ సందెపోగు వెంకయ్య ప్రత్యేక పూజలు చేశారు. అచ్చంపేట రంటాళ్ళ అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలో 9వ గణపతి నవ రాత్రి మహోత్సవాలు జరుగుతున్నాయి. ఎన్టీఆర్ విగ్రహం వద్ద, రాములవారి ఆలయం వద్ద తదితర చోట్ల పూజలు నిర్వహిస్తున్నారు.

పంచాయతీ కార్యాలయంలో...

అచ్చంపేట పంచాయతీ కార్యాలయంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవరాత్రి పూజలు మొదలుపెట్టారు. రెండో రోజు అయిన శనివారం గణేషుడికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామసర్పంచ్ సందెపోగు వెంకయ్య, గాలి సాంబశివరావు, ఎస్ రేలంగి, రామిశెట్టి రంగయ్య, జంపాని నాని, చిన్న శ్రీను, బాబు పాల్గొన్నారు.

తాడువాయిలో...

మండలంలోని తాడువాయి గ్రామంలో వినాయకచవితి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శనివారం గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అనేక మంది భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.


క్రోసూరులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద వినాయకుడు


వేణుగోపాలస్వామి దేవాలయం వద్ద...

క్రోసూరులో...

క్రోసూరు: మండలంలోని 20 గ్రామాలలో సుమారు 150 విగ్రహాల వరకు ఏర్పాటుచేసి గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గణేష్ నవరాత్రులు వినాయకచవితి సందర్భంగా శుక్రవారం ఉత్సాహపూరితమైన వాతావరణంలో ప్రారంభమయ్యాయి. విద్యుత్‌దీప కాంతులతో ప్రత్యేకమైన వేదికలు ఏర్పాటు చేసి వీనుల విందుగా, కన్నుల పండువగా గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. క్రోసూరులోని ఎన్టీఆర్ విగ్రహం, వేణుగోపాలస్వామి దేవాలయం, వీరభద్రస్వామి దేవాలయం, వాసవి అమ్మవారి దేవాలయం, వినాయకుడి గుడి, ముదిరాజుల పాలెం, సీపీఎం కార్యాలయం రోడ్డు, శిరిడిపురం, నాలుగు రోడ్ల సెంటర్, విద్యానగర్‌లలో గణేష్ ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లోను నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి.


వినాయకునికి పూజలు చేస్తున్న గడ్డం ప్రసన్నలక్ష్మి, గ్రామసర్పంచ్ సందెపోగు వెంకయ్య


అచ్చంపేటలోని పంచాయితీ కార్యాలయంలో పూజలు అందుకుంటున్న గణేషుడు

ఎమ్మెల్యేపై ఆరోపణలకు చర్చకు సిద్ధం : టీడీపీ

క్రోసూరు: ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌ను విమర్శించే స్థాయి, అర్హత కావటి మనోహర్‌నాయుడుకు లేదని పలువురు తెలుగుదేశం నాయకులు విమర్శించారు. మనోహర్‌నాయుడు ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని వారు సవాల్ విసిరారు. ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌కు సంఘీభావంగా శుక్రవారం మండలంలోని ఊటుకూరులో తెలుగుదేశం పార్టీ నాయకులు బహిరంగ సభ నిర్వహించారు. సభలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి నలజాల సదాశివరావు మాట్లాడుతూ ఇసుక రవాణా నిబంధనలకు లోబడి మాత్రమే జరుగుతోందని, అధికారుల పర్యవేక్షణలో ఇసుక తవ్వకాలు జరుగుతున్నా ఉనికి కాపాడుకోవటానికి వైసీపీ నాయకులు ఎమ్మెల్యేపై విమర్శలకు దిగుతున్నారని అన్నారు. విమర్శలపై ఎటువంటి చర్చకు అయినా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. టీడీపీ జిల్లా కార్యదర్శి వేగుంట రాణి మాట్లాడుతూ ఇసుక ర్యాంప్‌లపై ఆధారపడి వందలాది కుటుంబాలు జీవిస్తున్నాయని, ర్యాంప్‌ల వద్దకు వెళ్ళిన మనోహర్‌నాయుడుకు కార్మికుల నుంచి చేదు అనుభవం ఎదురైనా పద్ధతి మార్చుకోకపోవటం శోచనీయమన్నారు. తెలుగునాడు విద్యార్థి సంఘం నాయకులు మస్తాన్‌వలి మాట్లాడుతూ మనోహర్‌నాయుడుకు, వైసీపీ నాయకులకు దమ్ము, ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని వారు సవాల్ విసిరారు. సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షురాలు వల్లాల సుభాషిణి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు గాదె సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ అనుముల వెంకటరామిరెడ్డి, జిల్లా టీడీపీ నాయకులు తోకా వెంకటరావు, అచ్చంపేట ఇన్‌చార్జి ఎంపీపీ పొన్నెకంటి రామారావు, క్రోసూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నందిగం ఆశీర్వాదం, టీడీపీ మండల అధ్యక్షుడు కూరపాటి సైదా, నలజాల కోటేశ్వరరావు, దుద్దుల యోహాన్ తదితరులు మాట్లాడారు.


సభలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సదాశివరావు

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

పెదకూరపాడు మండలం	
తహసీల్దార్	: 9949098618
ఎస్ఐ	: 9440796269
ఎంపీడీవో	: 7032983509
ఎంఈవో	: 9110331798
వ్యవసాయాధికారి	: 8886614096
వైద్యాధికారి	: 8121943623
క్రోసూరు మండలం	
ఎంపీడీవో	: 7032983498
ఎంఈవో	: 9502423782
ఎస్ఐ	: 9440796235
ఏడీఏ	: 8886614114
ఏఈ (ఎలక్ట్రికల్)	: 9440812336
అచ్చంపేట మండలం	
తహసీల్దార్	: 9949098611
ఎస్ఐ	: 9440796234
ఎంపీడీవో	: 7032983482

గారపాడులో వినాయకుడి లడ్డూ వేలం

పెదకూరపాడు: మండలంలో గారపాడులో వినాయక చవితిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను వేలం పాటలో రూ.45,500 కు కుంకా సత్యనారాయణ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి మార్కెట్ యార్డు కమిటీ మాజీ చైర్మన్ పెనుముచ్చు రామారావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు మక్కెన సాగర్, తెలుగు యువత నాయకులు బండారు నవీన్, అశోక్, పెనుముచ్చు కరుణాకర్, పెనుముచ్చు రమేష్ ఉన్నారు. హుస్సేన్‌నగరంలో కూడా వినాయకుని ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పురవీధులలో విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు.


లడ్డూ కైవసం చేసుకున్న కుంకా సత్యనారాయణ

దళితవాడలో...

పెదకూరపాడులోని దళితవాడలో వినాయకచవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలను నిర్వహించి తీన్‌మార్ వాయిద్యాలతో, బాణాసంచా కాల్పులతో వినాయకుని విగ్రహాలను ఊరేగింపు నిర్వహించి అమరావతిలోని కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

పెదకూరపాడు: పర్యావరణ పరిరక్షణకు మట్టి ప్రతిమలనే పూజించాలని టీడీపీ మండల అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి వాసు అన్నారు. పెదకూరపాడులోని కచేరి సెంటర్‌లో వినాయకచవితిని పురస్కరించుకొని పెదకూరపాడు శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ సూచనలతో శుక్రవారం మట్టి వినాయకుని ప్రతిమలను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చే యాలని, నవ్యాంధ్రను సస్యశ్యామలం చేసేందుకు గణపతి పూజ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో రాయపూడి సాంబశివరావు ఉన్నారు.

రైతు సమస్యలను అర్జీల రూపంలో అందించాలి

బెల్లంకొండ: రైతులు సమస్యలు ఏమైనా ఉంటే అర్జీల రూపంలో రెవెన్యూ అధికారులకు అందించాలని తహసీల్దారు పూర్ణచంద్రరావు అన్నారు. బెల్లంకొండలో శనివారం ఉదయం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీలను పరిశీలిస్తామని కొన్ని అర్జీలను విచారించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. కొన్ని చుక్కల భూములున్నాయని రైతులు వాటి పరిష్కారం కోసం అర్జీలు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పీఎస్ఎస్‌కె మస్తాన్‌షరీఫ్, ఇన్‌చార్జ్ సర్పంచ్ సయ్యద్ జాని, రెవెన్యూ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో టీడీపీ నాయకుల ఎన్నికల ప్రచారం

క్రోసూరు: తూర్పుగోదావరి జిల్లా కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలలో క్రోసూరు మండల టీడీపీ నాయకులు అక్కడి పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం క్రోసూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు తన అనుచరులతో కలిసి 44వ డివిజన్‌లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. 45వ డివిజన్‌లో ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌తో కలిసి తెలుగు మహిళా నాయకురాలు వేగుంట రాణి తదితరులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వారు ఫోన్‌లో ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ కాకినాడ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని 90 శాతం డివిజన్లలో తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉందని చెప్పారు. పట్టణంలోని అన్ని వార్డుల్లోను ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.


ఎమ్మెల్యే కొమ్మాలపాటితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న తెలుగు మహిళా నాయకులు


దొడ్లేరు రోడ్డులో పడవేసిన చెత్తాచెదారం


హిందూ శ్మశానవాటిక వద్ద పడకేసిన పారిశుధ్యం

దుర్గంధం వెదజల్లుతున్న శివారు ప్రాంతాలు

క్రోసూరు: మండల కేంద్రమైన క్రోసూరులోని శివారు ప్రాంతాలు అధ్వాన పారిశుధ్యంతో దుర్గంధం వెదజల్లుతున్నాయి. ప్రతి రోజూ రోడ్లపై వచ్చే టన్నుల కొద్ది చెత్తాచెదారాన్ని గ్రామ శివారుల్లో రోడ్ల పక్కన పడవేస్తుండటంతో రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. క్రోసూరులో డంపింగ్ యార్డు నిర్మాణం పనులు నత్తనడకన సాగుతుండటంతో గ్రామ శివారు ప్రాంతాలను డంపింగ్ యార్డులుగా ఉపయోగిస్తున్నారు. దొడ్లేరు రోడ్డు పక్కన, హిందూ శ్మశానవాటిక వద్ద, పశువుల ఆసుపత్రి వద్ద, అచ్చంపేట రోడ్డులో వేసిన చెత్త దుర్గంధం వెదజల్లుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంది. రెండు, మూడు రోజులకు ఒకసారి పారిశుధ్య కార్మికుడు చెత్తకు నిప్పు పెడుతుండటంతో వెలువడిన పొగకు రాకపోకలు సాగించేవారు ఊపిరిఆడక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అధ్వాన పారిశుధ్యంలో కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తూ రోడ్లపై వచ్చే పోయే వారిపై దాడులు చేస్తుండటంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి.


పశువుల ఆసుపత్రి వద్ద నెలకొన్న అపరిశుభ్రత

ఇప్పటికైనా పంచాయతీ అధికారులు పారిశుధ్య సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలి

మాచవరం: మండల కేంద్రమైన మాచవరంలోని దీప్తి బాలికల హాస్టల్‌లో శనివారం కిషోర్‌బాలికలకు సంబంధించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వార్డెన్ దీపిక మాట్లాడుతూ కిశోర్‌బాలికలు పౌష్టికాహార విలువలు కలిగిన పదార్థాలను తీసుకోవాలని సూచించారు. వైద్యుల సలహాల మేరకు కిశోరబాలికలు వ్యవహరించాలని తెలిపారు.

మదర్‌థెరిసా ఆశయాలు కొనసాగించాలి

పెదకూరపాడు: మదర్‌థెరిసా ప్రతిజ్ఞ క్కరూ కొనసాగించాలని 75 తాళ్ళూరు స్త్రీ, శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు అధికారిణి జొన్నలగడ్డ శ్రీవల్లి అన్నారు. పెదకూరపాడులో నోబెల్ గ్రహీత, మదర్‌థెరిసా 107వ జయంతిని లయన్స్ క్లబ్, జనచైతన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్ల పంపిణీని చేశారు. సీడీపీవో మాట్లాడుతూ ఎందరికో స్ఫూర్తినిచ్చిన మహోన్నత వ్యక్తి మదర్‌థెరిసా అని, ఆమె ఆశయాల కోసం సేవా కార్యక్రమాలను నిర్వహించటం సంతోషమన్నారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శీలంనేని సాంబశివరావు మాట్లాడుతూ సాయం చేయటానికి కావాల్సినది డబ్బు కాదని మంచి మనసు అని, మహోన్నతమైన మదర్‌థెరిసా ఆశయాలను అందరూ కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి రాయపూడి సాంబశివరావు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు మంచాల రమేష్, జనచైతన్యసమితి అధ్యక్షుడు గోగులపాటి కోటేశ్వరరావు, కోఆర్డినేటర్ గద్దె నాగేశ్వరరావు, అచ్చంపేట ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కావటి సింహాచలం, జివి లలితబాబు పాల్గొన్నారు. ముందుగా మదర్‌థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. కాకతీయ హైస్కూల్‌లో పెదకూరపాడు అంగన్‌వాడీ కేంద్రాల్లో గణపతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ శీలంనేని ఇందిరాదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు షేక్ ఆషా, గౌసియా,జి.కుమారి ఉన్నారు.


వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న సీడీపీవో శ్రీవల్లి, సాంబశివరావు తదితరులు

క్రోసూరులో...

క్రోసూరు: నోబుల్ శాంతి బహుమతి గ్రహీత మదర్‌థెరిసా జయంతిని శనివారం క్రోసూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటాన్ని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె నిరుపేదలకు చేసిన సేవలను ప్రశంసించారు. క్రైస్తవ మిషనరీ స్కూల్‌లో విద్యాబోధన చేస్తూ మిషనరీ ఆఫ్ చారిటీ ప్రారంభించి కలకత్తాలోని నిరుపేదలకు ప్రేమే ధర్మం, సేవే మార్గం అంటూ అంటువ్యాధి, అతిసారం, క్షయ రోగుల కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి సేవలందించిన మహనీయురాలు మదర్‌థెరిసా అన్నారు. కార్యక్రమంలో గార్లపాటి దాసు, చిలకా మనోహర్, షేక్ మస్తాన్, కోటిరెడ్డి, వడ్లమూడి సుబ్బారావు, చిలకా బాబూరావు, వీరయ్య, పెరుమాళ్ళపల్లి కోటయ్య పాల్గొన్నారు.


క్రోసూరులో మదర్‌థెరిసా చిత్ర పటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

'పది'లో ప్రతిభ చూపిన విద్యార్థినికి ట్యాబ్ బహూకరణ

పెదకూరపాడు: విద్యార్థిని హరీష భవిష్యత్‌లో బాగా చదివి మరిన్ని అవార్డులు పొందాలని మండల విద్యాశాఖ అధికారి ఏకుల ప్రసాదరావు అన్నారు. పెదకూరపాడులోని విద్యావిహార్ హైస్కూల్‌కు చెందిన మేడా హరీష 10వ తరగతిలో ఉత్తమ గ్రేడ్ పొందటంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభా అవార్డుకు ఎంపిక అవటంతో ప్రతిభా అవార్డు కింద ప్రభుత్వం అందించిన ట్యాబ్‌ను శనివారం బాలికకు అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో ప్రసాదరావు మాట్లాడుతూ హరీషను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలన్నారు.


ప్రతిభా అవార్డు విద్యార్థినికి అందిస్తున్న ఎంఈవో ప్రసాదరావు

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

బెల్లంకొండ: ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించినట్లు క్రోసూరు ఏడీఏ అమలకుమారి అన్నారు. శనివారం బెల్లంకొండ మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన క్రోసూరు ఏడీఏ అమలకుమారి మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల ప్రకారం పంటలు వేసుకుంటే తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చని ఆమె అన్నారు.

అనంతరం రైతులు పత్తి పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ ఏవో పాపకుమారి, ఏఈఓ రామ్మోహన్, వెన్నా సీతారామిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.


రైతులకు సూచనలు ఇస్తున్న క్రోసూరు ఏడీఏ అమలకుమారి




మదర్ థెరిసా చిత్రపటాల వద్ద నివాళి అర్పిస్తున్న మురళి, ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, తదితరులు

పేదల పాలిట దేవత మదర్ థెరిసా

జయంతి సభలో బీసీ సంఘాల సమైక్య కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మురళి, ఏవీవీ ఉన్నత పాఠశాల హెచ్ఎం నాగేశ్వరరావు

బాపట్ల టౌన్ : పేద ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతమైన స్త్రీమూర్తి మదర్ థెరిసా అని బీసీ సంఘాల సమైక్య కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పాల మురళి అన్నారు. శనివారం స్థానిక చీలురోడ్డులోని బీసీ సంఘాల సమైక్య కార్యాలయంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించి, మాట్లాడుతూ నేటి యువత మదర్ ఆశయాలు, ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీసీసంఘాల సమైక్య పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు పరిశా వెంకట్, జార్జి, కర్పూరపు వాసు, వీరాస్వామి, వేల్పూరి శ్రీనివాసరావు, చింతా శంకరరావు, చేజర్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఏవీవీ ఉన్నత పాఠశాలలో..

క్షయ, కుష్ఠు రోగులకు సేవచేసిన స్త్రీమూర్తి మదర్‌థెరిసా అని ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఏవీవీ ఉన్నత పాఠశాలలో మదర్‌థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు.

ఈ కార్యక్రమంలో డి.బసవరాజు, సత్యవతి, రమాకౌసల్య, సుమతి, బిందు, హెర్బర్ట్, కె.శ్రీనివాస్, ఆనంద్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మదర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి

- అంబేద్కర్ సేవా సమాజం అధ్యక్షుడు దగ్గుమల్లి సుభాషణరావు

బాపట్ల టౌన్ : పేదల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మదర్ థెరిసాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలని అంబేద్కర్‌సేవా సమాజం అధ్యక్షుడు దగ్గుమల్లి సుభాషణరావు అన్నారు. శనివారం అంబేద్కర్ భవన్‌లో జరిగిన విలేకరల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద, అనాథ ప్రజలకు సమాజం గర్వించే రీతిలో సేవచేసిన మహోన్నతమైన మదర్‌థెరిసాను పట్టణంలో ఓ వ్యక్తి కులం పేరుతో సంబోధించి ఆ సామాజీక వర్గం ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా వాట్సప్‌లో పోస్ట్ చేయడం హేయమైన చర్య అన్నారు. ఇటువంటి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం స్థానిక రైల్వేస్టేషన్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు దగ్గుమల్లి కిరణ్ కుమార్, అల్‌బర్డ్ జోసఫ్ జాసన్, జోగి జార్జి చక్రవర్తి, అడే పద్మరాజు, మండే మోహనరావు, బీసీ నాయకులు ఉప్పాల మురళి, పెరికల విజయబాబు, దాసరి లక్ష్మీ, డి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న సుభాషణరావు తదితరులు

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ గ్రామసభలు

తహసీల్దార్ సిహెచ్.సుధారాణి

గోకరాజు నల్లిబోయినవారిపాలెం (పిట్టలవానిపాలెం) : భూ సమస్యలు పరిష్కరించేందుకే ప్రతి గ్రామంలో రెవెన్యూ గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సిహెచ్.సుధారాణి తెలిపారు. మండంలోని గోకరాజు నల్లిబోయినవారిపాలెంలో శనివారం ఈ సభ జరిగింది. సభలో ఆమె మాట్లాడుతూ భూములకు సంబంధించి ఆన్‌లైన్ నమోదు, అడంగల్, 1బీ ఆన్‌లైన్‌లో నమోదు తదితర సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల శ్రీనివాస్‌యాదవ్, ఎంపీటీసీ అత్తింటి సుందర్‌సింగ్, మండల సర్వేయర్ శ్రీధర్, ఆర్ఐ స్వప్న, కంప్యూటర్ ఆపరేటర్ చేబ్రోలు వరప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ జోష్‌బాబు, గ్రామప్రజలు, రైతులు పాల్గొన్నారు.



పట్టాదారు పాస్ పుస్తకాన్ని అందజేస్తున్న తహసీల్దార్ సుధారాణి

అంధత్వాన్ని అధిగమిద్దాం



అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న శంకర నేత్రాలయం డాక్టర్ అశోక్

బాపట్ల : అంధత్వాన్ని అధిగమించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని శంకర నేత్రాలయం వైద్యుడు అశోక్ తెలిపారు. నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా శనివారం 'సక్షమ్', ఫోరం ఫర్ బెటర్ బాపట్ల సంయుక్తంగా నేత్రదాన అవగాహన కార్యక్రమాన్ని పట్టణంలోని సాల్వేషన్ ఆర్మీ విలియం బూత్ జూనియర్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి డాక్టర్ అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన దేశంలో ఏటా 20వేల మంది అంధత్వానికి గురవుతున్నారని అన్నారు. అంధత్వాన్ని పూర్తిగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు ముందుకొచ్చి నేత్రదానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 50వేల కార్నియాలే దానం చేయబడుతున్నాయని రానున్న మూడేళ్ల భారతదేశాన్ని అంధత్వరహిత దేశంగా తీర్చిదిద్దాల్సి ఉందన్నారు. ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి.సాయిబాబు మాట్లాడుతూ ప్రస్తుతం మన దేశంలో 20లక్షల మంది కార్నియాల్ అంధత్వంతో బాధపడుతున్నారని తెలిపారు. ఏటా వీరికి 40వేల మంది తోడువుతున్నారని చెప్పారు. ఈ సమస్యను అధికమించడానికి ప్రతి ఒక్కరు తమ మరణానంతరం నేత్రదానం చేయానికి ముందుకు రావాలన్నారు. నేత్రదానం ద్వారా చిరస్థాయిగా ఉండిపోతారని, మరణానంతరం కూడా జీవించి ఉన్నట్టేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో 'సక్షమ్' కార్యవర్గసభ్యులు ఎల్‌వీ బాలాజి, వై.శ్రీనివాస్, కె.శివయ్య, ఎన్.గోపీచంద్, కళాశాల ప్రిన్సిపాల్ జె.విక్లీఫ్, అధ్యాపకులు టి.జి.ప్రసాదశర్మ, వి.పూర్ణచంద్రరావు, వి.వి.ఆచారి తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

వంకాయలు: 30, బీర: 20 బెండ: 30, టమోట: 40, దొండ: 30, దోస: 20, కాకర: 32, క్యారెట్: 45, క్యాబేజి: 30, పచ్చిమిర్చి: 30, బీట్‌రూట్: 40, చేమ: 30, బంగాళదుంప: 20, ములక్కాయ: 05, సొరకాయ: 15, కీరదోస: 30, గోరుచిక్కుడు: 30.

సినిమా గైడ్

విజయకృష - నేనే రాజు నేనే మంత్రి
అన్నపూర్ణ - అర్జున్‌రెడ్డి
శ్రీనివాస - జయ జానకి నాయక
అలంకార్ - ఆనందో బ్రహ్మ
తిరుమల పిక్చర్ ప్యాలెస్ (కర్లపాలెం) - నేనే రాజు నేనే మంత్రి
విజయలక్ష్మి(ఖాజీపాలెం) (పిట్టలవానిపాలెం)- జయ జానకి నాయక
వెంకటరమణ ఫిక్చర్ ప్యాలెస్ (పిట్టలవానిపాలెం)- జయ జానకి నాయక

నేటి కార్యక్రమాలు

- పిట్టవానిపాలెం మండలంలోని అల్లూరు పంచాయతీ కార్యాలయం వద్ద ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ బడుగు ప్రకాష్ తెలిపారు. ఉదయం 12గంటలకు శిబిరాన్ని ప్రారంభిస్తున్నట్లు ట్రస్ట్ నిర్వాహకుడు బడుగు రాజేష్‌బాబు తెలిపారు. శ్రీ లక్ష్మీ విజన్ కేర్ సెంటర్ అధినేత డాక్టర్ పి.భాస్కరరావు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేస్తారన్నారు. కళ్లజోళ్లను ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇస్తామన్నారు.

ఉపరాష్ట్రపతి రాకతో ట్రాఫిక్ మళ్ళింపు



భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన సందర్భంగా శనివారం ట్రాఫిక్ మళ్ళించారు. దీంతో పెద్ద, అతిపెద్ద వాహనాలు పిట్టలవానిపాలెం, కర్లపాలెం, బాపట్ల మీదుగా మద్రాస్ వైపు వెళ్ళాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు పెద్ద ఎత్తున ఈ వాహనాలు వస్తుండడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. **(బాపట్ల)**

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411240





బాపట్ల చీలురోడ్డు సెంటర్‌లో, పట్టణంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహాల వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ సతీష్ ప్రభాకర్, వేగేశన ఫౌండేషన్ చైర్మన్ నరేంద్రవర్మ తదితరులు, పటేల్‌నగర్‌లో విఘ్నేశ్వరుడికి పుష్పయాగం చేస్తున్న భక్తులు

ఓం వక్రతుండాయ నమః

వివిధ ప్రాంతాల్లో ఘనంగా గణపతి నవరాత్రుల పూజలు



పిట్టలవానిపాలెం ఐలెండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడు

బాపట్ల : బాపట్ల పట్టణ, మండలంలో వినాయక చవితి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహాల వద్ద నవరాత్రి పూజలు ప్రారంభించారు. చీలురోడ్డు సెంటర్‌లో పెద్ది సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ పార్టీ శ్రేణులు, భక్తులతో కలిసి పూజలు చేశారు. అలాగే శ్రీ సోమేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బాలగణపతికి హారతి ఇచ్చారు. 22వ వార్డు కాకుమాను వారిపాలెంలో జరిగిన ఉత్సవాల్లో ఎమ్మెల్సీ అన్నం సతీష్ పాల్గొన్నారు. శ్రీమత్సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత క్షీరభావన్నారాయణస్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీసంతప్ గణపతి పరివార్ 12అడుగల గణపతిని ఏర్పాటుచేసి, నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. శ్రీ శంకర విద్యాలయంలోని వేదపాఠశాలనందు సిద్ధిబుద్ధి సమేత విద్యాగణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పటేల్‌నగర్ 4వ లైన్‌లో గణేష్ ఉత్సవ కమిటీ వారు శనివారం స్వామికి పుష్పయాగం చేశారు. బాపట్ల పట్టణ నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శాంతిగణపతి మహోత్సవాలను రథం బజార్‌లో నిర్వహిస్తున్నారు. కమిటీ సభ్యులు గోగులపాటి రమేష్, పులివర్తి శ్రీనివాసరావు, అప్పారావు, పులివర్తి కిరణ్, జి.శ్రీనివాసరావు, ధూళిపూడి బ్రహ్మయ్య, పి.శ్రీనివాసరావు, పి.సురేష్ బాబు, వి.నాగయ్య తదితరులు పర్యవేక్షించారు. వేగేశన ఫౌండేషన్ చైర్మన్ నరేంద్రవర్మ పలుచోట్ల నిర్వహించిన చవితి వేడుకల్లో పాల్గొని, పూజలు చేశారు. ఏసీటీవారు నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొన్నారు. అలాగే కొండుభొట్లపాలెం, చీలురోడ్డు, పటేల్‌నగర్, శృంగారపురం, వెంగళ్ విహార్, రైలుపేట, ఎస్ఎన్‌పి అగ్రహారం, సంజీవగాంధీ కాలనీ, భావపురికాలనీ తదితర ప్రాంతాల్లో జరిగిన పూజల్లో పాల్గొని, స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

పిట్టలవానిపాలెం : వినాయక చవితి పర్వదినాన్ని మండలంలోని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇంటింటా వినాయకుడి మట్టి ప్రతిమలను పెట్టుకుని, పూజించారు. కుడుములు, ఉండ్రాళ్ల నైవేద్యంగా సమర్పించుకున్నారు. కుటుంబసమేతంగా స్వామికి పూజలు నిర్వహించారు. చవితి సందర్భంగా గ్రామాల్లో వాడవాడలా గణేష్ నవరాత్రిళ్ల ప్రారంభమయ్యాయి. విద్యుత్ దీపాలతో మండపాలను ఏర్పాటు చేసుకొని ప్రధాన కూడలి, సెంటర్‌లో వినాయక విగ్రహాలను ఏర్పాటుచేశారు. మండల కేంద్రంలోని ఐలెండ్‌సెంటర్, అల్లూరు, అలకాపురం, గోకరాజు నల్లిబోయినవారిపాలెం, సంగుపాలెం,కోడూరు, పిట్టువారిపాలెం, చెరువులో పాలెం, గోకరాజు నల్లిబోయినవారిపాలెం, కొత్తపాలెం మంతెనవారిపాలెం, అల్లూరు విజయలక్ష్మీపురం, రెడ్లపాలెం తదితర గ్రామాల్లో భారీ విగ్రహాలను ఏర్పాటు చేసి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తున్నారు. పిట్టలవానిపాలెం మండలంలో దాదాపు 145 భారీ విగ్రహాలను ఏర్పాటు చేశారు.



ఖాజీపాలెంలో..

కర్లపాలెం : మండలంలోని 20 పంచాయతీల్లో వినాయక చవితిని ఘనంగా జరుపుకున్నారు. భక్తులు పోటీపడి గ్రామానికి 3, 4 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. కర్లపాలెంలోని శ్రీ వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆర్యవైశ్యులు వినూత్నంగా 900 కొబ్బరికాయలతో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని పలుగ్రామాల ప్రజలు ఈ విగ్రహాన్ని విశేషంగా తిలకించారు. యాజలి గౌడుపాలెంలో పాతనందాయపాలెంలో, చింతాయపాలెంలో ఏర్పాటుచేసిన విగ్రహాల వద్ద యువకులు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. వ్యాపారులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు, విద్యార్థులు గణనాథుడికి ఘనంగా ప్రత్యేక పూజలు జరిపి ప్రసాదాలను పంపిణీ చేశారు. కర్లపాలెం కొబ్బరికాయ వినాయక విగ్రహ ఏర్పాటులో తూనుగుంట్ల లలితబాబు, నందిపాటి శివనాగమల్లేశ్వరరావులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.



పాతనందాయపాలెంలో ..



విద్యార్థులకు బూట్లు, బెల్టులు పంపిణీ చేస్తున్న ఎంఈవో ఎస్.నిరంజన్ తదితరులు

విద్యార్థులకు బూట్లు, బెల్టుల పంపిణీ

బాపట్ల : కుక్కలవారిపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం బూట్లు, బెల్టులు, టైలు పంపిణీచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.ఆర్.డి దత్తు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎంఈవో ఎస్.నిరంజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడారు. దాతల సాయంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇలాంటి వసతులు కల్పించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామస్థులు, పూర్వవిద్యార్థులు ముందుకొచ్చి బడి రుణం తీర్చుకోవాలని కోరారు. బూట్లు, బెల్టులు, టై, యూనిఫామ్‌తో ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ కుక్కల నారాయణరెడ్డి, మర్రి వెంకన్నరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అనాథ విద్యార్థులకు అన్నదానం

బాపట్ల : పట్టణంలోని విజయలక్ష్మీపురం ఎయిమ్ ఫర్ సేవా సంస్థలోని అనాథ విద్యార్థులకు జనసేన పార్టీ నాయకురాలు గోపాళం లక్ష్మీకళ అన్నదానం చేశారు. వినాయక చవితి సందర్భంగా వారు కూడా ఆనందంగా ఉండాలనే ఆకాంక్షతో ఈ ఏర్పాటుచేసినట్లు చెప్పారు. అనంతరం సంస్థకు రెండు బస్తాల బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేయనున్నట్లు ఆమె ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గోపాళం రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



అనాథ విద్యార్థులకు అన్నదానం చేస్తున్న జనసేన పార్టీ నాయకురాలు గోపాళం లక్ష్మీకళ



కర్లపాలెంలో వాసవిక్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న తహసీల్దార్ నూనె వెంకటప్రసాద్

మట్టి విగ్రహాలే మేలు

- తహసీల్దార్ నూనె వెంకటప్రసాద్

కర్లపాలెం : పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నివారణకు మట్టి వినాయక విగ్రహాలు ఎంతో మేలని తహసీల్దార్ నూనె వెంకటప్రసాద్ అన్నారు. కర్లపాలెంలోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా శుక్రవారం ఆయన భక్తులకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కె.రామకృష్ణారావు, కార్యదర్శి తూనుగుంట్ల సురేష్‌కుమార్, బి.రాంబాబు, మాజీ అధ్యక్షుడు రాయవరపు వెంకటసుబ్బారావు, తూనుగుంట్ల బుల్లబ్బాయి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన ఎద్దుల బండలాగుడు పోటీలు

● పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు ● రెండు పళ్ల విభాగం విజేతగా ప్రత్తిపాడు ఎడ్ల జత

ప్రత్తిపాడు : నందమూరి తారక రామారావు మెమోరియల్ రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బండ లాగుడు పోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమ య్యాయి. ఏటా ప్రత్తిపాడులో వినాయక చవితి రోజున ఈ పోటీలను ప్రారంభిస్తారు. వారం రోజుల పాటు జరగనున్న పోటీలను స్థానిక ఎమ్మెల్యే రావెల కి షోర్‌బాబు ప్రారంభించారు. తొలిరో జు రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన 15 ఎద్దుల జతలు పోటీల్లో నిలి చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రావెల మాట్లాడుతూ రాష్ట్రంలో ఎద్దుల బండలాగుడు పోటీలకు మొదలుపెట్టిన ఘనత ప్రత్తిపాడుకే దక్కు తుందన్నారు. జాతి పశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో జెడీసీసీబీ వైస్ చైర్మన్ కుర్రి సుబ్బారెడ్డి, జడ్పీటీసీ డక్కుమళ్ల భాగ్యారావు, టీడీపీ మండల అధ్యక్షుడు గింజుపల్లి శివరామప్రసాద్, వెంటే శ్వరరావు, కాసు వెంటారెడ్డి, కారసాల విజయబాబు, నిర్వాహకులు కాకాని సురేష్ బాబు, పమిడి అంజియ్య రైతులు పాల్గొన్నారు.

రెండు పళ్ల విభాగం విజేత ప్రత్తిపాడు..

రెండు పళ్ల విభాగం పోటీలలో ప్రత్తిపాడుకు చెందిన పమిడి అంజయ్య చౌదరి ఎద్దులు 3612.1 అడుగులు లాగి విజేతగా నిలిచాయి. ప్రకాశం జిల్లా కురిచేడు మండలం పొట్లపాడు గ్రామానికి చెందిన నుసుం గోవిం దరెడ్డి ఎద్దులు 3,600 అడుగులతో ద్వితీయ, పొట్ల పాడుకే చెందిన నుసుం బైపురెడ్డి ఎద్దులు తృతీయ, మేడికొండూరు మండలం పాలపాడుకి కనగాల అ చ్చియ్య ఎడ్ల జత నాలుగు, ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం గంగన్నపాలేనికి చెందిన చెందిన ఉమ్మారెడ్డి వెంక టేశ్వరమ్మ ఎడ్ల జత ఐదో స్థానంలో నిలిచాయి. విజేతలు గా నిలిచిన ఎడ్ల జతల యజమానులకు శనివారం బహుమతులు అందజేశారు.





ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు, పోటీలలో బండలాగుతున్న ఎద్దుల జత

విద్యార్థుల ప్రగతికి 'నవోదయ' దోహదం

● మద్దిరాలలో నవోదయ ప్రాంతీయ స్థాయి కబడ్డీ పోటీలు ● ప్రారంభించిన ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ రిజిస్ట్రార్ అప్పలనాయుడు

చిలకలూరిపేట టౌన్: విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి జవహర్ నవోదయ విద్యాలయాలు దోహదపడుతున్నాయని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్. అప్పలనాయుడు అన్నారు. చిలకలూరిపేట మండలం మద్దిరాలలోని జవహర్ నవోదయ విద్యాల యలో దక్షిణ భారతదేశ నవోదయ విద్యాలయాల సమితి హైదరాబా ద్ ప్రాంతీయస్థాయి కబడ్డీ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత విద్యావిధానంలో మార్కులకే ప్రాధాన్యం ఇవ్వకుండా అన్నిరంగాల్లో రా ణించాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో సమైక్యతాభావం, పోటీత త్వం, నాయకత్వ లక్షణాలు, శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదపడ తాయన్నారు. ప్రాంతీయస్థాయి కబడ్డీ పోటీల పరిశీలకులు తూర్పుగో దావరి జవహర్ నవోదయ విద్యాలయ-2 ప్రిన్సిపల్ గుణశేఖర్ మాట్లా డుతూ తమిళనాడులో గ్రామీణక్రీడగా ప్రారంభమైన కబడ్డీ నేడు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. విద్యాలయ ప్రిన్సిపల్ ఎన్‌వీడీ విజయకుమారి మాట్లాడుతూ ప్రతిభ గల గ్రామీణ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధే ధ్యేయంగా కేంద్రప్రభుత్వం నవోదయ విద్యాలయాలను స్థాపించిందన్నారు. ఇక్కడ చదివిన పూర్వ విద్యార్థులు వీరారామవరావు, లయ, విజయజ్యోత్స్నలు ఐఏఎస్ సాధించిన ఘనత మద్దిరాల నవో దయ విద్యాలయకు దక్కుతుందన్నారు. వైస్ ప్రిన్సిపల్ ఎన్.వీరరాఘ వయ్య, అధ్యాపకులు ఎం.లక్ష్మణరావు, కె.సైనా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ అప్పలనాయుడు

హోరాహోరీగా కబడ్డీ పోటీలు..

ఈ నెల 28 వరకు జరగనున్న పోటీలకు హైదరాబాద్ రీజియన్ ప రిధిలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, కేరళ రాష్ట్రాలతోపాటు పు దుచ్చేరి, అండమాన్ నికోబార్, లక్షదీప్, యానాం కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 900 మంది విద్యార్థులు వచ్చారు. అండర్- 19 బాలుర విభాగంలో బీజపూర్ జట్టుపై మాండ్యా జట్టు, షిమోగా జట్టుపై కర్నూలు జట్టు విజయం సాధించాయి. అండర్ 17 బాలుర విభాగంలో షిమోగా జట్టుపై బీజపూర్ జట్టు విజయం సాధించింది. అండర్ 14లో శ్రీకాకుళం జట్టుపై మాండ్య జట్టు, బీజపూర్ జట్టుపై క ర్నూల్ జట్టు గెలుపొందాయి. ఆదివారం రీజనల్ విద్యాప్రదర్శన పో టీలను విశ్రాంత ప్రిన్సిపల్ సి.ప్రభాకరరెడ్డి ప్రారంభించనున్నారు.

టీడీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

● ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ● టీడీపీలో చేరిన గుండవరం వైసీపీ నాయకులు

చేబ్రోలు: రాష్ట్ర అభివృద్ధి టీడీపీ ప్రభుత్వా నికే సాధ్యమవుతుందని, ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు నాయక త్వంలో గ్రామాలు మరింత ప్రగతి పథంలో దూసుకుపోతున్నాయని పొన్నూరు ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం గుండవరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. సుమారు 50 కుటుం బాలకు చెందిన వారు ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళి పాళ్ల నరేంద్రకుమార్ మాట్లాడుతూ టీడీపీ మూడేళ్ల పాలనలో ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. వైసీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంపై ప్రజలు విసిగిపోయా రన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో టీడీపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గుండవరం గ్రామ టీడీపీ అధ్యక్షుడు గుంటూరు వీరాస్వామి, టీడీపీ మండల అధ్యక్షుడు నన్నపనేని కోటేశ్వరరావు, మునగ రాము, బాజీ, తుపాకుల గోవిందు, టీడీ పీలో చేరిన వైసీపీ నాయకులు గుంటూరు చినవీరాస్వామి, గుంటూరు రాఘవయ్య, రామిశెట్టి వెంకటేశ్వర్లు, రామిశెట్టి శివరామయ్య, గుంటూరు చినఆంజనేయులు, తుపాకుల పెదఆంజనే యులు, రామిశెట్టి కృష్ణారావు, గుంటూరు వీరమల్లేశ్వరరావు, గుంటూరు ఏడుకొండలు, గుంటూ రు మంగయ్య, గుంటూరు నాగబాబు, రామిశెట్టి గోపి, గుంటూరు రమేష్, గుంటూరు సురేష్, గుంటూరు ప్రభు, గుంటూరు రోశయ్య, గుంటూరు పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే నరేంద్ర

శ్రమిస్తే విజయం తథ్యం

● లయోలా విద్యాసంస్థల సుపీరియర్ ఫాదర్ ఆరోగ్యస్వామి
● ఆంధ్ర, తెలంగాణ వాలీబాల్ పోటీలు ఘనంగా ప్రారంభం

గుంటూరు (క్రీడలు): నిరంతర శ్రమతో విజయం తథ్యమని కరీం నగర్ లయోలా విద్యాసంస్థల సుపీరియర్ రెవరెండ్ ఫాదర్ ఆరోగ్యస్వా మి అన్నారు. నల్లపాడులోని లయోలా పబ్లిక్ స్కూల్ ఆవరణలో శని వారం 26వ ఆంధ్ర, తెలంగాణ సమైక్య ఐసీఎస్ఈ, ఐఎస్‌సీ రాష్ట్రస్థా యి వాలీబాల్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆరోగ్యస్వామి మాట్లాడుతూ క్రీడాకారులు ఒ లంపిక్స్‌లో పాల్గొని సత్తా చాటిన జెస్సీ ఒవెన్స్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ప్రత్యేక అతిథి అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఏ.రమణారావు మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణ, నిబద్ధ త, త్యాగపూరిత మనస్తత్వం కలిగి ఉండాలన్నారు. లయోలా పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ యు.ఆంటోని మాట్లాడుతూ పోటీలకు ఇరు రాష్ట్రాల నుంచి 30 జట్లు పాల్గొన్నాయని, పోటీలు తమ పాఠశాలలో నిర్వహిం చడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం అర్జున, ద్రోణాచార్య అ వార్డు గ్రహీత రమణారావు, అర్జున అవార్డు గ్రహీత భారత వాలీబాల్ మాజీ కెప్టెన్ జాగర్లమూడి సింగారావులను స్కూలు యాజమాన్యం ఘనంగా సత్కరించింది. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసు కుని పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఫాదర్ ఆండ్రూస్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన కోచ్ మేనేజర్లు పాల్గొన్నారు.

తొలి రోజు ఆటల పోటీల ఫలితాలు..

జూనియర్స్ విభాగంలో లిటిల్ ఫ్లవర్ కడపపై సెంట్ మేరీస్ కావలి, సెంట్ జోసెఫ్స్ గుంటూరుపై హెచ్‌పీఎస్ హబ్సీగూడ గెలుపొందాయి. ఫ్యూచర్ కిడ్స్ హైదరాబాద్‌పై ఫ్యూచర్ కిడ్స్ రాజమండ్రి, హెచ్‌పీఎస్ కడపపై లయోలా పబ్లిక్ స్కూల్ గుంటూరు, విజయం సాధించింది.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఫాదర్ ఆరోగ్యస్వామి

సీనియర్ విభాగంలో..

షేర్ ఉడ్ పబ్లిక్ స్కూల్‌పై హెచ్‌పీఎస్ బేగంపేట, ఫ్యూచర్ కిడ్స్ రా జమండ్రిపై ఎస్‌డీపీ నూజివీడు జట్టు, సెంట్ జోసఫ్ కింగ్ కోఠిపై హెరి టేజ్‌వాలీ జట్టు, జాన్సన్ గ్రామర్ స్కూల్‌పై సుజాత పబ్లిక్ స్కూల్ జట్టు గెలుపొందాయి. ఈ పోటీలు ఫ్లడ్ లైట్స్‌లో జరుగుతాయని ఆర్గనైజింగ్ కార్యదర్శి ఫాదర్ ఆంటోని తెలిపారు.

విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకోవాలి

● వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ రావూరి వీరరాఘవయ్య

బాపట్ల : విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని చది వితే ఉత్తమ ఫలితాలు సా ధించవచ్చని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవి ద్యాలయం డీన్ ఆఫ్ స్టడీ స్ డాక్టర్ రావూరి వీరరా ఘవయ్య అన్నారు. బాపట్ల వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడు కలు నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎ.మణి అధ్యక్షత వహిం చగా వీరరాఘవయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో రాబోయే తరానికి స్ఫూర్తిగా ఉండాలన్నారు. యూనివర్సిటీ అగ్రికల్చర్ డీన్ డాక్టర్ తాతినేని రమేష్‌బాబు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలన్నారు. డీన్ ఆఫ్ అగ్రికల్చర్ ఇంజనీ రింగ్ డాక్టర్ డి.భాస్కరరావు మాట్లాడుతూ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆచార్యులు టి.శ్రీనివాస్, డాక్టర్ జి.రవిబాబు, డాక్టర్ ఎం.మాధవ, బి.హరిబాబు, కేవీఎస్.రామిరెడ్డి, జి.గణేష్‌బాబు, కె.ఎన్.రాజ్‌కుమార్, ఎల్.ఏడుకొం డలు, వినోద్, లావణ్య, అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్నడాక్టర్ రావూరి వీరరాఘవయ్య

అభివృద్ధి పనుల పరిశీలన..

వ్యవసాయ కళాశాలలో రూ.66 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను యూనివర్సిటీ ప్రతిని ధుల బృందం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించింది. రూ.7 కోట్లతో వ్యవ సాయ ఇంజనీరింగ్ కళాశాలలో, రూ.7 కోట్లతో ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాలలో చేపట్టిన పనులను కూడా పరిశీలించి సూచనలు చేశారు. యూనివర్సిటీ వ్యవసాయ డీన్ డాక్టర్ తాతి నేని రమేష్‌బాబు, డాక్టర్ టి.శ్రీనివాసరావు, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వీఆర్కే ప్రసాద్, డాక్టర్ జె.దయాల్‌బాబు, డాక్టర్ వెంకట్రావు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యార్థులకు రైతు సంఘం మద్దతు

బాపట్లటౌన్ : జీవో నెంబర్ 64తో వ్యవ సాయ విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుం దని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉపాధ్యక్షుడు ఏవీవీ ప్రసాద్ అన్నారు. శనివారం వ్యవ సాయ కళాశాల ప్రధానగేటు వద్ద రిలే ని రాహారదీక్షలు చేస్తున్న విద్యార్థులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, నకిలీ పురు గు మందులతోపాటు నకిలీ వ్యవసాయాధికా రులను ప్రోత్సహించవద్దని ప్రభుత్వానికి సూచించారు. అర్హులైన విద్యార్థులకు వ్యవసా యశాఖలో ఉద్యోగాలు ఇప్పించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. అగ్రికల్చర్ డీన్ రమేష్ బాబు విద్యార్థులతో మాట్లాడుతూ విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని తరగతు లకు హాజరు కావాలని సూచించారు. కార్యక్ర మంలో రైతుసంఘం నాయకులు గురవయ్య, రైతుసంఘం జిల్లా కార్యదర్శి రమేష్ తదిత రులు పాల్గొన్నారు.

పత్తిలో తామరపురుగు, పేనుబంక నివారణకు సస్యరక్షణ: ఏవో

నకరికల్లు: పత్తిలో తామరపురుగు, పేనుబంక నివారణకు సిప్రోనిల 400మి.లీ ఎకరాకు, 500మి.లీ వేపనూనె కలిపి పిచికారి చేయాలని వ్యవసాయాధికారి డి వెంకట్రామయ్య రైతులకు సూచించారు. శనివారం మండలంలోని పత్తి, మినుము పైర్లను పరిశీలించి వ్యవసాయాధికారి రైతులకు సస్యరక్షణ చర్యలు సూచించారు. పత్తి సాగుచేసిన రైతులు వర్షాలు కురుస్తున్నందున రెండో విడత యూరియా, పొటాష్ ఒక్కొక్క ఎరువు ఎకరాకు 25 కిలోల చొప్పున వేయాలన్నారు.

మినుములో బూజు నివారణకు కార్బండిజం, డైజేన్-ఎం45ఒక ఎకరాకు 600గ్రాములు పిచికారి చేయాలని సూచించారు.

వైభవంగా గణపతి ఉత్సవాలు



ఎస్ఎస్ఎన్ కళాశాల వసతి గృహంలో ఏర్పాటు చేసిన గణపతికి పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బారాయ గుప్తా తదితరులు



క్లాత్ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన భారీ గణపతి విగ్రహం, కాకతీయ నగర్ శ్రీసాయిరామ్ టవర్స్‌లో ఏర్పాటు చేసిన మట్టి గణపతి



నరసరావుపేట పెద్ద ఎరువు 4వ లైన్‌లో, ఇస్కాన్‌లో, శ్రీరామపురం మెడికల్ అసోసియేషన్‌లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలు

విద్యుత్ దీపాలతో మండపాల ప్రత్యేక అలంకరణ

నరసరావుపేట: పట్టణంలో గణపతి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వివిధ వీధుల్లో పెద్ద ఎత్తున మండపాలు ఏర్పాటు చేసి భారీ గణపతి విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. విద్యుత్ కాంతులతో గణపతి మండపాలు శోభిల్లుతున్నాయి. క్లాత్ మార్కెట్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో 26వ గణపతి వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ మార్కెట్‌లో భారీ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు జరుపుతున్నారు. శ్రీరాంపురంలో మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 21వ గణపతి వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నారు. శ్రీరాంపురంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 18వ గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. పాత గడియార స్తంభం సెంటర్‌లో 19వ గణపతి ఉత్సవాలను న్విహిస్తున్నారు. అరండల్‌పేట, రామిరెడ్డిపేట, ఎన్‌జీవో కాలనీ, పెద చెరువు, బరంపేట, పాతూరు, ప్రకాష్ నగర్, 60 అడుగుల రోడ్డు, కోటప్పకొండ రోడ్డు, నవోదయ నగర్, రెడ్డినగర్ తదితర ప్రాంతాలలో భారీ గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవ కమిటీలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నాయి. పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నది.

నకరికల్లు మండలంలో...

నకరికల్లు: వినాయక చవితిని మండలంలోని ప్రజలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పత్రి తెచ్చి విఘ్నేశ్వరుని భక్తితో కొలిచారు. శనివారం పత్రిని ప్రవహించే కాలువల్లో చెరువుల్లో పత్రిని వేసి, వినాయకునికి జలాభిషేకం చేశారు. మండలంలోని గ్రామాల్లో వాడవాడలా గణనాధుల విగ్రహాలు ఏర్పాటు చేశారు. నరసింగపాడులో, నకరికల్లు ఎన్నెస్పీ కాలనీలో మట్టితో చేసిన విగ్రహాలను తెచ్చి పూజలు చేస్తున్నారు. ప్రత్యేక భజనలు, అలంకారాలతో గణనాథున్ని విశేషంగా కొలుస్తున్నారు.

రొంపిచర్ల...

రొంపిచర్ల: మండలంలోని గ్రామాల్లో శుక్రవారం ఘనంగా వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. రొంపిచర్లలోని వరసిద్ధి విఘ్నేశ్వరస్వామి, అభయ విఘ్నేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. అదేవిధంగా గోగులపాడు, అలవాల గ్రామాల్లోవినాయక విగ్రహాల మందిరాల వద్ద ప్రజలు పూజల్లో పాల్గొన్నారు. సంతగుడిపాడు బీసీ కాలనీలో 15వ వార్షికోత్సవం సందర్భంగా వినాయక విగ్రహానికి ఇరువైపులా శ్రీ లక్ష్మీనరసింహస్వామి, ఆంజనేయస్వామిలతో కూడిన విగ్రహాలను ఏర్పాటు చేశారు. వడియరాజు యూత్‌ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. రొంపిచర్లలోని రాజుల కల్యాణ మండపం, బోసుబొమ్మ, బొడ్రాయి, తులసికోట, రాములవారి వీధి, దాసుల బజారు, బీసీ కాలనీల్లో విగ్రహాలను ఏర్పాటుచేశారు. కొనకొంచి వారిపాలెంలో జరిగిన పూజలో సర్పంచ్ పొనుగోటి సాంబశివరావు పాల్గొన్నారు. గోగులపాడులో గ్రామస్థుల సహకారంతో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.



నరసింగపాడులో భక్తుల పూజలందుకుంటున్న మట్టి వినాయకుడు



కొనకంచివారిపాలెంలో జరిగిన పూజల్లో పాల్గొన్న భక్తులు



రొంపిచర్లలో రాజుల కళ్యాణమండపంలో, రొంపిచర్ల ఆలయంలో ప్రత్యేక అలంకరణ

వినాయక విగ్రహాల వద్ద రాజకీయ జెండాలొద్దు

ఆఫీసర్స్ వాయిస్ గన్నమనేని అనిల్‌కుమార్, ఎస్ఐ, నకరికల్లు



వినాయకుని విగ్రహాల వద్ద రాజకీయ పార్టీల జెండాలను ఉంచవద్దు. లౌడ్ స్పీకర్లలో సినిమా పాటలు పెట్టడం, ప్రజలు నిద్రించే సమయంలో మైకులు కూడదు. వినాయక నిమజ్జనాలను చేయాలనుకున్న తేదీ ముందుగానే ప్రకటించాలి. సాయంత్రం ఏడుగంటలలోపు విధిగా నిమజ్జనం పూర్తి చేయాలి. ఏ ప్రాంతంలో నిమజ్జనం చేయాలో ముందుగానే పోలీసులకు సమాచారం అందించాలి. అర్కెస్ట్రా, పాట కచేరి వంటి వాటికి విధిగా పోలీస్ శాఖ అనుమతికోసం మీసేవలో దరఖాస్తు చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో తెలియచేయాలి. వినాయక విగ్రహాల వద్ద ఏర్పాటు చేసే ఆర్కెస్ట్రా వద్ద ఏ చిన్న అల్లరి జరిగినా విగ్రహ కమిటీపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రతి ఒక్క విగ్రహ ఏర్పాటు నిర్వాహక కమిటీ నుండి అండర్‌టేక్ అఫిడవిట్, కమిటీ సభ్యుల సంతకాలు తీసుకుంటాం. వినాయకుని విగ్రహం ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు కార్యక్రమం ఆసాంతం కమిటీ పూర్తి బాధ్యత వహించాలి. ప్రతి వినాయక నిమజ్జనంకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు ఉంటుంది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి ఘటన లేదా చర్య జరిగినా చట్టపరమైన చర్యలను ఆ విగ్రహకమిటీపై తీసుకుంటాం. **- నకరికల్లు**

తురుమెళ్లలో రెవిన్యూ గ్రామసభ

రొంపిచర్ల: మండలంలోని తురుమెళ్ల గ్రామంలో రైతు సేవలో రెవిన్యూ శాఖలో భాగంగా శనివారం గ్రామసభ జరిగింది. డిప్యూటీ తహసీల్దార్ నాగూల్‌మీరా, ఆర్ఐ దీక్షితులు కార్యక్రమానికి హాజరయ్యారు. రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు.

యువత తలచుకుంటే సాధించలేనిది లేదు

ఆర్ఎస్ఎస్ యువజన సర్వీసుల రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్

నరసరావుపేట: యువత తలచుకుంటే సాధించలేనిదిలేదని ఆర్ఎస్ఎస్ యువజన సర్వీసుల రాష్ట్ర కార్యదర్శి బీ జనార్ధన్ అన్నారు. ఈ నెల 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నరసరావుపేట ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో నిట్ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మనదేశంలో జనాభాకు, నైపుణ్యాలకు, మానవ వనరులకు కొదవలేదన్నారు. కాగా దేశభక్తి, క్రమశిక్షణ, నిజాయితీ కొరవడినందున వేగంగా అభివృద్ధి చెందడం లేదని అభిప్రాయపడ్డారు. నేటి యువత విజ్ఞానంతోపాటు దేశభక్తి, క్రమశిక్షణ, నిజాయితీ, మానవతావిలువలుపెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశ సరిహద్దుల్లో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఇతర దేశాల వస్తువులను కొనుగోలు చేయకూడదని సూచించారు. గాంధీ, ఏపీజే అబ్దుల్ కలాం, స్వామి వివేకానంద జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జేఎన్ సురేష్‌కుమార్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్, డాక్టర్ డి వెంకట్రావు, సింధు రామకృష్ణ, మల్లిఖార్జున ఆయా కళాశాలల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసన సభ్యుడు	: 9440993399
మునిసిపల్ ఛైర్మన్	: 9848157403
ఆర్డీవో	: 9849150077
ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్	: 9885334747
బ్లడ్ బ్యాంక్	: 08647- 224455
మునిసిపల్ కమిషనర్	: 9849905831
డీఎస్పీ	: 9440796209
నరసరావుపేట తహసీల్దార్	: 9849904024
నరసరావుపేట ఎంపీడీవో	:9849903369
ఆర్టీసీ డీఎం	: 9959225428
వ్యవసాయ అధికారి	: 8886614117
నీటి పారుదల శాఖ ఎస్ఈ	: 9490757900
పబ్లిక్ హెల్త్ ఈఈ	: 9849906229
పౌర సరఫరాల అధికారి	: 9701027286

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం: ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య **సెల్ నెంబర్**: 9985411239

సినిమా గైడ్

ఈశ్వరమహల్	వివేకం
విజేత	ఆనందో బ్రహ్మ
చిత్రాలయ	అర్జున్‌రెడి
శారదాంబ	జయ జానకి నాయక
రవికళామందిర్	ఫిదా
లక్ష్మీనరసింహ	నేనే రాజు...నేనే మంత్రి

నరసరావుపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:50, బెండ:25, గోరుచిక్కుళ్లు:20, వంకాయలు:40, బీర:25, పచ్చిమిర్చి:30, క్యారెట్:80, బంగాళదుంప:25, దోస:20, దొండ: 25, క్యాబేజి:30, కాకర:20, బీట్‌రూట్:40, పెద్ద చిక్కుళ్లు:60, క్యాలీఫ్లవర్:40, కీరదోస:30, సొరకాయ(1):10, ములక్కాయ(1):రూ.10

పొంగిన వాగులు



తుంగపాడు వద్ద చప్టాపైనుంచి ప్రవహిస్తున్న వర్షపు నీరు

రొంపిచర్ల: మండలంలోని గ్రామాల్లో శుక్రవారం కురిసిన వర్షానికి వాగులు పొంగాయి. తుంగపాడు వద్ద లోలెవల్ చప్టాపై వర్షపు నీరు మోకాలిలోతు ప్రవహించింది. దీంతో ఆటోలు, ద్విచక్రవాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఓగేరు వాగు పరీవాహక ప్రాంతాల్లో వర్షపు నీరు బ్రిడ్జిల అంచులు తాకుతూ ప్రవహించింది. సంతగుడిపాడు బీసీ కాలనీలో వర్షపు నీరు నిలిచిపోయింది. అదే విధంగా రొంపిచర్ల జడ్పీ పాఠశాల ఆవరణలో వర్షపునీరు నిలిచింది. పొలాల్లో వర్షపు నీరు ఉండటంతో మినుము పంటను సాగు చేసిన రైతులు బయటకు పంపే ప్రయత్నంలో ఉన్నారు. గోగులపాడు, కొనకంచివారిపాలెం, తురుమెళ్ల, అలవాల గ్రామాల మీదుగా ప్రవహించే ఊరవాగు ఉధృతంగా వర్షపునీటితో ప్రవహించింది.

మధ్యాహ్నం మూడు గంటలవరకు వర్షం కురుస్తుండటంతో జనసంచారం నామమాత్రంగానే ఉంది.



సుబ్బయ్యపాలెంలో కాలువద్వారా వచ్చిన నీటిని చెరువుకు మళ్లిస్తున్న గ్రామస్థులు

తొలగించిన చెట్టును నాటారు...

ఎఫెక్ట్

పట్టణంలోని రామిరెడ్డిపేటలో మురుగు కాలువల నిర్మాణం సందర్భంగా తొలగించిన వేప చెట్టును తిరిగి అదే ప్రదేశంలో శనివారం మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు క్రేన్ సాయంతో ఆ చెట్టును నాటారు - నరసరావుపేట





సర్వాంగ సుందరంగా ముస్తాబైన గుండ్లపల్లి పంచాయతీ కార్యాలయం

పూర్తయిన పంచాయతీ భవనాల నిర్మాణం

నకరికల్లు: గ్రామ పంచాయతీ కార్యాలయాల నిర్మాణానికి రూ.60 లక్షల నిధులను ప్రభుత్వం కేటాయించింది. దశాబ్దాలుగా పంచాయతీలకు కార్యాలయాలు లేకపోవడంతో సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు చొరవ తీసుకొని భవనాల నిర్మాణాలకు నిధులను కేటాయించారు. దీంతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న గుండ్లపల్లి గ్రామవాసుల కల నెరవేరింది. మండలంలోని గుండ్లపల్లి, చీమలమర్రి, చేజర్ల, కండ్లగుంట గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణాలను చేపట్టారు. గుండ్లపల్లి పంచాయతీ కార్యాలయ నిర్మాణం పూర్తికాగా, మిగతా గ్రామ పంచాయతీల భవనాలు పూర్తి కావస్తున్నాయి. తురకపాలెం పంచాయతీ కార్యాలయానికి పరిపాలనా ఆమోదం రావాల్సి ఉంది. ఈ పంచాయతీకి అనుమతి లభిస్తే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు పంచాయితీ భవనాలు సమకూరినట్లే. ఒక్కో పంచాయతీ భవన నిర్మాణానికి రూ.15 లక్షలు కాగా రూ.13.5 లక్షలు ఉపాధి నిధులు, రూ.1.5 లక్షల 14వ ఆర్థిక సంఘం నిధులను వినియోగిస్తున్నారు.

పంచాయతీ భవన నిర్మాణాల పనులను పంచాయతీరాజ్ ఏఈ యర్రంశెట్టి ధనుంజయరావు పర్యవేక్షిస్తున్నారు.

ఘనంగా మదర్ థెరిసా జయంతి

నరసరావుపేట: రోటరీ క్లబ్ ఆఫ్ నరసరావుపేట ఆధ్వర్యంలో మదర్‌థెరిసా 107వ జయంతిని లాల్‌బహదూర్ కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు పబ్బతి నవీన్‌కుమార్ మాట్లాడుతూ మదర్ థెరిసా స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కోట అనిల్ కుమార్, మల్లేష్, అజ్రత్, సాయి, శ్రీధర్‌లు పాల్గొన్నారు.



మదర్‌థెరిసా విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న రోటరీ క్లబ్ నిర్వాహకులు

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మదర్‌థెరిసా జయంతి వేడుకలను జరిపారు. మదర్‌థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నేతలు, నివాళులర్పించారు. మన దేశ ప్రజలకు ఎంతో సేవ చేశారని ఆమెను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వర్లు, అసెంబ్లీ ఇన్‌చార్జి అలెగ్జాండర్ సుధాకర్, బాషా, నాగరాజు, శ్రీకాంత్, ఆనంద్, నాగేంద్ర, కాశయ్య, కృష్ణ, భాస్కర్, శివయ్యలు పాల్గొన్నారు.



మదర్ థెరిసా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

పుస్తకాల పంపిణీ

మదర్ థెరిసా జయంతిని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేపీఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలు, పెన్నులు పంపిణీ చేశారు. థెరిసా జయంతి రోజు విద్యార్థులకు బుక్స్ వంటివి పంపిణీ చేయడం మంచి పరిణామమని కేపీ రంగారావు, పొట్టి ఆంజనేయులు అన్నారు. విద్యార్థులు లయన్స్ క్లబ్ అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని మంచి స్థితికి చేరాలని ఎస్ఎస్ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ పీఎన్‌వీడీ మహేష్ కోరారు.

ఈ కార్యక్రమంలో గంధి సూర్యనారాయణ, రత్నాకరం రాము, మద్ది రామ బ్రహ్మానందరావు, కేకే విశ్వనాధం, గురుస్వామి, హరిబాబు, కొండారెడ్డి బత్తుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న కేపీఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మృతి

నకరికల్లు: నరసరావుపేట మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ దమ్మవళం వెంకయ్య (69) శుక్రవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. నేటి శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు హోంమంత్రిగా పనిచేసిన సమయంలో వెంకయ్య మార్కెట్ యార్డు చైర్మన్‌గా పనిచేశారు. నకరికల్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పదేళ్లు పనిచేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీలోనే కొనసాగారు. గత కొన్నాళ్లుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శనివారం అంత్యక్రియలను ఆయన స్వగ్రామమైన కుంకలగుంటలో నిర్వహించారు.



దమ్మవళం వెంకయ్య (పాత చిత్రం)

నకరికల్లు మాజీ ఎంపీపీలు నాగోతు శౌరయ్య, సాగి కోటేశ్వరరావు, నకరికల్లు మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు సంగుల కొండలు, రాజుపాలెం ఏఎంసీ మాజీ చైర్మన్ తోట మోహన్‌రావు, నరసరావుపేట హీరో షోరూమ్ అధినేత యర్రంశెట్టి రాము, తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షుడు జినుగు వెంగళరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు అట్లూరి పుల్లమ్మ, కొల్లి ఆంజనేయులు, కొల్లి బ్రహ్మయ్య, పలువురు టీడీపీ కార్యకర్తలు వెంకయ్య భౌతిక కాయానికి ఘనంగా నివాళులర్పించారు.టీడీపీకి వెంకయ్య చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.

పేదల అభ్యున్నతే టీడీపీ ధ్యేయం: రాయపాటి

గుంటూరు: పేద ప్రజల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు రాయపాటి సాంబశివరావు తనయుడు రాయపాటి రంగారావు పేర్కొన్నారు. నకరికల్లు మండలం కంకలకుంట గ్రామానికి చెందిన పాపిశెట్టి రాములమ్మ శరీరం ఇన్‌ఫెక్షన్ చికిత్సకు రూ.లక్షా 30 వేలు అవసరమవ్వటంతో, ఆర్థిక సహకారం కోసం ఎంపీ రాయపాటి సాంబశివరావును కోరారు. ఎంపీ ముఖ్యమంత్రి సహాయనిధి కోసం సిఫార్సు చేయటంతో రూ.30వేలు మంజూరు అయ్యాయి. ఈ మొత్తాన్ని లబ్ధిదారులు పాపిశెట్టి రాములమ్మకు శనివారం ఆయన కార్యాలయంలో ఎంపీ రాయపాటి సాంబశివరావు తనయుడు రంగబాబు అందజేశారు.

సబ్ జైల్లో జైల్ అదాలత్

నరసరావుపేట లీగల్: స్థానిక ప్రత్యేక శ్రేణి ఉప కారాగారంలో శనివారం జైల్ అదాలత్ జరిగింది. న్యాయాధికారిగా పాల్గొన్న మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్పీడీ వెన్నెల మాట్లాడుతూ కేసుల్లో ఉన్న వారు తదుపరి తమ ప్రవర్తన మార్చుకొని ఆనందదాయకమైన జీవితం గడపాలన్నారు. రిమాండ్ ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సేవలు పొందే విధి విధానాలు తదితర అంశాలను వివరించారు. ఆహారం, వైద్యం, పారిశుధ్యం తదితర అంశాలను విచారించి తెలుసుకున్నారు. ఆహారానికి ఉపయోగించే సరుకుల నాణ్యతను పరిశీలించారు.



కందిపప్పు నాణ్యతను పరిశీలిస్తున్న న్యాయమూర్తి వెన్నెల

కార్యక్రమంలో సూపరింటెండెంట్ సుభద్రరావు, సిబ్బంది, న్యాయవాదులు నసీమా రాజశేఖర్, హైమానందరావు, కస్తూరి వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో నేడు హ్యాపీ సండే

పొన్నూరు: పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 6 గంటల నుండి ఐలాండ్‌సెంటర్‌లో హ్యాపీ సండే కార్యక్రమం జరుగుతుందని స్థానిక మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, సంగండెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, వార్డు కౌన్సిలర్లు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వాడవాడలా వినాయక చవితి వేడుకలు

పొన్నూరుటౌన్: పట్టణ, మండలంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని పలు వార్డుల్లో వినాయక చవితి వేడుకలు అంబరాన్ని అంటాయి. శుక్రవారం ఉదయం నుంచే చవితి మండపాలకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. వివిధ ఆకృతుల్లో ప్రతిష్టించిన గణనాధులను వీక్షించి పూజించేందుకు ప్రజలు ఆసక్తి చూపారు. పట్టణంలోని టింబర్ డిపో మర్చంట్స్ అసోసియేషన్, సామిల్‌ల సంఘం ఆధ్వర్యంలో 10వ ఏడాది ఏర్పాటుచేసిన గణనాధుడు వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి. అలాగే తెలగపాలెం రామమందిరం వద్ద, పాతపొన్నూరు, నిడుబ్రోలు, ఆరవవార్డు తదితర ప్రాంతాల్లో ఆ ప్రాంత యువత ఏర్పాటుచేసిన చవితి మండపాల్లో పూజాధికాలు నిర్వహించారు. పట్టణ శివార్లలోని జీబీసీ రోడ్డు ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న శ్రీసిద్ధి వినాయక ఆలయంలో చవితి వేడుకలను వైభవోపేతంగా నిర్వహించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 15 అడుగుల ఎత్తైన ఎకో ఫ్రెండ్లీ గణనాధుడు భక్తులను విశేషంగా ఆకర్షించాడు. మండల పరిధిలోని చింతలపూడి విఘ్నేశ్వరాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయక చవితి మండపంలో ప్రత్యేక అలంకరణలో ఉన్న గణనాధుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ తదితరులు గణనాధుడిని దర్శించుకున్నారు. శనివారం పచ్చలతాడిపర్రు గ్రామంలోని యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుడిని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, టీడీపీ నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. 6 వార్డులో స్థానిక యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద శనివారం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

చైర్‌పర్సన్ ప్రత్యేక పూజలు

పొన్నూరు: స్థానిక 16 వార్డులోని ఏర్పాటుచేసిన వినాయకుని మండపంలో స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గణపతికి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి వేద పండితుల ఆశీస్సులు అందుకున్నారు.

పెదనందిపాడు మండలంలో....

పెదనందిపాడు: మండంలోని 16 గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిపారు. ప్రతి ఇంట ప్రజలు వినాయకుని మట్టి ప్రతిమలను పూజా మందిరాల్లో ఏర్పాటుచేసి పూజలు నిర్వహించారు. పెదనందిపాడులోని రజకపాలెంలో, దక్షిణబజార్‌లోని చౌదరి యూత్, ఎన్‌టిఆర్ కాలనీ, బిసి కాలనీల్లో గణేష్ యూత్ ఆధ్వర్యంలో, పంచమ గణపతి మహోత్సవాలు, లావు వారి చెరువు వద్ద చౌదరి యూత్ ఆధ్వర్యంలో గణేషుని మహోత్సవాల కన్నుల పండువగా నిర్వహించారు. బొడ్డు రాయి వద్ద సాయంత్రం శ్రీరామమోహన్ భక్త భజన సమాజం వారు కోలాట కార్యక్రమాన్ని నిర్వహించారు.



గణపతికి ప్రత్యేక పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత

కాకుమాను మండలంలో.....

కాకుమాను: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కాకుమాను బాపట్ల-పెదనందిపాడు రహదారిలో పెట్టిన వినాయక ప్రతిమలు చూపరులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. బోడిపాలెంలో రామ మందిరం, కృష్ణా సెంటర్‌లో, అప్పాపురంలో, వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో, కొండపాటూరులో గణేష్ యూత్ ఆధ్వర్యంలో, పెద్దివారిపాలెంలో విస్తృతంగా విగ్రహాలను ఏర్పాటుచేశారు. మందిరాలను ప్రత్యేకంగా అలంకరించిన దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ



కొత్తరెడ్డిపాలెంలో రైతులకు బోనస్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

చేబ్రోలు: సంగండెయిరీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న పాల ఉత్పత్తిదారుల ఆర్థికాభివృద్ధికే బోనస్ పంపిణీ అందిస్తున్నామని సంగండెయిరీ చైర్మన్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండలంలోని కొత్తరెడ్డిపాలెం గ్రామంలో శనివారం రైతులకు బోనస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులకు జిల్లావ్యాప్తంగా రూ. 18 వేల కోట్లు బోనస్ పంపిణీ చేస్తున్నామన్నారు. ధూళిపాళ్ళ సేవా ట్రస్ట్ ద్వారా సంగండెయిరీలో నూతన ఆసుపత్రి నిర్మాణం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా 169 మంది రైతులకు రూ. 5,32,159 లక్షల బోనస్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల కేంద్రం అధ్యక్షుడు మోదుగుల సుబ్బారెడ్డి, సంగండెయిరీ సీనియర్ మేనేజర్ శరత్‌బాబు, మేనేజర్ ఆదినారాయణ, పశువైద్యులు బసవ పున్నయ్య, సంగండెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు, గ్రామ సర్పంచి తోట నాగలమల్లీశ్వరీ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నన్నపనేని కోటేశ్వరరావు, గ్రామ టీడీపీ అధ్యక్షులు వణుకూరి కొండారెడ్డి, గాదె చంటి, ఉప సర్పంచి సుమా కేశవరెడ్డి, తోట రామయ్య, కామేశ్వరరావు, రైతులు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి అందజేత



చెక్కు అందచేస్తున్న ఎంపీపీ ముద్దన నగరాజకుమారి

పెదనందిపాడు: మండల పరిధిలోని ఉప్పలపాడుకు చెందిన యలమందల సాయిమనోహర్‌కు వైద్య ఖర్చుల నిమ్మితం సీఎం రిలీఫ్ ఫండ్ రూ లక్ష చెక్కును ఎంపీపీ ముద్దన నగరాజకుమారి అందచేశారు. పేదల వైద్య ఖర్చుల నిమిత్తం చేయూతనందించే సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల రాధాకృష్ణ, పి.శ్రీనివాసరావు, ఈదర శివ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ శైలజ

కాకుమాను: టీడీపీ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఎంపీపీ నక్కల శైలజ అన్నారు. మండల పరిధి కొమ్మూరులో శుక్రవారం సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ చైర్మన్ అగస్టీన్, ఉప సర్పంచి పీరా, స్థానిక వార్డు మెంబర్ సతీష్, మండవ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

31 వరకు అందరికీ ఇళ్ళు పథకం డీడీలు చెల్లించవచ్చు

- కమిషనర్ టీవీ రంగారావు



పొన్నూరు: పట్టణంలోని నిరుపేదలకు మంజూరైన అందరికీ ఇళ్ళు పథకం కింద బ్యాంక్ డిమాండ్ డ్రాఫ్టులు చెల్లించటానికి ఈ నెల 31వ తేదీ వరకు గడువును పొడిగించినట్లు శనివారం మున్సిపల్ కమిషనర్ టీవీ. రంగారావు తెలిపారు. జి ప్లస్ త్రీ గృహ నిర్మాణ పథకం కింద పట్టణవాసులకు 2368 పక్కా గృహాలు మంజూరయ్యాయి. ఇప్పటివరకు లబ్ధిదారుల వాటా కింద కేటగిరి-1లో 474 మందికి గాను 335 మంది రూ. 500 చొప్పున డీడీలు చెల్లించారు. కేటగిరి-2లో 1657 మందికి గాను 957 మంది రూ. 12,500, కేటగిరి-3లో 237 మందికి గాను 170 మంది రూ. 25 వేలు డీడీలు చెల్లించారని కమిషనర్ టీవీ రంగారావు వివరించారు. పై మూడు కేటగిరీల కింద మొత్తం 906 మంది లబ్ధిదారులు డీడీలు చెల్లించటానికి ఈ నెల 31 తేదీ వరకు గడువు పొడిగించినట్లు ఆయన తెలిపారు.

24 వేల హెక్టార్లలో వరినాట్లు పూర్తి

ఏడీఏ సీహెచ్ తిరుమలాదేవి



పొన్నూరు: పొన్నూరు డివిజన్ పరిధిలోని చుండూరు, చేబ్రోలు, అమృతలూరు, పొన్నూరు మండలాల్లో 24 వేల హెక్టార్లలో వరినాట్లు పూర్తయ్యాయని స్థానిక ఎడిఎ సి.హెచ్. తిరుమలాదేవి శనివారం తెలిపారు. వెదసాగు ద్వారా 11 వేల హెక్టార్లు, వరినాట్ల ద్వారా 13 వేల హెక్టార్లలో వరినాట్లు వేశారన్నారు. ఇంకా 8 వేల హెక్టార్లలో వరినాట్లు పూర్తికావాల్సి ఉందన్నారు. ఈ నెలాఖరులోగా మిగిలిన వరినాట్లు పూర్తవుతాయన్నారు. ఇతర రకాల పంటలు పదివేల హెక్టార్లలో సాగుచేస్తున్నారన్నారు. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షం రైతులకు ఎంతో మేలు చేస్తుందని, వర్షంతో వేసిన వరినాట్లు దుబ్బులు చేసి అధిక దిగుబడి వస్తుందన్నారు. చీడపీడలు కూడా తొలగిపోయి వరి పైరు ఆరోగ్యంగా ఉంటుందన్నారు.

విద్యార్థులు నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలి



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న మేజిస్ట్రేట్ ఎస్.శ్రీనివాస్


పొన్నూరుటౌన్: విద్యార్థులు నేర ప్రవృత్తికి దూరంగా ఉండి ఇష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్రీనివాస్ అన్నారు. మండల పరిధి పచ్చలతాడిపర్రు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వట్టికూటి లీలా ప్రసాద్ అధ్యక్షత వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మేజిస్ట్రేట్ శ్రీనివాస్ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చేసిన చట్టాల గురించి, విద్యా హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. అలాగే బాల నేరస్తులకు అమలవుతున్న శిక్షలు తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.భాగ్యలక్ష్మి, న్యాయవాదులు పి.జయరాజు, షేక్ బాజీసాహెబ్, షేక్ మగ్బుల్‌బేగ్, ఎం.డి.ఆర్.కె.విఠల్‌ప్రసాద్, ఏజీపీ గండు శ్రీనివాసరావు, అదాలత్ సభ్యుడు తాళ్ళూరి నారాయణరావు పాల్గొన్నారు. పట్టణంలోని స్థానిక సివిల్ కోర్టులో శనివారం జరిగిన లోక్ అదాలత్ మూడు క్రిమినల్, రెండు ప్రీ లిటిగెంట్ కేసులు మేజిస్ట్రేట్ శ్రీనివాస్ పరిష్కరించారు.

సినిమా గైడ్

శ్రీలక్ష్మి	వివేకం
పీవీఎస్	నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	అర్జున్ రెడ్డి
సుబ్బరాయ	జయ జానకీ నాయక

ప్రత్తిపాడు వార్తలు

వాడ వాడలా చవితి వేడుకలు


ప్రత్తిపాడులో కొలువు తీరిన గణనాథుడు

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు మండలంలో వినాయక చవితి వేడుకలు కన్నుల పండువలా జరిగాయి. గణపతి బొప్పా మోరియా అంటూ అన్ని వీధులు మారు మ్రోగు పోయాయి. చవితి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద భక్తులు భారీ ఏర్పాట్లు చేశారు. విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పండుగ రోజున అత్యధిక సంఖ్యలో భక్తులు విగ్రహాల వద్ద పూజలలో కూర్చున్నారు.

వట్టిచెరుకూరు మండలంలో....

వట్టిచెరుకూరు : మండల వ్యాప్తంగా శుక్రవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా ప్రతిష్టించుకున్న విఘ్నేశ్వరుడికి వేద పండితులు, పురోహితుల మంత్రోశ్చరణలతో స్వామికి నీరాజనాలు పలికారు. మండల వ్యాప్తంగా సుమారు 50 విగ్రహాలు ప్రత్యేక పూజలు అందుకున్నాయి. గ్రామస్థులు పలువురు ప్రత్యేక పూజలను నిర్వహించుకున్నారు. మండలంలోని పుల్లడిగుంటలో శుక్రవారం వినాయక ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. జడ్పీటీసీ ఉప్పుటూరి సీతామహాలక్ష్మి, చిన రాములు దంపతులు వినాయక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. మం డల పరిధిలోని లేమల్లెపాడు గ్రామంలో రామమందిరం వద్ద ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి నిమ్మజ్జన కార్యక్రమం శనివారం జరిగింది. స్థానిక యువకులు ఏర్పాటు చేసిన ఈ విగ్రహానికి భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేసి ప్రసాదాలను పంపిణీ చేశారు.

'హామీల అమలులో ప్రభుత్వం విఫలం'


పొన్నూరులో జరిగిన నవరత్నాలు సభలో మాట్లాడుతున్న వైసిపి గుంటూరు పార్లమెంటు నియోజక ఇన్‌చార్జి లావు శ్రీకృష్ణదేవరాయలు, పక్కనే మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ, కిలారు రోశయ్య, బొల్లా బ్రహ్మనాయుడు తదితరులు

పొన్నూరు: తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వంద వాగ్ధానాల్లో నెరవేర్చిందేమీ లేదని గుంటూరు పార్లమెంటు వైసీపీ ఇన్‌చార్జి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. పొన్నూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీవెంకటసీతారామ కళ్యాణమండపంలో శనివారం జరిగిన నవరత్నాలు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బెల్టు షాపులు తొలగిస్తామని ప్రకటించిన్నప్పటికీ యథేచ్ఛగా నిర్వహిస్తున్నారన్నారు. సభకు అధ్యక్షత వహించిన మాజీ ఎమ్మెల్యే, నియోజక వర్గ వైసీపి ఇన్‌చార్జి రావి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి పక్షనేత జగన్మోహనరెడ్డి ప్లీనరీలో ప్రకటించిన తొమ్మిది పథకాలు ప్రజలలో వైసీపీపై విశ్వాసాన్ని పెంచాయన్నారు. వినుకొండ నియోజక వర్గ వైసీపీ ఇన్‌చార్జి బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు టీడీపీ నాయకులు రాష్ట్రాన్ని దోచేస్తున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. గుంటూరు వైసీపీ నగర అధ్యక్షుడు లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బూత్‌కమిటీ సభ్యులు, కన్వీనర్లు కార్యకర్తలు సుశిక్షితులైన సైనికుల్లా పార్టీ విజయానికి పనిచేయాలన్నారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే రావివెంకటరమణ, బొల్లా బ్రహ్మనాయుడు, లావు శ్రీకృష్ణదేవరాయలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయంచేయాలని కోరుతూ రావి వెంకటరమణకు పలువురు అగ్రిగోల్డ్ ఏజంట్లు వినతి పత్రాన్ని అందచేశారు. సభలో వైసీపి రాష్ట్ర వైసీపి రాష్ట్రపార్టీ నాయకుడు కిలారు రోశయ్య, జిల్లా నాయకులు మందపాటి శేషగిరిరావు, డైమండ్ బాబు, బొనిగల షేకుప్రసాద్, సునీల్, బండారు సాయిబాబు, ఉయ్యూరు సతీష్‌రెడ్డి, సర్పంచి ఆళ్ళ వీరరాఘవమ్మ, ఆకుల వెంకటేశ్వరావు, డాక్టర్ రూత్‌రాణి, డాక్టర్ రవీంధ్రనాథ్‌ఠాగూర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ సహకారం

పొన్నూరు ఎమ్మెల్యే నరేంద్రకుమార్


పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

పొన్నూరుటౌన్: గ్రామాలు అభివృద్ధి చెందటానికి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు మంజూరు చేస్తోందని ఎమ్మెల్యే, సంగండెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ తెలిపారు. మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామంలో నూతన పంచాయతీ కార్యాలయ భవనానికి శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద రూ. 15 లక్షలతో పంచాయతీ కార్యాలయ భవనాన్ని నిర్మించనున్నారు. భూమి పూజ శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత అభివృద్ధికి నిధుల లేమి అడ్డంకిగా మారిందన్నారు. అయినా ప్రభుత్వం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రతి గ్రామంలో అంతర్గత రహదారుల నిర్మాణాన్ని పెద్దఎత్తన చేపట్టినట్లు చెప్పారు. మండలంలో పచ్చలతాడిపర్రు, వడ్డిముక్కల, ఆరెమండ, బ్రాహ్మణకోడూరు, పెదపాలెం, దండమూడి గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాలు శిథిలమైపోయినందున కొత్త భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే ఐదు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. సమావేశం అనంతరం స్థానికులందరిని అడిగి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, సంగండెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు, గ్రామ సర్పంచి దొండపాటి నిరంజిని, భూపాల్, ఎంపీటీసీ సోమేపల్లి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు మాదల వెంకటేశ్వరరావు, గరిగంటి సాయిబాబు, యక్కటి పద్మారావు, సూరిశెట్టి శ్రీనివాసరావు, బద్దెన మురళీకృష్ణ, బండ్లమూడి బాబూరావు, షేక్ హజరత్‌అలీ, ధూళిపాళ్ళ నాగేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు మండవ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేత

పెదనందిపాడు: స్థానిక లయన్స్ మాంటిస్సోరి పాఠశాలలో గతేడాది పదో తరగతిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు శనివారం పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి శేషగిరిరావు ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని చదివినట్లయితే గమ్యం సుగమం అవుతుందన్నారు. అదేవిధంగా దాత విశ్రాంత మిలటరీ ఆఫీసర్ గేరా రత్నం కూడా తన వంతు సహకారం అందించినట్లు తెలిపారు. ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన వి.మోహన్, డీఆర్‌డీఏలో సీట్లు సాధించిన జి.షబీనా, జి.కరిష్మా, పి.స్వప్న, జి.ప్రసన్న కుమారి, ఎం.కావ్యలకు నగదు అందచేసి దుశ్శాలువాలతో సత్కరించారు.

రేపు పొన్నూరులో బ్యాంకర్ల సమావేశం

గుంటూరు : పొన్నూరులో సోమవారం బ్యాంకర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు లీడ్ బ్యాంక్ మేనేజర్ మానం సుదర్శనరావు ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3.30 గంటలకు పొన్నూరు ఎంపీడీవో కార్యాలయంలో బ్యాంకర్ల సమావేశం జరుగుతుంది. సమావేశంలో పొన్నూరు పురపాలక సంఘం, చెరుకుపల్లి, పొన్నూరు, పిట్టలవానిపాలెం, చేబ్రోలు, చుండూరు మండలాల పరిధిలోని బ్యాంక్ మేనేజర్లు, అధికారులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటారు.

ఇద్దరి అరెస్టు

వట్టిచెరుకూరు : మండలంలోని చింతపల్లిపాడు గ్రామంలో బంగారు ఆభరణాలకు మెరుగు పెట్టుకునే పౌడర్ మా వద్ద ఉందని గ్రామంలో సంచరిస్తున్న ఇద్దరిని వట్టిచెరుకూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాహుల్ సోనాల్, సోనా రాహుల్ ఇరువురు బీహార్‌కు చెందిన వారుగా పోలీసులు అనుమానిస్తున్నారు. వట్టిచెరుకూరు ఎస్సై అశోక్ వీరిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బాధితులకు సీఎం సహాయ నిధి అందజేత


సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

చేబ్రోలు: అనారోగ్యంతో ఆర్థిక బాధలు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరికి తెలుగుదేశం ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. చేబ్రోలు గ్రామంలోని శనివారం మండలంలో చేబ్రోలు, సుద్దపల్లి, నారాకోడూరు గ్రామాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల వెంకటేశ్వరరావుకు రూ. 15 వేలు, వేజండ్ల గ్రామానికి చెందిన షేక్ బేగంకు రూ. 40 వేలు, సుద్దపల్లి గ్రామానికి చెందిన మట్టుపల్లి బ్రహ్మయ్యకు రూ. 1.70 లక్షలు, నారాకోడూరు గ్రామానికి చెందిన గోరంట్ల ఇందిరమ్మకు రూ. 70 వేలు, భావన శ్రీనివాసరావుకు రూ. 30 వేలు, వెలగా శివయ్యకు రూ. 30 వేలు, రావిపాటి సాంబయ్యకు రూ. 50 వేలు, తోట పవన్‌కుమార్‌కు రూ. 1.50 లక్షలు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు గుండవరంలో ఎమ్మెల్యే పర్యటన

మండలంలోని గుండవరం గ్రామంలో ఆదివారం ఉదయం పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ రూ. కోటితో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. గుండవరం గ్రామంలో సీసీ రోడ్లు, కల్వర్టులు, పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన, శ్మశాన వాటిక ప్రారంభోత్సవం, గుంటూరు డొంకరోడ్డు శంకుస్థాపన, పాఠశాలలో సరస్వతి విగ్ర హం ప్రారంభోత్సవం, దాత మునగా రాము పాఠశాల విద్యార్థులకు బూట్లు పంపిణీ కార్యక్రమాలు జరుగతాయని వెల్లడించారు. అనంతరం మండల కేంద్రం చేబ్రోలులో రూ. 93 లక్షలతో నూతన మోడల్ పోలీస్ స్టేషన్‌కు భూమి పూజ కార్యక్రమం జరుగుతుందన్నారు. టీడీపీ మండల పార్టీ కార్యాలయంలో 13 గ్రామాలకు చెందిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఎమ్మెల్యే అందిస్తారన్నారు.

ప్రతి ఒక్కరిలో సేవా గుణం ఉండాలి

ప్రత్తిపాడు: మదర్ థెరిస్సాలా ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి వుండాలని డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గంగిరెడ్డి చెన్నారెడ్డి అన్నారు. ప్రత్తిపాడు మండల పరిధిలోని బొర్రావారిపాలెంని మదర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో శనివారం మదర్‌థెరిస్సా జయంతి జరిగింది. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్దులకు బియ్యం, కందిపప్పు, పప్పులు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవకు నిలువెత్తు రూపం థెరిస్సా అని కొనియాడారు. సమాజంలో ఎన్నో రకాల రుగ్మతలు వున్నాయని, వాటిని తొలగించడానికి ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో పోతురాజు లక్ష్మీనారాయణ, షేక్ శిలార్, షేక్ షబ్బీర్, బాపతు సాంబిరెడ్డి, గంగిరెడ్డి శివారెడ్డి తదితరులు ఉన్నారు.

వైద్యశాల అభివృద్ధికి నిధులను ఖర్చు చేయాలి: ఎంపీపీ

భట్టిప్రోలు: ప్రభుత్వ నిధులు వైద్యశాల అభివృద్ధికి ఖర్చు చేయాలని ఎంపీపీ సుధ అన్నారు. మండలంలోని వెల్లటూరు ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం శనివారం వైద్యశాల ఆవరణలో జరిగింది. సమావేశంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ సుధ మాట్లాడుతూ వైద్యశాలను పరిశుభ్రంగా ఉంచాలని, రోగులతో బాధ్యతాయుతంగా వ్యవహరించి వైద్యసేవలను అందించాలన్నారు. అభివృద్ధి నిధులు రూ.1.75 లక్షలతో వైద్యశాలలో వసతులు, వైద్యానికి అవసరమైన పరికరాలను కొనుగోలు చేయాలన్నారు. ఆయా జీతం, స్టేషనరీ, శానిటేషన్, వసతుల కల్పన తదితర అంశాలపై కమిటీ సభ్యులు చర్చించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బండారు కుమారి, ఎంపీడీవో సాంబశివరావు, వైద్యులు ఎ.సీతాకుమారి, రామలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి పూజలు



రేపల్లె వర్తకసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక పందిరిలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనగాని, మాజీ ఎమ్మెల్యే దేవినేని

రేపల్లె: వినాయక చవితిని పురస్కరించుకుని పట్టణం, మండలంలోని గ్రామాల్లోని పలు వీధుల్లో భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి చవితి పూజలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావు, చైర్మన్ తాడివాక శ్రీనివాసరావులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చావలివారివీధిలో నిమ్మగడ్డ బాలాజీ, రాజ్యలక్ష్మి దంపతులతో 13వ వార్షికోత్సవ వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. ప్రకాశం రోడ్డులో రేపల్లె వర్తక సంఘం ఆధ్వర్యంలో, పాత పట్టణంలో ఆర్యవైశ్య యువత ఆధ్వర్యంలో, కృష్ణాటాకీస్ రోడ్డులోని టూ వీలర్ మోటార్ మెకానిక్ సంఘం ఆధ్వర్యంలో, ఏబీఆర్ డిగ్రీ కళాశాల ఎదుట అగ్నికుల క్షత్రియ సేవా సంఘం, ఉప్పూడి రోడ్డులోని 11, 12 వార్డులలోని సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని అరవపల్లి గ్రామంలో గణేష్ భక్తబృందం ఏర్పాటు చేసిన వినాయక పూజల్లో, పట్టణంలోని 28 వార్డుల్లో జరిగిన వినాయక చవితి పందిళ్ళలో ఎమ్మెల్యే అనగాని, మాజీ ఎమ్మెల్యే దేవినేని, చైర్మన్ తాడివాక పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ టికెవి గుప్త, మార్కెట్‌యార్డు చైర్మన్‌లు వేములపల్లి సుబ్బారావు, పంతాని మురళీధరరావు, జడ్పీటీసీలు కాగితాల సుబ్బారావు, మేకా వెంకట శివరామకృష్ణ, పీసీసీ కార్యదర్శి మోపిదేవి శ్రీనివాసరావు, బడుగు ఝుకోవ్, దామెర్ల రాజారావు, కొల్లూరు వాసులు వినాయక చవితి పూజల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. వైసీపీ నాయకులు గడ్డం రాధాకృష్ణ, కొమ్మూరు వీరబ్రహ్మేంద్రస్వామి తదితర నాయకులు పట్టణంలోని పందిళ్ళల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. **చెరుకుపల్లిలో...:** స్థానిక వీరరాఘవపేటలో శ్రీ సీతారామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బంగారు పూత రంగులలో ఏర్పాటు చేసిన భారీ గణనాధుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. జైహింద్ టాకీస్ బజార్‌లో శ్రీ రాఘవయూత్, లక్ష్మీవీవర్స్ కాలనీలో హరియూత్, గౌడపాలెంలో శ్రీరామాయూత్, గుళ్ళపల్లి రఘు సెంటర్‌లో నాగ



ప్రకాశం రోడ్డులో, రైలుపేట సమీపంలో ఏర్పాటు చేసిన విగ్రహాలు



ఏబీఆర్ డిగ్రీ కళాశాల ఎదుట ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వైసీపీ నాయకులు

యూత్, ఆటోవర్కర్స్ యూనియన్, సంతబజార్, కాపుల బజార్, బ్రాహ్మణ బజార్, కొత్తపేట కాపుల బాజర్ రామాలయం, గూడవల్లి, నడింపల్లి, ఆరుంబాక తదితర ప్రాంతాల్లో భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. **నిజాంపట్నంలో:** నిజాంపట్నం మెయిన్ బజార్‌లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద మోపిదేవి హర్‌నాధ్‌బాబు, నర్రా సుబ్బయ్య ప్రత్యేక పూజలుచేశారు. బొర్రావారిపాలెంలో ఏర్పాటుచేసిన విగ్రహం వద్ద రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు పూజలు చేశారు.

భట్టిప్రోలులో: మండలంలోని పలు గ్రామాల్లో గణనాధులకు శనివారం పూజలు నిర్వహించి మేళతాళాలు, కనకతప్పెట్లతో నిమజ్జనానికి తరలించారు. రథం సెంటర్‌లో అద్దేపల్లి, భట్టిప్రోలు పద్మశాలీయ యువజన సంఘం, అద్దేపల్లి కాలువ వద్ద, సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానం, వెల్లటూరు యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు.

కో-ఆపరేటివ్ బ్యాంక్‌లో 11 నామినేషన్ల ఉపసంహరణ

రేపల్లె: రేపల్లె కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ ఎన్నికలలో 19 మంది నామినేషన్ వేయగా 11 మంది విత్‌డ్రా అయినట్లు కొర్రపాటి రామ్మోహన్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలసి బ్యాంక్ విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో గోగినేని వెంకట సుబ్బారావు, ధనుంజయరావు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ మండల్‌కు ఘన నివాళి

నిజాంపట్నం: బీసీల అభ్యున్నతికి కృషి చేసిన బీసీ మండల్ 99వ జయంతిని శనివారం బొర్రావారిపాలెంలో గ్రామంలో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, మేజిస్ట్రేట్‌గా, శాసనసభ్యునిగా, పార్లమెంటు సభ్యునిగా పదవులు నిర్వహించి, బీసీల సంక్షేమంపై ఉద్యమాలు చేసిన వ్యక్తి మండల్ అని కొనియాడారు. బీసీల అభివృద్ధికి మండల కమిషన్ చేసిన 40 సూత్రాలను అమలుచేస్తే ప్రధానమంత్రి బీసీల పక్షపాతిగా పేరు పొందుతారన్నారు. కార్యక్రమంలో గుడారంకయ్య, సోమయ్య, ఉప్పాల వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

భట్టిప్రోలు: గ్యాస్ పొయ్యిలను వినియోగించి మధ్యాహ్న భోజనాన్ని శుచి శుభ్రంగా భోజనాన్ని విద్యార్థులకు వడ్డించాలని ఎంపీపీ వాకా సుధ, జడ్పీటీసీ కుమారిలు అన్నారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో శనివారం మండలంలోని 53 ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని గ్యాస్ వినియోగించి మాత్రమే తయారు చేయాలని గ్యాస్ కనెక్షన్‌ను దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులదేనన్నారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా గ్యాస్ వినియోగం వాడకంపై నిర్వాహకులకు అవగాహన కల్పించాలని కోరారు.

కార్యక్రమంలో ఎంపీడీవో జి సాంబశివరావు, ఎంఈవో నారాయణ, సాయిజ్యోతి గ్యాస్ కంపెనీ ప్రతినిధి సునీల్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయులకు గ్యాస్ కనెక్షన్‌లను అందిస్తున్న ఎంపీపీ సుధ, జడ్పీటీసీ కుమారి

మదర్ థెరిసా సేవలు ఆదర్శనీయం: ఎమ్మెల్యే



మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రేపల్లె: రెండో ప్రపంచ యుద్ధ కాలంలో భారతీయులకు మదర్ థెరిస్సా చేసిన సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మదర్‌థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశువులకు, కుష్టురోగులకు, ముసలివారి కోసం శిశుభవన్, నిర్మల్ హృదయ్ ఆశ్రమాలు కల్పించి జీవితాంతం పలు సేవలందించారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పంతాని మురళీధరర్‌రావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మహిళా యునెస్కో క్లబ్‌లో...

మదర్‌థెరిసా జన్మదిన వేడుకలను మదర్‌థెరిసా మహిళా యునెస్కో క్లబ్ ఆఫ్ రేపల్లె సభ్యులు శనివారం స్థానిక రేపల్లె చిల్డ్రన్ హోం అనాధ శరణాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత మదర్ థెరిస్సా చిత్రపటానికి క్లబ్ డైరెక్టర్ ఝూన్సీలక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మదర్ థెరిస్సా చేసిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. పేదల సేవకే తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. అనంతరం బియ్యాన్ని హాస్టల్‌కు అందించారు. విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాబూ రాజేంద్రప్రసాద్ యునెస్కో క్లబ్ డైరెక్టర్ దాసరి స్వతంత్ర ప్రసాద్, క్లబ్ సభ్యులు షేక్ ఆస్మా, సిబ్బంది పాల్గొన్నారు.

భట్టిప్రోలులో...

భట్టిప్రోలు: మండలంలోని వెల్లటూరు ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో శనివారం మదర్ థెరిసా జయంతిని నిర్వహించారు. హెచ్‌ఎం కొడాలి లక్ష్మీకాంతారావు ఆధ్వర్యంలో మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా మదర్ థెరిసా జయంతి వేడుకలు నిర్వహించామన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని పద్మజ, విద్యాకమిటీ చైర్మన్ బి.హేమలత, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



హాస్టల్‌కు బియ్యాన్ని అందిస్తున్న క్లబ్ డైరెక్టర్ ఝూన్సీ లక్ష్మి

మొక్కలు నాటిన పరిటాల యూత్

రేపల్లె: పర్యావరణ పరిరక్షణలో భాగంగా మండలంలోని నల్లూరుపాలెం గ్రామంలో పరిటాల యువసేన అధ్యక్షుడు అమిరినేని ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం రోడ్డుకు ఇరు వైపులా సుమారు వంద మొక్కలు నాటారు.

కార్యక్రమంలో శివరామకృష్ణ, గణేష్, పార్థూ, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.



సినిమా గైడ్

శ్రీకృషా	ఫిదా
బసవేశ్వర	జయ జానకి నాయకా

మదర్ థెరిసా జయంతి

సత్తెనపల్లి: భవిష్య పాఠశాల డైరెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఆదరణ వృద్ధుల ఆశ్రమం, పరివర్తన పాఠశాలలో భవిష్య పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మదర్‌థెరిసా జయంతిని ఘనంగా నిర్వహించారు. పరివర్తనకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఆదరణలో వృద్ధులకు వంటగ్యాస్, పొయ్యిలను అందించారు. ముందుగా మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రోటరీక్లబ్ పట్టణశాఖ ఆధ్వర్యంలో శనివారం మదర్‌థెరిసా జయంతిని ఘనంగా నిర్వహించారు. హోలీఫ్యామిలీ ఆసుపత్రి వద్ద ఉన్న మదర్‌థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఏ మారుతి, కార్యదర్శి బి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

స్వచ్ఛనపల్లి... స్వర్గపురి

స్వచ్ఛమేవ జయతే సత్తెనపల్లి విజయగీతిక పుస్తకావిష్కరణ



పుస్తకావిష్కరణ చేస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్ నరసింహన్, స్పీకర్ కోడెల శివప్రాదరావు, సీఎం చంద్రబాబు తదితరులు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: సత్తెనపల్లి అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు చేస్తోన్న కృషిని ప్రతిబింబిస్తూ రూపొందించిన స్వచ్ఛమేవ జయతే సత్తెనపల్లి విజయగీతిక పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. శనివారం అమరావతి రాజధాని వెలగపూడిలో ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడుకు జరిగిన పౌరసన్మానంలో ఈ కార్యక్రమం కూడా జరిగింది. వెంకయ్యనాయుడు, సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ చేతుల మీదగా పుస్తకాలను ఆవిష్కరింప చేశారు. పుస్తకం గురించి సీనియర్ జర్నలిస్టు పొత్తూరి వెంకటేశ్వరరావు వివరించారు. సత్తెనపల్లి అభివృద్ధిలో అన్ని గ్రామాలు, ప్రతీ ఇంటిని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు భాగస్వామ్యం చేశారు. ప్రతీ నియోజకవర్గం సత్తెనపల్లిలా అభివృద్ధి చెందాలని ప్రతీ ఒక్కరూ కాంక్షించేలా చేస్తోందన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మింప చేశారు. శ్మశానవాటికలను స్వర్గపురులుగా తీర్చి దిద్దారు. నరసరావుపేట నియోజకవర్గంలోని కోటప్పకొండని ఒక ఆధ్యాత్మిక, పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేశారని తెలిపారు.

విద్యార్థులు లక్ష్యంతో విద్యనభ్యసించాలి



ఫ్రెషర్స్‌డే వేడుకల్లో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి

సత్తెనపల్లి: విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి అన్నారు. స్థానిక కృష్ణవేణి జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన రామస్వామి మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, ఈ దశలోనే లక్ష్యం నిర్ధేశించుకొని చదివితే జీవితంలో ఉన్నతస్థానాన్ని చేరుకోవచ్చన్నారు. తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యను అభ్యసించాలన్నారు. ముందుగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. . కార్యక్రమం లో సబ్‌జైల్ సూపరింటెండెంట్ సురభి అంజయ్య, కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ పాతూరి శ్రీనివాసరావు, డైరెక్టర్ వీరవల్లి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ కావూరి రాజేంద్ర ప్రసాద్, ఎస్వీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టీవీ రమణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీలక్ష్మి టాకీస్	నేనే రాజు నేనే మంత్రి
ఈశ్వరసాయి	అర్జున్ రెడ్డి
సాయికృష్ణ	జయ జానకి నాయక
నాజ్(పేరేచర్ల)	వివేకం

భక్తిశ్రద్ధలతో వినాయకచవితి

సత్తెనపల్లి: పట్టణంలో శుక్రవారం వినాయకచవితిని ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని పలు వీధుల్లో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల్లో గణనాథుడు కొలువుతీరారు. స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి ఆధ్వర్యంలో వినాయకచవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు చౌటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. గాంధీ బొమ్మల సెంటర్‌లో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణనాథుని ప్రతిమ భక్తులను ఆకట్టుకుంది. 22వ వార్డులో పట్టణ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేసిప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయం సెంటర్, కోటమ్మ సత్రం, మార్కెట్ ఏరియా, కొత్తపేట, ఇంకా పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గృహాల్లో కూడా ప్రజలు వినాయక పూజలు చేసుకున్నారు. పట్టణ తెలుగు యువత మాజీ అధ్యక్షుడు యెల్లినేడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డాక్టర్ కోడెల సత్యనారాయణ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా శుక్రవారం అమరావతి బస్టాండ్ సెంటర్‌లో వెయ్యికు పైగా మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. పట్టణంలోని రాజీవ్‌గాంధీ కూరగాయల మార్కెట్ యూత్ ఆధ్వర్యంలో మార్కెట్ వద్ద వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటుచేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం అన్నదానం నిర్వహించగా అన్నదానాన్ని కూరగాయల వ్యాపారి బి భానుప్రసాద్ ప్రారంభించారు. రాజీవ్‌గాంధీ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో కూడా విగ్రహాన్ని ఏర్పాటుచేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వడ్డవల్లి యూత్ ఆధ్వర్యంలో జెండా చెట్టు వద్ద 15 అడుగుల భారీ వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటుచేసి పూజలు నిర్వహించారు.

రూరల్ మండలంలో....

సత్తెనపల్లిరూరల్: వినాయకచవితి పండుగను మండల ప్రజలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్ని గ్రామాల్లోని ప్రధాన వీధు లతో పాటు పలు వీధులలో, పలు ఆలయాల వద్ద మండపాలు కట్టి వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేశారు. విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ముప్పాళ్ల మండలంలో....

ముప్పాళ్ళ: వినాయకచవితి పండుగను మండల ప్రజలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్ని గ్రామాల్లోని ప్రధాన వీధులతో పాటు పలు వీధులలో, పలు ఆలయాల వదంద మండపాలు కట్టి వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పలు గ్రామాల్లో ఏర్పాటుచేసిన భారీ వినాయకుని విగ్రహాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

మేడికొండూరు మండలంలో.....

మేడికొండూరు: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు భక్తి శ్రద్దలతో వైభవంగా జరుపుకున్నారు. మత సామరస్యానికి చిహ్నంగా పేరేచర్ల గ్రామంలో అనేక మంది ముస్లింలు వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్నారు. పాలడుగు గ్రామంలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా భారీ ఎత్తున అన్నదానం చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని శనివారం మేడికొండూరు జడ్‌పిటిసి సభ్యులు గుంటుపల్లి సాంబశివరావు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి ఆమతి సాయిబాబు పాల్గొన్నారు. పోలీసుల కౌన్సిలింగ్ కారణంగా ఎక్కువ శాతం వినాయక చవితి మండపాల నిర్వాహకులు తక్కువ శబ్దంతో మైకులు ఏర్పాటు చేశారు. గుండ్లపాలెం గ్రామంలో శనివారం వినాయక నిమజ్జన కార్యక్రమం జరిగింది.



స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు కార్యాలయంలో జరిగిన వినాయకచవితి వేడుకల్లో పాల్గొన్న యెల్లినేడి రామస్వామి, తదితరులు



ముప్పాళ్ల షాపింగ్ కాంప్లెక్స్‌లో, గోళ్ళపాడులో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాలు



పాలడుగు గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జడ్పీటీసీ సాంబశివరావు

కూరగాయల ధరలు

టమాటా - 51, వంకాయ-28, బెండకాయ - 16, బీరకాయ - 18-24, కాకరకాయ - 20- 25, పచ్చిమిర్చి - 25, క్యారెట్ - 46, క్యాబేజి- 20, గోరుచిక్కుడు - 24, దోసకాయ - 14, పొట్లకాయ - 16, క్యాలీఫ్లవర్ - 30, బంగాళదుంప - 16, బీట్‌రూట్ - 34, కీరదోస - 23, క్యాప్సికం -47, బీన్స్ - 58, చిక్కుడుకాయ - 34,చామదుంప - 26, దొండకాయ - 15-34, ఉల్లిగడ్డలు - 24, అరటికాయ - 5-6, మునగకాయ - 5-6 , ఆకుకూరలు కట్ట - 5 రూపాయలు

రూ. 13 వేల 600 ధర పలికిన లడ్డూ

సత్తెనపల్లి: స్థానిక కోర్టు ఆవరణలో వినాయకచవితి సందర్భంగా విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహం వద్ద శనివారం లడ్డూ వేలంపాట నిర్వహించగా 10 కేజీల బరువుగల లడ్డూను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా వెంకటేశ్వరరావు వేలంపాటలో 13 వేల 600 రూపాయలకు పాడి దక్కించుకున్నారు. లడ్డూను వెంకటేశ్వరరావుకు, సీనియర్ సివిల్ జడ్జి స్వర్ణరవికుమార్, జూనియర్ సివిల్ జడ్జి ఎస్ జయలక్ష్మిలు అందజేశారు. ముందుగా విగ్రహం వద్ద న్యాయమూర్తులతో పాటు న్యాయవాదులు పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు దివ్వేల శ్రీనివాసరావు, జొన్నలగడ్డ విజయకుమార్, రాజవరపు నరసింహారావు, సర్వేపల్లి సీతారామాంజనేయులు, లింగారెడ్డి, గంగూరి అజయ్, అంకాళ్ళ వెంకటేశ్వర్లు, తలతోటి ఆనంద్, దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామ సభలకు 17 అర్జీలు



రైతు వద్ద నుంచి అర్జీ స్వీకరిస్తున్న ఆర్ఐ నాగేశ్వరరావు

కంకణాలపల్లి, లక్కరాజుగార్లపాడు(సత్తెనపల్లిరూరల్): మండలంలోని కంకణాలపల్లి, లక్కరాజుగార్లపాడు గ్రామాల్లో శనివారం రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభల ముఖ్య ఉద్ధేశ్యం గురించి ఆర్ఐ నాగేశ్వరరావు రైతులకు వివరించారు. సమస్యలపై అర్జీలు అందిస్తే వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని రైతులకు చెప్పారు. కంకణాలపల్లిలో అడంగుల్లో నమోదుకు 4 అర్జీలు, పట్టాదారు పాసుపుస్తకం కొరకు ఒకటి, ఇతర అర్జీలు 1, లక్కరాజుగార్లపాడులో అడంగుళ్ నమోదుకు 7, ఫారం-3 కొరకు 2, 22- ఎ లిస్టులో సర్వే నెంబర్ తొలగింపుకు ఒకటితో పాటు ఇతర సమస్య పరిష్కారానికి ఒక అర్జీ వచ్చినట్లు ఆర్ఐ నాగేశ్వరరావు తెలిపారు. గ్రామసభల్లో సర్పంచ్‌లు కొబ్బరి సుబ్బారావు, గోపిదేశి శివయ్య, టిడిపి నాయకులు పుట్టి హనుమంతరావు, ఏఎస్ఓ శివబాబు, విఆర్వోలు సంధ్యాభారతి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ముప్పాళ్ల మండలంలో....

ముప్పాళ్ళ: మండలంలోని పలుదేవర్లపాడులో శనివారం జరిగిన రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభలో మూడు దరఖాస్తులు అందాయని డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీప్రసాద్ తెలిపారు. రైతులకు సంబంధించిన భూముల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు వారి గ్రామాల్లోనే గ్రామసభలు నిర్వహించి సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు సత్యం, శ్రీనివాసరావు, వీఆర్వోలు వెంకయ్య, రస్కిన్, రైతులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



నగరవనంలో విద్యార్థులతో కలసి మొక్కలు నాటుతున్న జడ్‌పిటిసి సాంబశివరావు

మేడికొండూరు: సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మేడికొండూరు జడ్‌పిటిసి సభ్యులు గుంటుపల్లి సాంబశివరావు సూచించారు. వనం మనం కార్యక్రమంలో భాగంగా పకృతి ఒడిలో ఒకరోజు కార్యక్రమాన్ని మండలంలోని పేరేచర్లలో గల నగరవనంలో శనివారం ప్రారంభించిన ఆయన మాట్లాడారు. పచ్చని చెట్ల మధ్యన స్వచ్ఛమైన గాలి ప్రతి మావుడికి అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈకార్యక్రమంలో పేరేచర్ల ఆపిల్, ఇంటెల్ హైస్కూలు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొని మొక్కలు నాటారు. అటవీ శాఖ రేంజ్ అధికారి జి. వెంకటేశ్వరరావు, డిప్యూటీ రేంజ్ అధికారి వి.వెంకటేశ్వరరావు, బీట్ అధికారులు ఎం. శ్యాకుమార్, షేక్ అబ్దుల్లా తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

అందరి సహకారంతోనే మండలాభివృద్ధి



మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బొర్రా కోటేశ్వరరావు

సత్తెనపల్లిరూరల్: సత్తెనపల్లి మండలం అభివృద్ధిలో ముందుందని ఎంపీపీ బొర్రా కోటేశ్వరరావు అన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారం ఉందన్నారు. మండలంలో నెలకొన్న సమస్యలను స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని తక్షణమే పరిష్కరింపజేస్తున్నారన్నారు. గర్నెపూడిలో అర్హులైన కొంతమందికి ఎన్‌టిఆర్ గృహాలు మంజూరు కాలేదని, జన్మభూమి కమిటీ సభ్యులు అర్హులను పక్కన పెడుతున్నారని ఎంపీటీసీ కాశిమాల ఓబయ్య అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గుడిపూడి పంచాయితీ ఇళ్ళ స్లాబ్ పూర్తయినా ఎన్ఆర్ఈజీఎస్ బిల్లు విడుదల చేయలేదని ఎంపీటీసీ మేడూరి రవీంద్రబాబు చెప్పారు. సమస్యలను పరిష్కరించనున్నట్లు ఎంపీడీవో చెప్పారు. నందిగామ, ఎస్సీ కాలనీ, లక్ష్మీపురం, గర్నెపూడి గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల సమస్య ఉందని, రెంటపాళ్ళ, గోగులపాడు గ్రామాల్లో ప్రతిరోజూ సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు విద్యుత్‌శాఖ రూరల్ ఏఈ టీఎస్ రాయుడు దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను పరిష్కరిస్తామని ఏఈ చెప్పారు. గర్నెపూడిలో ఫిల్టర్‌బెడ్లు మార్చాలని, ఆర్వో ప్లాంట్‌లో అధిక ధరలకు నీటిని అమ్ముతున్నారని ఎంపీటీసీ ఓబయ్య అధికారులకు ఫిర్యాదు చేశారు. నందిగామ ఎస్సీ కాలనీలో మూడు బోర్లు పాడయ్యాయని తెలపగా వాటిని బాగు చేయిస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ యాసిన్ చెప్పారు. అబ్బూరులో ఎస్సీ కార్పోరేషన్ రుణాలు మంజూరైనా లబ్ధిదారులను బ్యాంక్ మేనేజర్ ఇబ్బంది పెడుతున్నాడని ఎంపీడీవో దృష్టికి ఎంపీటీసీ గొర్రెపాటి సుశీల తీసుకువచ్చారు. ఇప్పటికే బ్యాంక్ మేనేజర్‌తో మాట్లాడామని, మరలా మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఎంపీడీవో చెప్పారు. మండలంలో పాడైపోయిన బోర్లు ఉంటే ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు తెలియజేస్తే వాటిని రిపేరు చేస్తారని, మెటీరియల్ కూడా అందుబాటులో ఉందని ఎంపీడీవోఓ చెప్పారు. గ్రామాల్లో సామూహిక మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, దొడ్లు కడితే నిధులు మంజూరు చేస్తామన్నారు. ముందుగా అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. పలు శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా అమలవుతున్న పథకాలను వివరించారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు దుగ్గి నాగరత్నం, మందాళ శంకరారెడ్డి, నిమ్మగడ్డ సుశీల, బలుసుపాటి లీలమ్మ, యాటగిరి సుబ్బాయమ్మ, నల్లబోతుల కోటేశ్వరమ్మ, మేడూరి రవీంద్రబాబు, పచ్చా సుధీర్, వద్దుల భూలక్ష్మీ, సర్పంచ్‌లు కొబ్బరి సుబ్బారావు, బాణావత్ శివబాయి, బోగాల బాపిరెడ్డి, ఈవోపీఆర్‌డీ వెంగళరావు, సూపరిండెంటెంట్ విలియమ్స్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఉద్యోగం ఇవ్వాలి

ముప్పాళ్ళ: హైకోర్టు ఆదేశాల మేరకు ముప్పాళ్ళ ఏపీఎస్ పీడీసీఎల్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో ఉద్యోగం ఇవ్వాలని తొండపి గ్రామానికి చెందిన ఓర్సు నరసింహారావు అన్నారు. ముప్పాళ్ళలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2015 మార్చి 30వ తేదీ వరకు తాను సబ్ స్టేషన్‌లో విధులు నిర్వహించానన్నారు. అప్పటి కాంట్రాక్టర్ కుందురు హనిమిరెడ్డికి ఏపీఎస్‌పీడీసీఎల్ ఇచ్చిన అధికారం మేరకు ఉద్యోగంలో తనను నియమించారని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు అక్రమంగా తనను తప్పించి 2015 మార్చి తర్వాత తొలగించారని, కోర్టుకు వెళితే తనను తిరిగి విధుల్లోకి తీసుకుకోవాలని కోర్టు తీర్పు చెప్పిందన్నారు. అయినప్పటికీ విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు స్పందించటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు ఆదేశాలు పాటించనందుకు ఒక అధికారికి 2 వేల రూపాయలు జరిమానా కూడా విధించిందన్నారు. అయినా అధికారులు స్పందించకపోవటంతో మరలా తాను హైకోర్టులో పిటిషన్ వేశానని, ఈ నెల 21వ తేదీన తనను విధుల్లోకి తీసుకోవాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని ఓర్సు నరసింహారావు తెలిపారు. అధికారులు స్పందించి కోర్టు తీర్పును అమలు చేయాలని కోరారు.

30న వైసీపీ మండల విస్తృతస్థాయి సమావేశం

సత్తెనపల్లిరూరల్: వైసీపీ మండల విస్తృతస్థాయి సమావేశం ఈ నెల 30వ తేదీ బుధవారం ఉదయం 9:30 గంటలకు కట్టమూరులో జరుగుతుందని మండల వైసీపీ కన్వీనర్ రాయపాటి పురుషోత్తం శనివారం తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బూత్‌కమిటీ కన్వీనర్లు, సభ్యులు సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

వృద్ధులకు చీరల పంపిణీ

సత్తెనపల్లి: పట్టణానికి చెందిన వైసీపీ నేత డాక్టర్ గజ్జల నాగభూషణరెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం ఆదరణ వృద్ధుల ఆశ్రమంలో ఆ పార్టీ నేతలు కొందరు నిర్వహించారు. నాగభూషణరెడ్డి కేక్‌ను కట్‌చేసి వృద్ధులకు పంపిణీ చేశారు. చీరలు కూడా వృద్ధులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మదమంచి రాంబాబు, నందిగం ఆదాం, గని, గార్లపాటి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

కాలనీవాసులకే ఇళ్ల పట్టాలు ఇవ్వాలి



డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న దళిత సంఘాల నాయకులు, గ్రామస్తులు

ముప్పాళ్ళ: మండలంలోని మాదల ఎస్సీ కాలనీలో నివసించే వారికే ఇళ్ళ పట్టాలను ఇవ్వాలని కాలనీవాసులు, పలు దళిత సంఘాల నాయకులు డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీప్రసాద్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. గతంలో కాలనీవాసులకు సర్వే నెంబర్ 141/2 డి లో ఇళ్ళపట్టాలను మంజూరుచేసి పట్టాలను ఇచ్చారుకానీ భూమిని అప్పగించలేదన్నారు.

పలుమార్లు అధికారులను కలిసిన ఫలితంలేదన్నారు. కొంతమంది స్వార్ధపరులు కాలనీవాసులతో కాకుండా గుంటూరు, మాచవరం గ్రామాలవారికి కూడా ఇళ్ళపట్టాలు ఇప్పించేలా చూస్తున్నారన్నారు. ఇటీవల నూతనంగా ఇళ్ళపట్టాలు మంజూరు అయిన వారి లిస్టులో ఇక్కడివారికి కాకుండా బయటవారి పేర్లు కూడా ఉన్నాయని, వారిని తొలగించి స్ధానికంగా ఉన్న నిరుపేదలకు పట్టాలు ఇచ్చేలా చూడాలని దరఖాస్తులో పేర్కొన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజాసంఘం జిల్లా అధ్యక్షులు డి కోటేశ్వరరావు, ప్రజాహక్కువేదిక రాష్ట్ర కన్వీనర్ టి హనుమశాస్త్రీ, పలు సంఘాల నాయకులు సిహెచ్ రాజు, బి స్వాములు, మల్లిఖార్జునరావు, వెంకటేశ్వర్లు, రమేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

నేడు ఏజీకేఎంలో కబడ్డీ పోటీలు

సత్తెనపల్లి: ఈ నెల 29వ తేదీ జాతీయ క్రీడా దినోత్సవం (హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి) పురస్కరించుకొని స్వామి వివేకానంద చైతన్యభారతి ఆధ్వర్యంలో పట్టణంలోని ఏజికెఎం డిగ్రీ కళాశాలలో ఈ నెల 27వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు చైతన్యభారతి అధ్యక్షుడు డాక్టర్ జి శ్రీధర్ శనివారం తెలిపారు.

సవరణ

శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్, మాచర్ల బ్రాంచి వారు ఈదిన పత్రికలో ది.16.08.2017 న ప్రకటించిన షేక్ సైదాసాహెబ్ గారి కుమారుడు ఆదంషఫీ గారికి సంబంధించిన హద్దులను ఈ క్రింది విధంగా చదువుకొనగలరు.

తూర్పు:- బజారు	14 అడుగులు
దక్షిణం:- గుండా కృష్ణమూర్తి తాలూకు ఇల్లు	32 అడుగులు
పడమర:- అడిగొప్పుల లక్ష్మయ్య ఇల్లు	14 అడుగులు
ఉత్తరం:- సింగు గంగాధర్ స్థలం	32 అడుగులు

బార్ అసోసియేషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

వినుకొండరూరల్: వినుకొండ బార్ అసోసియేషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, రిటర్నింగ్ అధికారి భీమవరపు శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 28న సంబంధిత అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, 29న ఉపసంహరణ, 31న మధ్యాహ్నం 2 వరకు పోలింగ్, సాయంత్రానికి ఫలితాలు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నికలకు గౌరవసభ్యులందరూ పాల్గొనాలని సూచించారు.

వినుకొండలో భారీ వర్షం


వర్షంధాటికి ధ్వంసమైన ట్రాన్స్‌ఫార్మర్


తిమ్మాయిపాలెం రోడ్డులో నిలిచిన వర్షపు నీరు

వినుకొండ: తెల్లవారుజాము నుంచి శుక్రవారం ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు 12 గంటల సేపు ఆగకుండా కురవడంతో రోడ్లపై నీరు నిలిచి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. ప్రధానంగా పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో కాలువల్లో ప్రవహించాల్సిన నీరు రోడ్లపైనే ప్రవహించింది. శివారుకాలనీలు ముట్ల కుంట, అంబేద్కర్‌నగర్, వెన్నపూసకాలనీ, సుందరయ్యనగర్, వడ్డెరకాలనీ, శృంగారవనం కాలనీ, రాజీవ్‌రజక కాలనీల్లో ఇళ్ల మధ్యలోకి నీరు చేరింది. పట్టణ నడిబొడ్డులో ఉన్న శివయ్యస్థూపం సెంటర్‌లో రోడ్డుపైనే పిల్ల కాలువ మాదిరిగా వర్షపునీరు ప్రవహించింది. ఇసుకవాగు బజారు, శృంగారపువనంకాలనీలు, మెయిన్‌రోడ్‌లోని వీధులన్నీ జలమయమయ్యాయి. ఆర్టీసీ డిపో, అరుణ థియేటర్ ఎదుట పోలీస్‌స్టేషన్, జూనియర్ కాలేజీలో వర్షపునీరు నిలిచి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వాసుపత్రి వెనుక ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె పడిపోయి ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసమైంది. పరిసర ప్రాంతాల ప్రజలకు కరెంటు సౌకర్యం లేక ఇబ్బందులు పడ్డారు.


రోడ్డుపై ప్రవహిస్తున్న ఇసుకవాగు


కొండ్రముట్లలో గృహాల్లోకి చేరిన మురుగు నీరు

ఆక్రమణల్లో సైడుకాల్వలు..
గృహాల్లోకి చేరుతున్న మురుగు నీరు


ఆక్రమణకు గురైన సైడుకాలువ

ఈపూరు: సైడు కాల్వలు ఆక్రమణకు గురికావడంతో వర్షపు నీరంతా గృహాల్లోకి చేరుతుంది. నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మండలంలోని కొండ్రముట్ల, కొచ్చర్ల గ్రామాల్లో మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తూ కుంటలను తలపిస్తుంది. ఇప్పటికే కొండ్రముట్ల ఎస్సీ కాలనీలో మురుగు నీరు గృహాల్లోకి చేరింది. కొచ్చర్ల గ్రామంలో ఆర్అండ్‌బీ రోడ్డుపై నీరంతా చేరింది. శుక్రవారం కురిసిన వర్షానికి అంకాళపరమేశ్వరీ ఆలయంలోకి నీరు చేరింది. ఆలయం ముందు కుంటలా మారి రాకపోకలకు భక్తులు నానా అవస్థలు పడుతున్నారు. సమస్య పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సైడుకాలువ ఇరువైపులా ఆక్రమణలను తొలగించి, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

సంగం డెయిరీ
బోనస్ పంపిణీ

నూజెండ్ల: మండలంలోని ములకలూరు గ్రామంలో శనివారం సంగం డెయిరీ డైరెక్టర్ గంగినేని హనుమంతరావు, మేనేజర్ యలవర్తి యోగేశ్వరరావులు పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ చేశారు. ములకలూరు గ్రామంలోని ఎ-సెంటర్‌కు రూ.5,98,355, బి-సెంటర్ రూ.1,07,315, సీ-సెంటర్ రూ.5,36,210, వెండర్ సెంటర్ రూ.1,17,691ను అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ సంగండెయిరీ రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని అధిక మొత్తంలో బోనస్ ఇచ్చి అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల సేకరణ కేంద్రం అధ్యక్షకార్యదర్శులు సుబ్బరామయ్య, వెంకటకోటేశ్వరరావు, సుబ్బమ్మ, వెంకట్రావు, శేషగిరి, రమేష్, సూపర్‌వైజర్లు రామకోటయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాడీవేడిగా మున్సిపల్ సమావేశం


సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సమీరాఖానమ్, కౌన్సిల్ సభ్యులు

వినుకొండ: మున్సిపల్ సాధారణ సమావేశం వాడీవేడిగా ముగిసింది. మొత్తం 22 అంశాలతో అజెండాను కౌన్సిల్ ముందు ఉంచగా, ఐదింటిని రద్దు చేసి మిగతా అంశాలను ఆమోదించారు. అజెండాలోని అంశాలను కౌన్సిల్ ముందు ప్రస్తావించేటప్పుడు వైసీపీ కౌన్సిలర్లు అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఇరు పార్టీల నేతల మధ్య మాటల వాగ్వివాదం జరిగింది. దీంతో మున్సిపల్ చైర్మన్ సమీరాఖానమ్ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి అంశాలను అడ్డుకోవడం సమంజసం కాదని హితవు పలికారు. 6వ అంశమైన చెరువుకు నీటిని అందించే కాలువను బాగు చేసి ఛాంబర్ ఎత్తుపెంచే అంశాన్ని వాయిదా వేయడంపై వైసీపీ కౌన్సిలర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతుంటే తాగునీటికి సంబంధించిన అంశాన్ని వాయిదా వేయడమేమిటని నిలదీశారు. దీంతో మున్సిపల్ చైర్మన్ సమీరాఖానమ్ దాటవేసే ప్రయత్నం చేస్తుండగా, తాగునీటి అంశాన్ని వాయిదా వేస్తూ ప్రజలను ఇబ్బంది పాలేస్తున్నారంటూ వైసీపీ సభ్యులు నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేసి వెళ్లిపోయారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పెండేల శ్రీనివాసరావు, సీనియర్ కౌన్సిలర్ సంద్రపాటి సైదా, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉధృతంగా గుండ్లకమ్మ వాగు


చీకటీగలపాలెం అడ్డరోడ్డు వద్ద ఉధృతంగా గుండ్లకమ్మ వాగు

వినుకొండరూరల్: భారీ వర్షానికి గుండ్లకమ్మ వాగు మండలంలోని అందుగులపాడు, అడ్డరోడ్, చీకటీగలపాలెం, మదమంచిపాడు గ్రామాల్లో శనివారం ఉధృతంగా ప్రవహిస్తోంది. గుండ్లకమ్మవాగులో నీరు సమృద్ధిగా ఉండటంతో రైతులు పొలాలు సాగు చేసుకునేందుకు, వినాయక నిమజ్జనానికి ఆసక్తి కనపరుస్తున్నారు.


మదర్ థెరిసా జయంతి నిర్వహిస్తున్న యాదవ సంఘ సభ్యులు

మదర్‌థెరిసా సేవలు మరువలేనివి

● అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దుల

వినుకొండరూరల్: మదర్‌థెరిసా సేవలు మరువలేనివని అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దుల వెంకటకోటయ్యయాదవ్ అన్నారు. స్థానిక ఎన్‌ఎస్పీ కార్యాలయం ఎదుట యాదవ సంఘం కార్యాలయాన్ని శనివారం ప్రారంభించి మదర్‌థెరిస్సా జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవసంఘం నాయకులు బొరిగొర్ల గోవిందరాజులు, యం. గురవయ్య, ఓ. శ్రీనివాస్, భాస్కర్ నారాయణ, కె.వెంకయ్య, నర్రా శ్రీను, అచయ్య తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా అందజేత

నూజెండ్ల: మండలంలోని ఐనవోలు గ్రామంలో చంద్రన్నబీమాను సీహెచ్. మేరికి ఏరియా కోఆర్డినేటర్ హనుమానాయక్ శనివారం అందజేశారు. గ్రామానికి చెందిన సీహెచ్. ఇశ్రాయేలు శుక్రవారం గుండెపోటుతో చికిత్స పొందుతూ గుంటూరులో మృతిచెందాడు. ఇశ్రాయేలు శావల్యాపురం వెలుగు కార్యాలయంలో సీసీగా విధులు నిర్వహిస్తున్నాడు. అతని మృతదేహాన్ని డీఆర్‌డీఏ పీడీ హబీబ్‌బాషా, కార్యాలయ సిబ్బంది గుంటూరు, ఐనవోలు గ్రామాల్లో సందర్శించి నివాళులర్పించారు. ఇశ్రాయేలు చంద్రన్నబీమా లబ్ధిదారుడై ఉండటంతో భార్యకు మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5వేలను ఏరియా కోఆర్డినేటర్ హనుమానాయక్, ఏపీఎం జి.సత్యానందం, బీమా మిత్ర అనురాధ అందజేశారు. ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

చెరువులు, కుంటల కళకళ

నూజెండ్ల : మండలంలో రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటలు కళకళలాడుతున్నాయి. మండలంలో శుక్రవారం ఉదయానికి 37.6మి.మీ, శనివారం ఉదయానికి 39.2 మి.మీ వర్షపాతం నమోదైంది. సమృద్ధిగా వర్షాలు పడటం గుండ్లకమ్మనది ప్రవహించడంతో సమీప గ్రామాల రైతులు వరిపైరును సాగుచేసేందుకు,మెట్టప్రాంతాల రైతులు పొగాకు, మిరప నాటేందుకు సిద్ధమవుతున్నారు. తీవ్ర వర్షాభావంతో ఎండుముఖం పట్టిన పంటలకు ఈ వర్షాలు మేలు చేశాయని అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


జలకళను సంతరించుకున్న నూజెండ్ల చెరువు

సీపీఎస్ ఉద్యోగుల మిలియన్ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ

వినుకొండ: విజయవాడలో సెప్టెంబరు 1న నిర్వహించనున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మిలియన్ మార్చ్ గోడప్రతులను పట్టణ సీఐ జి.శ్రీనివాసరావు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బి.శివరామయ్య, సీపీఎస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎ.పార్థసారధి తదితరులున్నారు.

భక్తిశ్రద్ధలతో గణనాథులకు పూజలు





వినుకొండ: కొండమెట్ల వద్ద వేంచేసిన వినాయకునికి ప్రత్యేకపూజలు చేస్తున్న వైసీపీ నేత బొల్లా, ఫ్యాన్సీ సెంటర్‌లో గణనాథునికి 11 అడుగుల అగరబత్తి సమర్పణ, ఈపూరు: వినాయకునికి పూజ చేస్తున్న భక్తులు



వినుకొండ: వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్ర, శనివారాల్లో వేడుకలను పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధాన కూడళ్లల్లో మండపాలలో కొలువు తీరిన గణనాథుడిని భక్తులు విశేషపూజలు నిర్వహించారు. వివిధ ఆకృతుల్లో ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన బొజ్జగణపయ్య విగ్రహాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రధానంగా స్థానిక ఫ్యాన్సీ సెంటర్‌లో 15అడుగుల గణనాథుడి ప్రతిమను ఏర్పాటు చేశారు. సురేష్‌మహల్ రోడ్డు, పాటిమీద బజారు,సీతయ్యనగర్, రంగనాయస్వామి గుడి, చేపబిల్డింగ్ సెంటర్, మెయిన్‌బజారు, బోసుబొమ్మ సెంటర్, పెదబోరింగ్ సెంటర్, డబ్బాసెంటర్, మార్కాపురం రోడ్డు, కుమ్మరిబజారు, అంకాలమ్మపేట, కొత్తపేట, రెడ్డినగర్, విష్ణుకుండినగర్ నందు ఏర్పాటు చేసిన గణనాథులకు భక్తులు విశేషపూజలు చేస్తున్నారు. వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లా బ్రహ్మనాయుడు కొండమెట్ల వద్ద గల గణేషుని ఆలయంలో పూజలు నిర్వహించారు. ఫ్యాన్సీ సెంటర్‌లోని గణేషుడికి 11 అడుగుల అగరబత్తిని అంబికాదర్బార్‌బత్తి సౌజన్యంతో సమర్పించారు.

● **ఈపూరు:** వినాయక చవితి వేడుకలు మండల గ్రామాల్లో శుక్రవారం జరుపుకున్నారు. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. అత్యధికంగా కొచ్చర్లలో పదకొండు వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేశారు. గణపతి మండపాలను అందంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు.

● **బొల్లాపల్లి:** మండలంలో వినాయకచవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వెల్లటూరు గ్రామంలో బొడ్రాయి సెంటర్‌లో భారీ గణనాథుడిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

● **శావల్యాపురం**: వినాయకచవితి వేడుకలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ప్రధానకూడళ్లల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. స్థానిక ఎన్‌టీఆర్ సెంటర్, శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయం వద్ద, రైల్వేస్టేషన్ రోడ్డులో, కొత్తలూరు వెళ్లే రోడ్డులో విగ్రహాలను ఏర్పాటు చేసి పూజాకార్యక్రమాలు నిర్వహించి భజన చేశారు. పోట్లూరు పడమర బజారులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం లడ్డూను ఒంగోలు బ్రదర్స్ రూ.21వేలకు, లైబ్రరీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహలడ్డూను గడిపూడి వెంకటరామాంజనేయులు రూ.25వేలకు వేలంలో సొంతం చేసుకున్నారు. అనంతరం గ్రామంలో మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించి కొంకేరువాగులో నిమజ్జనం చేశారు.

● **నూజెండ్ల:** మండలంలో వినాయకచవితి వేడుకలను యువత ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. గ్రామకూడళ్లల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి శుక్ర, శనివారాల్లో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సమయాల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అలరిస్తున్నాయి. మండలంలో 20 విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహించగా శనివారం ముక్కెళ్లపాడు -2, మృత్యుంజయపురం, తంగిరాల గ్రామాల్లో పూజలు నిర్వహించి గణనాథులను ఉత్సాహంగా మేళతాళాలు, కనకతప్పెట్లతో నిమజ్జనానికి తరలించారు.



బొల్లాపల్లి: వెల్లటూరు బొడ్రాయి సెంటర్‌లో ఏర్పాటు చేసిన భారీగణనాథుడు, శావల్యాపురంలో ఎన్‌టీఆర్ సెంటర్ వద్ద పూజలందుకుంటున్న గణనాథుడు, నూజెండ్ల బస్టాండ్ సెంటర్‌లో పూజలందుకుంటున్న వినాయకుడు, వినుకొండ: సీతయ్యనగర్‌లో ప్రత్యేకపూజలు అందుకుంటున్న గణపతి



వినుకొండ: నరసరావుపేట రోడ్డులోని కారు ట్రావెల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి

సినిమా గైడ్

అరుణా	ఆనందో బ్రహ్మ
వెంకటేశ్వర	జయ జానకి నాయక
సురేష్	నేనే రాజు నేనే మంత్రి
కీర్తి	ఫిదా

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసనసభ్యుడు	984950111
వ్యవసాయ శాఖాధికారి	8886614124
మున్సిపల్ కమీషనర్	9849905835
సర్కిల్ ఇన్‌స్పెక్టర్	9440796248
వినుకొండ తహసీల్దార్	9849904030
వినుకొండ ఎంపీడీవో	9849903368
వినుకొండ ఎంఈవో	9704440568
ఆర్టీసీ డీఎం	9959225431
మున్సిపల్ ఛైర్మన్	9440449361
పౌరసరఫరాల అధికారి	8897509585
ఆర్ అండ్‌బీ డీఈ	9440818328
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ	9100121416

వినుకొండ కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.40, వంకాయలు:రూ.30, బెండ: రూ.30, దొండ:రూ30, క్యారెట్ :రూ.60, క్యాబేజీ: రూ.30, దోస: రూ.20, పచ్చిమిర్చి:రూ.60,బంగాళదుంప: రూ.30, గోరు చిక్కుళ్లు:రూ.30, బీర :రూ.30, కాకర: రూ.30, బీట్‌రూట్: 60, పొట్లకాయ: రూ.30, పెద్ద చిక్కుళ్లు: రూ.60, మునక్కాయ (1): రూ.5, ఆకుకూర కట్ట: రూ.5

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411238

రెవెన్యూ గ్రామసభలు



గ్రామసభలో దరఖాస్తులను స్వీకరిస్తున్న డీటీ నరసింహారావు

వినుకొండరూరల్: మండలంలోని నర్సన్నాయునిపాలెం, చౌటుపాలెం గ్రామాల్లో రైతు సేవలో రెవెన్యూ శాఖ అనే అంశంపైగ్రామసభను శనివారం నిర్వహించారు. డీటీ నరసింహారావు మాట్లాడుతూ ఒక దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రమేష్, జన్మభూమి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

● **ఈపూరు:** మండలంలోని ఇనుమెళ్ల గ్రామంలో శనివారం రైతు సేవలో రెవిన్యూశాఖ గ్రామసభ నిర్వహించారు. భూసర్వే కోసం రెండు ధరఖాస్తులు, ఆధార్‌కార్డు కోసం 8 ధరఖాస్తులు అందినట్లు తహసీల్దారు నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాసరావు, వీఆర్వో ఉమాశంకర్,రైతులు పాల్గొన్నారు.

● **శావల్యాపురం**: మండలంలోని పిచికలపాలెం గ్రామంలో నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభలో తహసీల్దార్ కోటేశ్వరరావు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరువీధి సూర్యనారాయణ, డీటీ పుల్లారావు, ఆర్ఐ శంకరరావు, సర్వేయర్ చండీరాణి, వీఆర్వో అరుణ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

● **నూజెండ్ల:** మండల కేంద్రమైన నూజెండ్ల, వి.అప్పాపురం గ్రామాల్లో శనివారం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ కె.సాంబశివరావుకు సర్పంచ్ నక్కా బుల్లీశ్వరరెడ్డి గ్రామ రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇప్పించాలంటూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పి. నాసరయ్య, సర్వేయర్ ఎం.నాగేశ్వరరావు, ఆర్ఐ బి.సుబ్బారావు, వీఆర్వోలు సంతోషకుమారి, నరసింహారావు ఉన్నారు.

దళితులపై దాడులు అరికట్టాలి

● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య

వినుకొండరూరల్: దళితులపై దాడులు అరికట్టకపోతే ఉద్యమిస్తామని ఎమ్మార్పీఎస్ ఆంధ్రరాష్ట్ర అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య తెలిపారు. స్థానిక ఇందిరానగర్ కాలనీలో మాదిగలపై బీసీ కులస్తుల దాడిని ఖండిస్తూ బాధితులను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో కొన్ని వర్గాల వారు అకారణంగా దళితులను కించపరుస్తూ అవమానాలకు గురి చేస్తున్నారని అన్నారు. దళితులపై దాడులు చేసినవారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని బాధితులకు ప్రభుత్వం నుంచి చేయాల్సిన సాయాన్ని వెంటనే చేయాలని, స్థానిక తహసీల్దార్ బాధితులకు పునరావాసం కల్పించి వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు ఏటుకూరి విజయ్‌కుమార్, ఉన్నవ ధర్మారావు, కె. కోటేశ్వరరావు, పి. రామయ్య, సీహెచ్. కిరణ్, దున్నా సాంబయ్య, దాసరి నాగయ్య, జంగాల శ్రీను, రెడ్డిబోయిన ప్రసన్నకుమార్ తదితరులున్నారు.



బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మయ్య

అగ్రిగోల్డ్‌పై పోరాటానికి మద్దతుగా నిలవాలి : మారుతివరప్రసాద్

నూజెండ్ల: అగ్రిగోల్డ్‌పై సీపీఐ చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలవాలని వినుకొండ నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ఎ.మారుతివరప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని చింతలచెర్వు, ముక్కెళ్లపాడు గ్రామాల్లో అగ్రిగోల్డ్ బాధితులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతివరప్రసాద్ మాట్లాడుతూ సీపీఎం రాష్ట్ర సహాయకకార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు నిర్వహిస్తున్న చైతన్య యాత్ర ఈ నెల 31న వినుకొండ రానున్న దృష్ట్యా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నేతలు ఉలవలపూడి రాము, ఎస్‌కె. శిలార్, శ్రీరాములు, ఆంజనేయులు, మల్లికార్జునరావు, ఆదిలక్ష్మి, సరస్వతి, మల్లేశ్వరమ్మ, ఏసమ్మ ఉన్నారు.

సవరణ

శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్, వినుకొండ బ్రాంచి వారు ఈదిన పత్రికలో ది.24/8/2017 న ఇచ్చిన ప్రకటనలో **తమ్మిశెట్టి సుబ్బయ్య** గారి కుమారుడు **వెంకటస్వామి** గారికి **గుంజి వెంకట కొండయ్య** గారి ఆస్తిని తానఖా పెట్టుకొని ఋణం మంజూరు చేయబడును అని చదువుకొన వలెను.

గ్రామసభల్లో గుర్తింపు కార్డుల పంపిణీ

వేమూరు : రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కుచ్చెళ్లపాడు, వరహాపురం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. రైతులు తమ భూముల సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీలు సమర్పించారు. కుచ్చెళ్లపాడులో సర్పంచ్ టి.సుధీర్‌బాబు కౌలురైతులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. కొందరికి ఈ పాసు పుస్తకాలు అందించారు. వరహాపురం సభలో రైతులు అర్జీలు సమర్పించారు. వీఆర్వో సుబ్బారావు, సర్వేయర్ రామపవన్‌కుమార్, ఆపరేటర్ మధుబాబు, సిబ్బంది హాజరయ్యారు.

30న వీఆర్ఏల నిరాహార దీక్ష

వేమూరు : వేతనాల పెంపునకు ఈ నెల 30వ తేదీన ప్రారంభం కానున్న వీఆర్ఏల రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని జిల్లా వీఆర్ఏల సంఘ అధ్యక్షుడు పాతూరి ప్రభాకరరావు శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఇంక్రిమెంట్ ఇవ్వాలని, పే స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నామినీలను గుర్తించాలని, పదో పీఆర్సీ అమలు చేస్తూ డీఏ రూ.500లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 30వ తేదీన విజయవాడ అలంకార్ సెంటర్ వద్ద రాష్ట్ర స్థాయి దీక్షలకు జిల్లాలోని వీఆర్ఏలు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

స్టేషన్ పరిశుభ్రతకు ప్రాధాన్యత



ప్లాట్‌ఫాంపై స్టాళ్లను పరిశీలిస్తున్న సూర్యనారాయణరెడ్డి

తెనాలి క్రైం : స్టేషన్‌లోని అన్ని విభాగాల సముదాయాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విజయవాడ సీనియర్ డివిజనల్ హెచ్ఎన్ ఎస్.సత్యనారాయణరెడ్డి సూచించారు. స్థానిక తెనాలి రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛరైల్, స్వచ్ఛభారత్‌కి ఆయన హాజరయ్యారు. ప్లాట్‌ఫాంపై తినుబండారాలు, వాటర్, పలు విభాగాలను పరిశీలించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, శుభ్రతకు తెనాలి రైల్వేస్టేషన్ కేరాఫ్‌గా నిలవాలని ఉద్యోగులు, సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ షేక్ అబ్దుల్ హక్, ఎం.వివేకవర్ధిని, జీఆర్పీ ఎస్ఐ కె.వెంకటయ్య, సత్యరాజు, నరేష్‌మీనా, నాయక్ తదితరులు పాల్గొన్నారు.



34 మంది ప్రముఖుల విగ్రహాలను రూపొందించిన యువశిల్పి కాటూరి రవిచంద్ర. స్థానిక సూర్య శిల్పశాలలో శనివారం వీటిని ప్రదర్శించారు. త్వరలో బెంగళూరు రాజరాజేశ్వరినగర్‌లోని జేపీ పార్కులో వీటిని ప్రతిష్ఠించనున్నట్లు రవిచంద్ర తెలిపారు.
- తెనాలి కల్చరల్

అంగరంగ వైభవంగా వినాయక చవితి వేడుకలు







చినరావూరు రావిచెట్టు సెంటర్‌లో, ఆటోనగర్‌లో ప్రత్యేక పూజలు, అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శన

తెనాలి కల్చరల్ : పట్టణ, పరిసర గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పలు ఆలయాల్లో ప్రత్యేక వేదికలపై వివిధ రూపాల్లో కొలువుదీరిన గణపతికి భక్తులు విశేష పూజలు నిర్వహించారు. పలుచోట్ల ఉత్సవాల్లో ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్, మున్సిపల్ ఛైర్మన్ పెండేల వెంకట్రావు, జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి పాల్గొన్నారు. విజయవాడ రోడ్డులోని 60 అడుగుల మహాగణపతి దేవాలయంలో విశేష పూజలు జరిపారు. అమిరినేని రాజా తదితరులు పాల్గొన్నారు. మారీసుపేటలోని గోకుల్ యూత్ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆరాధ్యుల గోపి, శివరామకృష్ణ, కె.రాజ, దానబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. గంగానమ్మపేటలోని గంగానమ్మతల్లి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజా మహోత్సవాలను కన్నుల పండువగా నిర్వహించారు. సంకావారి కొట్లబజారులో 31వ శ్రీలక్ష్మీగణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. షరాఫ్ బజారులో కైట్స్ యూత్ ఆధ్వర్యంలో ద్వాదశ గణపతి మహోత్సవాలను జరిపారు. విభిన్న రూపాలలో ఉన్న వినాయకుని విశేష సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆటోనగర్ శ్రీగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 15వ గణేష్ ఉత్సవాలను ఘనంగా జరిపారు. ఆవుల పెదనర సింహారావు, శ్రీనివాసరావు, బీవీఎల్ నారాయణ, శ్రీని వాసరావు, బాజ్జీ, రాజశేఖర్, సీతారామాంజనేయులు పర్యవేక్షించారు. బాలాజీరావుపేటలో చల్లా పుల్లారావు ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. మహేంద్ర కాలనీలో హిందూ-ముస్లిం యూత్ ఆధ్వర్యంలో తృతీయ గణేష్ ఉత్సవాలు జరిగాయి. కిరణ్, కరిముల్లా, బాజి, దినేష్, గోపి, నాగచరణ్, అనిల్‌కుమార్, దుర్గాప్రసాద్, శ్రీను, చంద్రశేఖర్, సమీర్, సాయికుమార్, అశోక్, అయ్యప్ప పర్యవేక్షించారు. వడ్డెర కాలనీలో వీరయ్య, సాంబయ్య ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. సిద్ధి వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గంగానమ్మపేటలో మట్టి వినాయకుని ఏర్పాటు చేశారు. చినరావూరు రావిచెట్టు సెంటర్‌లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చవితి వేడుకలు నిర్వహించారు. పూజల్లో ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. నందులపేటలో రాజ, సతీష్, సుధాకర్, అనిల్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. కొత్తపేట, రామలింగేశ్వరపేట, సుల్తానాబాద్, ఉప్పుబజార్, గాంధీచౌక్, ప్రకాశం రోడ్డు, ఐతానగర్, మార్కెట్ ఏరియా తదితర ప్రాంతాల్లో చవితి వేడుకలు ఘనంగా జరిగాయి.



బాలాజీరావుపేట యూత్ ఆధ్వర్యంలో



కైట్స్ ఆధ్వర్యంలో

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు..

పట్టణానికి చెందిన శ్రీలక్ష్మీకూచిపూడి నృత్య కళా కేంద్రం చిన్నారులు వినాయక చవితి ఉత్సవాల్లో ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు అలరించాయి. గంగానమ్మపేటలో నృత్య కేంద్రం నిర్వాహకులు, నాట్యాచారిణి ఎ.వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో రాజస్థాని, కేరళ, కథక్, జానపద నృత్యాలు ప్రదర్శించారు.

గణపతిని పూజిస్తే సర్వవిఘ్నాలు తొలగుతాయి.. ఎమ్మెల్యే ఆలపాటి

తెనాలి క్రైం: విఘ్నరాజైన గణపతిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని అంగలకుదురులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి పూజా మహోత్సవ కార్యక్రమానికి శుక్రవారం ఎమ్మెల్యే హాజరయ్యారు. పలువురు పెద్దలను గణేష్ యూత్ సభ్యులు దుశ్శాలువా, పూలమాలలతో ఎమ్మెల్యే సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి, ఎంపీపీ సూర్యదేవర వెంకట్రావు, మున్సిపల్ ఛైర్మన్ పెండేల వెంకట్రావు, టీడీపీ నాయకులు వీరవల్లి మురళి, కావూరి చంద్రమోహన్, అలపర్తి వెంకట్రావు, ఆలపాటి వెంకట్రామయ్య, సర్పంచ్ ఉరిటి భవానీ, కరణం వెంకటేశ్వరరావు, కనగాల పిచ్చయ్య, గడవర్తి సుబ్బయ్య, బొద్దులూరి వేణు, గొల్లపూడి సాయిగిరి, కావూరి కిషోర్, ముక్కామల సుబ్బయ్య, సూర్యదేవర బోసు, మన్నెం వాసుదేవరావు, వాకా శ్రీకాంత్‌రెడ్డి, కనగాల నాగభూషణం, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.







గంగానమ్మపేటలో విగ్రహం, చెంచుపేటలో ఎమ్మెల్యే రాజేంద్రప్రసాద్, మున్సిపల్ చైర్మన్ వెంకట్రావు, జడ్పీటీసీ జయలక్ష్మి, శబరి వృద్ధాశ్రమంలో..

తెనాలి రైతు బజారులో కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమాటా- 60, వంకాయ- 22, బెండ- 20, మిర్చి- 32, కాకర-22, బీర-24, క్యాబేజి- 18, క్యారెట్-58, దొండ-30, బంగాళదుంప-15, ఉల్లిపాయలు-15, గోరుచిక్కుడు- 28, దోస-14, సొర-12, పొట్ల-10, అరటి(1)-5, చామ-26, పెద్దచిక్కుడు-34, ములక్కాయ-7, ఆకుకూర-కట్ట-5, బీట్ రూట్- 28, కీర-32, బీన్స్-64, క్యాప్సికం-52, నిమ్మకాయలు (డజను)-12



వైకుంఠపురంలో నేటి కార్యక్రమాలు

తెనాలి: వైకుంఠపురంలోని శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఆదివారం ఉదయం 5.30 గంటలకు స్వామి వారికి బిందె తీర్థం సమర్పించి 6 గంటలకు బాల భోగం, నివేదన చేస్తారు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. 11.30 గంటలకు 50 మందికి అన్నదానం చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా నివేదన అనంతరం ఒంటి గంటకు ద్వార బంధన చేస్తారు. తిరిగి 3.50 గంటలకు ఆలయం తలుపులు తెరిచి రాత్రి 7.30 గంటలకు బాల భోగం, 8 గంటలకు ద్వార బంధనం నిర్వహిస్తారు.

తెనాలి సినిమా గైడ్

పెమ్మసాని- వివేకం, **స్వరాజ్**-నిన్నుకోరి, **వీనస్**-నక్షత్రం, **గెయిటీ** -బాషా, **ప్రియ-** ఫిదా, **శ్రీప్రియ** -లై, **అలంకార్** - ఖైదీరుద్రయ్య, **లక్ష్మి-** ఆనందోబ్రహ్మ, **శ్రీలక్ష్మి -** జయ జానకి నాయక, **సంగమేశ్వర-** నేనే రాజు నేనే మంత్రి, **మినీ సంగమేశ్వర-** విఐపి-2

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్‌చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08644-225900

ఉపరాష్ట్రపతిగా అడుగిడడం గర్వంగా ఉంది..

భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



ఆలపాటి శతజయంతి ఉత్సవాలో పాల్గొన్న ప్రముఖులు, ప్రసంగిస్తున్న వెంకయ్యనాయుడు(అంతర చిత్రంలో)

తెనాలి: జై ఆంధ్ర ఉద్యమం సమయంలో తెనాలి వీధుల్లో తిరిగాను. మిలటరీ భోజన హోటల్‌లో భోజనం బాగుండేది. ఇక్కడి ప్రజలూ బాగుంటారు. ఉప రాష్ట్రపతి హోదాలో తొలిసారిగా తెనాలిలో అడుగు పెట్టటం గర్వంగా ఉందని భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సంతోషం వ్యక్తంచేశారు. శనివారం తెనాలిలో జరిగిన ఆలపాటి వెంకట్రామయ్య శతజయంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు తెనాలి వచ్చిన ఆయనకు ఘన స్వాగతం లభించింది. అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి పౌర సత్కారం పొందిన అనంతరం సాయంత్రం 4 గంటలకే ఆయన తెనాలి చేరుకున్నారు. ఆయన రాకకోసం స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ దగ్గరకు ప్రత్యేక హెలికాప్టర్‌లో వచ్చిన ఆయనను మంత్రులు నక్కా ఆనందబాబు, కామినేని శ్రీనివాస్, ఎంపీ జయదేవ్, ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్, కలెక్టర్ కోన శశిధర్, ఎస్పీ వెంకటఅప్పలనాయుడు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పెండేల వెంకట్రావు, తదితరులు స్వాగతం పలికారు. ఆయనతోపాటే అదే హెలికాప్టర్‌లో శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావుకూడా విచ్చేశారు. అక్కడి నుంచి నేరుగా ఆలపాటి వెంకట్రామయ్య శతజయంతి ఉత్సవాలు జరుగుతున్న చావాస్ గ్రాండ్‌కు విచ్చేశారు. సభలో మాట్లాడటానికి ముందే తెనాలితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. తెనాలిలో ఉద్యమ ఏర్పాట్లు చూస్తున్న సమయంలో చినరావూరులోని లీలావతమ్మ తనకు భోజనం పెట్టిందని, ఆ విషయాన్ని మర్చిపోలేనన్నారు. ఆమె ఇటీవలే మరణించారని, కానీ పదవి మారటం వంటి వత్తిడుల కారణంగా హాజరు కాలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. తెనాలికి ఉన్న ఆంధ్రాప్యారిస్ అన్న పేరు ఎందుకు వచ్చిందన్న విషయాలను వివరించారు. ప్రపంచంలోనే కళారంగంలోకి ప్యారిస్ నుంచి కళాకారులు వచ్చేవారని, అదే తరహాలో రాష్ట్రంలోనే కాకుండా, భారత దేశం గర్వించే నటులు, కళాకారులు ఈ తెనాలినుంచే రావటం గొప్ప విషయమన్నారు. అందుకే ఆ పేరు వచ్చిఉంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్యారిస్ నగరంలోలా తెనాలి మధ్య నుంచి మూడు కాలువలు వెళ్లటంకూడా ఒక కారణమన్నారు. అయితే స్వాతంత్ర ఉద్యమ కాలం నుంచి నేటి రాజకీయ ఉద్యమాల వరకు తెనాలి గడ్డ పోరాటాలకు కేంద్రంగా ఉందని, అటువంటి రాజకీయ చైతన్యం ఉన్న తెనాలిలో అడుగు పెట్టటం గర్వకారణంగా భావిస్తానన్నారు. తెనాలిలో తిరిగిన రోజుల్లో ఆయనకు పరిచయం ఉన్న కొందరు నేతలు, కవులు, కళాకారుల పేర్లను చెప్పి వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. సభకు ముందు, తర్వాతకూడా వేదిక ముందున్న ప్రముఖులు, తన సహచరులు, అభిమానులను ఆప్యాయతతో పలకరించారు. ఆంధ్ర కురుక్షేత్రంగా తెనాలికి పేరుందని, స్వాతంత్ర్య పోరాటంలో అసువుల బాసిన వీరులకు గుర్తుగా రణరంగం చౌక్ నిర్మించటం గొప్ప విషయమన్నారు. తెనాలిలోని చినరావూరు, బోస్ రోడ్, ఐతానగర్ వంటి కొన్ని ప్రాంతాలు ఇంకా గుర్తున్నాయని, ఆయా ప్రాంతాల్లో ఎక్కడెక్కడ పాల్గొన్నది, ఎవరెవరున్నారనే విషయాలను గుర్తు చేసుకున్నారు. భవిష్యత్‌లోనూ తెనాలికి అంతే కీర్తి తీసుకురావాలని నేటి తరం నాయకులకు సూచించారు. సభ అనంతరం వెంకయ్యనాయుడును ఆలపాటి వెంకట్రామయ్య కుటుంబ సభ్యులతోపాటు స్థానిక నాయకులు, అభిమానులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమం అనంతరం వెంకయ్యనాయుడు హెలికాప్టర్‌లో తిరిగివెళ్లారు.

ఏడాదిలోగా నాలుగు వేల ఇళ్లు పూర్తి

ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్



శంకుస్థాపనలో ఎమ్మెల్యే ఆలపాటి, జడ్పీటీసీ జయలక్ష్మి, చైర్మన్ పెండేల, కమిషనర్ శకుంతల తదితరులు

తెనాలి రూరల్ : ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో టీడీపీ పని చేస్తుందని, అందులో భాగంగా తెనాలిలో ఏడాదిలోగా 4 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక జ్యోతిబాపూలే కాలనీలో శనివారం ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ పనుల శంకుస్థాపనలో ఆయన పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, కమిషనర్ కె.శకుంతల, కౌన్సిలర్లు శైలజ, శాంతకుమారిలతో కలిసి శంకుస్థాపన పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఆలపాటి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇళ్లు నిర్మించే విషయంలో కృతనిశ్చయంతో ఉందని అన్నారు. అందులో భాగంగా గత ఏడాది జగ్గడిగుంటపాలెం గ్రామ శివారులో 1152 ఇళ్లకు శంకుస్థాపన జరిగిందని వివరించారు. రెండో విడతగా 1280 ఇళ్ల నిర్మాణ పనులకు ఈ ప్రాంతంలో పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పట్టణంలో మొత్తం 6700 మందిని ఇళ్లు లేని వారిగా గుర్తించినట్లు తెలిపారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణం కింద 2432, బీఎల్‌సీ పథకం కింద 742, సీఎల్ఎల్ పథకం కింద 154, పీపీఈ పద్ధతిలో 400 ఇళ్లు చొప్పున సుమారు నాలుగు వేల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. జ్యోతిబాపూలే కాలనీలో పురపాలక సంఘానికి చెందిన 18 ఎకరాలలో 10 ఎకరాల్లో ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. భవిష్యత్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేసినా ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. పట్టణంలో రెండు వేల మంచి నీటి కనెక్షన్లు కొత్తగా ఇచ్చినట్లు తెలిపారు. ఐదారు నెలల్లో మరికొన్ని కనెక్షన్లు ఇచ్చి ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ఇవ్వడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలో అభివృద్ధి పనులను పాలక మండలి, అధికారులు వేగవంతం చేయాలని కోరారు. పేదలకు అన్ని సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా టీడీపీ పని చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు, వైకుంఠపురం, సూపర్ బజార్ చైర్మన్లు రావి రామమోహనరావు, జొన్నాదుల మహేష్, ఈదర శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యురాలు అన్నాబత్తుని జయలక్ష్మి, కౌన్సిలర్లు ఆశీర్వాదం, సుధాకర్, గాయత్రి, గౌసియాబేగం, శాంత, రవీంద్ర, సుబ్బారావు, అసిస్టెంట్ కమిషనర్ విజయసారథి, ఎంఈ సత్యనారాయణ, డీఈ నరసింహారావు, ఏఈ నాగభూషణం, టీపీబీవో శారద, తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు గడవర్తి సుబ్బయ్య, అమిరినేని రాజా, మహ్మద్ ఖుద్దూస్, వసంతం అశోకవర్ధన, కాళిదాసు సత్యం తదితరులు పాల్గొన్నారు.



అన్నవరం(కొల్లిపర): మండలంలోని అన్నవరం, బొమ్మువానిపాలెంలో రెవెన్యూ అధికారులు శనివారం గ్రామసభలు నిర్వహించారు.



కొల్లిపర : మండలంలో వినాయకచవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజులుగా గణనాథుడిని పండితులు పూజలు నిర్వహిస్తున్నారు.



అన్నవరం(కొల్లిపర): క్రీస్తు దేవాలయం ప్రతిష్ఠ ఆరాధన సభలో శనివారం వైసీపీ తెనాలి నియోజకవర్గ కన్వీనర్ అన్నాబత్తుని శివకుమార్ పాల్గొన్నారు.

29న సీపీఎస్ రద్దుకు నిరసన దీక్ష



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

తెనాలి రూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఈ నెల 29న కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష చేయనున్నట్లు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ ఉపాధ్యక్షుడు కేవీ సుబ్బారావు తెలిపారు. నందులపేటలోని సీపీఐ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్టీయూ ఆధ్వర్యంలో దీక్షను అన్ని శాఖల ఉద్యోగ, ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సీహెచ్ నరసింహారావు, జిలాని, మస్తాన్‌రావు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, సతీష్, గోపాలరావు, శ్రీధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిరసన దీక్ష కరపత్రాలను ఆవిష్కరించారు.

ఆరు కేసుల విచారణ

తెనాలి క్రైం : స్థానిక ఫ్యామిలీ కౌన్సెలింగ్ కార్యాలయంలో శనివారం ఆరు కేసులు విచారణకు వచ్చాయి. ఒకటి పరిష్కారమైనట్లు చెప్పారు. మిగిలినవి వాయిదా పడినట్లు వన్ టౌన్ కానిస్టేబుల్ మల్లేశ్వరరావు తెలిపారు. కౌన్సిలర్లుగా రావూరి శివశంకరరావు, వడ్లమాను వెంకటేశ్వర్లు, వెచ్చా ఉషారాణి, డాక్టర్ జీవనలత, డాక్టర్ సౌజన్య వ్యహరించినట్లు చెప్పారు.

నేడు రైతు సదస్సు

కొల్లిపర : బలరామ్ జయంతి సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో స్థానిక ఆరిమండ కల్యాణ మండపంలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు రైతు సదస్సు నిర్వహించనున్నట్లు భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వంగా సాంబిరెడ్డి తెలిపారు. ముఖ్యఅతిథిగా అఖిల భారత కార్యదర్శి మోహిని మోహన్‌జీ హాజరవుతున్నట్లు వివరించారు. రైతులు సదస్సును విజయవంతం చేయాలన్నారు.

లోక్ అదాలత్‌లో కేసులపై విచారణ

తెనాలి రూరల్ : నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల జాప్యంపై పట్టణ అభివృద్ధి సంఘం కోర్టులో వేసిన కేసులు శనివారం విచారణకు వచ్చినట్లు తెనాలి పట్టణ, పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం అధ్యక్షుడు దరిశి శివకోటేశ్వరరావు తెలిపారు. రూరల్ మండలం పెదరావూరు నుంచి ఆర్టీసీ బస్టాండ్ వైపు రహదారి పనుల జాప్యం, నందివెలుగు వంతెనకు అప్రోచ్ పనుల అశ్రద్ధపై లోక్ అదాలత్ కోర్టులో పిల్ వేసినట్లు పేర్కొన్నారు. విచారణకు ఆర్ అండ్ బీ అధికారులు హాజరై పెదరావూరు రోడ్డు పనులు టెండర్ల దశలో ఉన్నాయని, నందివెలుగు వంతెన పనులు జరుగుతున్నాయని, వీటిని త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారని చెప్పారు. నియోజకవర్గంలో రూ.60 కోట్ల అభివృద్ధి పనులు ప్రభుత్వం మంజూరు చేసి టెండర్లు పూర్తి చేయకుండా అశ్రద్ధ వహిస్తుందన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రత్యేక దృష్టి సారించి పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని కోరారు. కార్యదర్శి పి.కృష్ణారావు, కోశాధికారి బొమ్మదేవర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మదర్ థెరిసా జయంతి



మదర్ థెరిస్సా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

తెనాలి రూరల్ : స్థానిక మార్కెట్ ఏరియాలోని బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో శనివారం భారతరత్న మదర్ థెరిసా 108వ జయంతి నిర్వహించారు. పట్టణ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు మేడిబోయిన గంగాయాదవ్ పలువురు బీసీ నాయకులు థెరిసా చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కలకత్తా కేంద్రంగా, క్రైస్తవ మత కన్యగా అనేక సేవా సంస్థలు ఏర్పాటు చేసి విశ్వ మాత అయ్యారని చెప్పారు. కార్యక్రమంలో కె.వెంకటేశ్వరరావు, కుర్రా శ్రీను, నల్లగొర్ల గంగాదేవి, మల్లంపల్లి భీష్మా, పాములు, అల్లాభక్షు, లక్ష్మీనారాయణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో వ్యక్తి అరెస్ట్

తెనాలి క్రైమ్: పట్టణ బస్టాండ్ సమీపంలో బార్ అండ్ రెస్టారెంట్‌లో పనిచేస్తున్న పొదిలి గణేష్ అనే వ్యక్తి ఈ నెల 24వ తేదీన బార్ కౌంటర్‌లోని రూ. 2.40 లక్షల నగదును దొంగిలించాడు. బార్ నిర్వాహకుల ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన తెనాలి టూ టౌన్ పోలీసులు దర్యాప్తు చేశారు. గణేష్‌పై అనుమానంతో అతని స్వగ్రామం ప్రకాశం జిల్లా కొత్తపల్లిలో విచారణ జరిపి పట్టుకున్నారు. అతని నుంచి సొమ్ము మొత్తాన్ని రాబట్టారు. నిందితుగాని అరెస్టుచేసి శనివారం కోర్టులో హాజరు పరిచినట్టు ఎస్సై భాస్కరరావు తెలిపారు.

సీఎంకి ఆర్ఎంపీ సంఘ కృతజ్ఞతలు


తులం రమేష్‌బాబు

వేమూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామీణ వైద్య సేవకులైన ఆర్ఎంపీ, పీఎంలకు చట్టబద్ధత కల్పించేందుకు సానుకూలంగా స్పందించినందుకు వేమూరు నియోజకవర్గ ఆర్ఎంపీ అసోసియేషన్ తరపున కో-ఆర్డినేటర్ తులం రమేష్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన వేమూరులో విలేకఉరలతో మాట్లాడారు. ముఖ్యమంత్రి హామీతో లక్షలాది మంది ఆర్ఎంపీ, పీఎంలకు గ్రామాల్లో వైద్య సేవలందించేందుకు తగిన గుర్తింపు లభిస్తుందంటూ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు తగిన శిక్షణ పొందిన వారిలో సర్టిఫికెట్లు, విద్యార్హత లున్న వారికి ప్రభుత్వ వైద్యసేవల్లో అవకాశం కల్పించాలని కోరారు. ముఖ్యమంత్రి నిర్ణయానికి ఐఎంఏ సభ్యులు వ్యతిరేక ప్రకటనలు చేయడం సరికాదన్నారు. వైద్య రంగంలో ఆర్ఎంపీ, పీఎంపీలు, ఐఎంఏ సభ్యులతో కుటుంబ సభ్యులుగా జీవనం గడుపుతున్నారని, అందుకు భిన్నంగా వ్యవహరించవద్దని అందరూ ఒకే కుటుంబంగా మెలుగుతూ ప్రజలకు సేవలందించాలన్నదే తమ ధ్యేయమని పేర్కొన్నారు.

చేనేత పరిశ్రమపై విద్యార్థులకు అవగాహన

కొల్లూరు : చేనేత పరిశ్రమపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం స్థానిక చైతన్య విద్యావిహార్ విద్యార్థులకు క్షేత్ర స్థాయిలో విజ్ఞాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రేపల్లె మండలం పేటేరులోని చేనేత కుటీర పరిశ్రమలను సందర్శించారు. చేనేత కార్మికులను కలిసి మగ్గాలను వీక్షించి వాటి పని తీరును తెలుసుకున్నారు. కార్మికులు నూలు, దుస్తుల తయారీని విద్యార్థులకు వివరించారు. విద్యా సంస్థ డైరెక్టర్ పావులూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వయం పరిశీలనతో విద్యార్థులకు పూర్తి అవగాహన, విజ్ఞానం పెంపొందుతుందన్నారు. ప్రస్తుత విద్యావిధానం పరిశీలనాత్మకతతో ముడిపడి ఉందని తెలిపారు.ఇలాంటి క్షేత్ర స్థాయి పరిశీలనలు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో పావులూరి ఉషారాణి, గంటా శ్రీనివాసరావు, సాయికుమారి, అప్పారావు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ

దుగ్గిరాల: మండలంలోని ఈమని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎల్ఈ) విద్యార్థులకు నోటు పుస్తకాలు శనివారం పంపిణీ చేశారు. స్థానిక విజ్ ఫోరం ఆధ్వర్యంలో బదిలీలపై వచ్చిన ఉపాధ్యాయులను సత్కరించారు. ఇంగువ విష్ణుమూర్తి, డాక్టర్ మల్లికార్జునరావు, అంబటి వెంకటేశ్వరరావు, హెచ్ఎం ఆర్.శారద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కంఠంరాజుకొండూరులో కొల్లూరు నాగరాజ్యలక్ష్మి జ్ఞాపకార్థం ఎంపీటీసీ కొరిటాల నవరత్నం రెగ్యులర్, ఉర్దూ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేశారు. ఎంఈఓ కె.శ్రీనివాసరావు, మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు కొల్లూరు శివనాగమల్లేశ్వరరావు, కాంప్లెక్స్ చైర్మన్ సుధాకర్, పీసీ చైర్మన్ మురళీకృష్ణ, హెచ్ఎం ఎం.ఏసుబాబు, జిలాని తదితరులు పాల్గొన్నారు.

రుణాల చెల్లించిన గ్రూపులకు నోటీసులు


డ్వాక్రా గ్రూపుల సభ్యులు

దుగిరాల: మండలంలోని చిలువూరు, తుమ్మపూడికి చెందిన రెండు గ్రూపుల్లో స్త్రీనిధి రుణాలు తీసుకున్న సభ్యులు తిరిగి చెల్లించినా తమకు నోటీసుల జారీ కావడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2015-16లో ఒక్కో గ్రూపునకు సుమారు రూ.1.5 లక్షల వరకూ రుణాలు పొందారు. సభ్యులు ప్రతినెలా గ్రూపు రుణాలు చెల్లిస్తూ వచ్చారు. గత జనవరి నెలలో ఒక పర్యాయం రుణాలు చెల్లించడంలేదని అధికారులు గ్రూపు సభ్యులకు తెలియజేశారు. నెలనెలా తాము యానిమేటర్లకు నగదు అందిస్తున్నామని అధికారులకు చెప్పారు. ఆ యానిమేటర్లు కొంత మొత్తాన్ని జమచేశారు. ఏపీఓ దృష్టికి తీసుకువెళ్లామని, ఫలితం లేదని సభ్యులు అధికారులకు తెలిపారు. ఆ యానిమేటర్లపై చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. గ్రూపు రుణాలు సుమారు రూ.1.23 లక్షల వరకూ చెల్లించలేదు. ఇటీవల రుణాలు చెల్లింపు గడువుతేదీ ముగియడంతో సభ్యులందరికీ రుణాల బకాయిల నోటీసులు జారీ చేశారు. స్థానిక ఎంపీటీసీ కొమరబత్తిన నాగేంద్రం గురువారం మండల పరిషత్ సమావేశంలో ఏపీఓ సమాధానం, అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. విషయంపై సరైన సమాధానం లభించకపోవడంతో గ్రూపు సభ్యుల్లో ఆందోళన మరింత పెరిగింది. శనివారం వెలుగు కార్యాలయంలో బాధిత మహిళలు ఫిర్యాదు చేసేందుకు వచ్చారు. మొత్తం మీద మరి కొన్ని గ్రూపుల్లోనూ యానిమేటర్ల చేతివాటం ఉందని వినిపిస్తుండటంతో దీనిపై విచారణ జరిపి, బాధిత గ్రూపు సభ్యులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా గణపతి ఉత్సవాలు

వేమూరు : మండల పరిధి గ్రామాల్లో శుక్రవారం మహాగణపతి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. జంపని సిద్ధి గణపతి ఆలయంలో గణపతి వ్రతాన్ని ఆచరించారు. వేమూరులోని శ్రీసిద్ధి, బుద్ధి సమేత శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో బూర్లె అరుణ కుమారి ఆధ్యాత్మిక ఉపన్యాసం చేశారు. బెండపూడి లక్ష్మీకుమారి హరికథా గానం చేశారు. శనివారం సీహెచ్ ఆంజనేయరాజు హరికథా గానం, చెన్నంశెట్టి సిస్టర్స్ భరతనాట్యం ప్రదర్శించారు. కమ్మజన సేవా సమితి ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు పర్యవేక్షణలో ఎన్టీఆర్ పురవేదిక వద్ద 13వ వార్షిక మహాగణపతి ఉత్సవాలు ప్రారంభించారు. స్వర్ణ నాగేశ్వరశర్మ విశేష పూజను జరిపించారు. శుక్రవారం రాత్రి విజయవాడకు చెందిన పల్లవి ఆర్కెస్ట్రా సినీ సంగీత విభావరి ఆకట్టుకుంది. శనివారం పుండరీకాక్ష భజన మండలి కీర్తనలు ఆలపించారు. చావలి, కుచ్చెళ్లపాడు, పెరవలి, పెనుమర్రు, అబ్బనగూడవల్లి, బూతుమల్లిలో పలు యువజన సంఘాలు, భక్త సమాజాలు గణపతి వార్షిక ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు.

వాడవాడలా వినాయక చవితి ఉత్సవాలు..

కొల్లూరు : వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కొల్లూరు లాకు సెంటర్, గౌడపాలెం, దక్షిణపు వీధి, ఉత్తరపు వీధి తదితర చోట్ల ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్తరపు వీధిలో బాలబాలికలు వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు చేశారు. చిన్నారులు వినాయక విగ్రహం వద్ద చుట్టుపక్కల గృహాల వారు తమకు తోచిన విధంగా సహకరించారు.

ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

అమృతలూరు : మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకున్నారు. అమృతలూరులో వినాయక ఆలయం వద్ద శివా టెంపుల్ యూత్ ఆధ్వర్యంలో చవితి ఉత్సవాలు జరిపారు. శనివారం పూలతో అలంకరించిన ట్రాక్టర్‌పై గ్రామ వీధుల్లో కనక తప్పెట్లుతో ఊరేగించారు. నిజాంపట్నం కాల్వలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శివా టెంపుల్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



జంపని సిద్ధి వినాయక ఆలయంలో, కొల్లూరులో వినాయక పూజ చేస్తున్న చిన్నారులు

వైభవంగా చవితి వేడుకలు..

చుండూరు : మండలంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో సాగాయి. చవితి మండపాలలో ఈ ఏడాది మట్టి గణపతి విగ్రహాలు ఏర్పాటు ఆసక్తి కనపరిచాయి. మండపాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. చుండూరు, మోదుకూరు, యడ్లపల్లి, వేటపాలెం, చినపరిమి, తొట్టెంపూడిలో ఏర్పాటు చేసిన విగ్రహ మండపాలు ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ప్రతిరోజూ సాంస్కృతిక, భజన కార్యక్రమాలు మందిరాల వద్ద నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

ఘనంగా వినాయకచవితి ఉత్సవాలు..

దుగ్గిరాల: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. దుగ్గిరాలలో రథం సెంటర్లోనూ, యాదవపాలెం, రజకపాలెం, గణేష్‌పురం, సుగాలీ కాలనీ, మణికంఠ అయ్యప్ప ఆలయంలోనూ, నాయీ బ్రాహ్మణకాలనీలోనూ వినాయకచవితి ఉత్సవాల కోసం గణపతులను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల ఉత్సవాలకు పలుచోట్ల మండపాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. పేరుకలపూడి, కాజావారిపాలెంలో వినాయకుడిని శనివారం నిమజ్జనం చేశారు. సుగాలీకాలనీలో సర్పంచ్ మేఘావత్ పార్వతీబాయి, శంకర్‌నాయక్ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ఈమని కన్యకపరమేశ్వరి సత్రం వద్ద, మెయిన్‌రోడ్‌లోనూ, రామాలయం వద్ద గణపతివిగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది గణపతి ఉత్సవాల సందడి తక్కువగా ఉంది. రేవేంద్రపాడు వంతెన వద్ద గణపతి విగ్రహాల నిమజ్జనానికి ఎస్ఐ ఎం.మురళి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



అమృతలూరులో వినాయక గ్రామోత్సవం, దుగ్గిరాల సుగాలీకాలనీలో..

రెవెన్యూ గ్రామసభలకు విశేష స్పందన


ఆర్ఐ ఫణికుమార్, వేటపాలెంలో మాట్లాడుతున్న తహసీల్దార్ ఎడ్వర్డ్

దుగ్గిరాల: మండలంలోని శనివారం రెండు గ్రామ సభలకు విశేష స్పందన కనిపించింది. మొత్తం 85 అర్జీలు వచ్చాయి. చినపాలెం రెవెన్యూ గ్రామసభలో మొత్తం 70 అర్జీలు, శృంగారపురం గ్రామసభకు 15 అర్జీల వచ్చినట్లు తహశీల్దార్ ఎం.స్వర్ణలత తెలిపారు. చినపాలెం పరిధిలో పెదపాలెం, చినపాలెం గ్రామాలకు సంబంధించి 60 అడంగల్, మార్పులు చేర్పులు-3, ఆధార్ 2, సర్వే 4, పట్టాదారు పాసు పుస్తకం కోసం ఒక అర్జీ వచ్చినట్లు వివరించారు. శృంగాపురంలో అడంగల్ 6, మార్పులు చేర్పులకు 1, సర్వే 5, పట్టాదారు పాసు పుస్తకం కోసం 3 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. యార్డు మాజీ చైర్మన్ పాటిబండ్ల కృష్ణ ప్రసాద్, పుతుంబాక సాయి కృష్ణ, ఆర్ఐ ఫణికుమార్, సర్వేయర్ విజయ్‌చార్లెస్, పంచాయతీ కార్యదర్శులు వినయ్, సాంబశివరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

వేటపాలెంలో రెవెన్యూ గ్రామ సభ..

చుండూరు : రెవెన్యూ గ్రామ సభలలో 27 అర్జీలు పరిష్కరించినట్లు తహసీల్దార్ ఎడ్వర్డ్ తెలిపారు. శనివారం వేటపాలెం, నడిగడ్డపాలెంలో సభలు నిర్వహించారు. రైతులు పట్టాదారు పాసు పుస్తకాలు, ఇతర రెవెన్యూ రికార్డులలో తప్పులు తగిన ఆధార పత్రాలు అందించారని తెలిపారు.

రెవెన్యూ గ్రామ సభకు 21 అర్జీలు..

కొల్లూరు : రెవెన్యూ గ్రామ సభకు 21 అర్జీలు అందినట్లు తహసీల్దార్ ఎ.శేషగిరిరావు తెలిపారు. శనివారం మండలంలోని చినపులివర్రులో రెవెన్యూ సభ నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సభకు అడంగళ్‌లో పేరు నమోదుకు 21 మంది రైతులు అర్జీలు అందించారు. డీటీ రమేష్ బాబు, వీఆర్వో, వీఆర్ఏ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామ సభలో పలు అర్జీలు..

పాంచాళవరం(అమృతలూరు): మండల పరిధి లోని పాంచాళవరం, యలవర్రు గ్రామాల్లో శనివారం రైతు సేవలో రెవెన్యూ సదస్సు గ్రామ సభలు నిర్వహించారు. పాంచాళవరంలో 29, యలవర్రులో 22 అర్జీలు అందినట్లు డిప్యూటీ తహసీల్దార్ నాంచా రయ్య తెలిపారు. ఎంపీడీవో శ్రీని వాసులు, ఆర్ఐ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.